గురువారం 19 సెప్టెంబర్ 2024
https://www.telugudesam.org

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**వన్ నేషన్.. వన్ ఎలక్షన్!**

జమిలి ఎన్నికలకు కేంద్ర క్యాబినెట్ ఓకే

20

ఇసుక సమస్యలకు

**శాశ్వత పరిష్కారం**

- నేడు 'ఆంధ్రప్రదేశ్ ఇసుక నిర్వహణ విధానం' నూతన పోర్టల్ ఆవిష్కరించనున్న సీఎం చంద్రబాబు

13

## 100 రోజులు...

## 1000 అడుగులు

- పాలనలో దూసుకుపోతోంది ఎన్డీయే సర్కారు
- 'ఇది మంచి ప్రభుత్వం'గా ప్రచారానికి దిగండి
- చేపట్టిన, చేపట్టబోయే పనులు ఇంటింటా చెప్పాలి
- 20నుంచి 26వరకు ప్రజల్లోనే ఉండండి
- దీపావళి కాన్కగా మహిళలకు ఉచిత గ్యాస్
- త్వరలోనే మిగతా హామీల అమలుకు శ్రీకారం
- ఐదేళ్ల వైసీపీ పాలన భయానకం, అస్తవ్యస్తం
- చక్కదిద్దుతూ అడుగులు ముందుకేస్తున్న ఎన్డీయే
- టీడీపీ, జనసేన, బీజేపీ కలయిక శాశ్వతం కావాలి
- కూటమి ప్రజాప్రతినిధుల భేటీలో టీడీపీ అధినేత చంద్రబాబు
- 'ఇది మంచి ప్రభుత్వం' పోస్టర్ ఆవిష్కరించిన సీఎం

3 లో




# చౌకగా.. నాణ్యంగా!

రెండేళ్ల కాలపరిమితితో మద్యం నూతన పాలసీ



- అక్టోబరు తొలివారంనుంచీ అమలు
- గీత కులాలకు పదిశాతం దుకాణాలు
- భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి పేరు
- ఎంఎస్ఎంఈల వృద్ధికి రూ.100కోట్ల నిధి
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ
- కీలక నిర్ణయాలను ఆమోదించిన కేబినెట్
- వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

- వివరాలు 2 లో..

## బీసీలకు రిజర్వేషన్లు!

- చట్టసభల్లో 33 శాతం కల్పనకు నిర్ణయం
- కేంద్రం ఆమోదానికి కేబినెట్ నిర్ణయం
- రాష్ట్రంలో ఏఐ వర్సిటీ, స్కిల్లింగ్ అకాడమీ
- ప్రస్తుత ఏజెన్సీకే ఈసీఆర్ఎఫ్ గ్యాప్ పనులు
- వార్డు, సచివాలయులకు దినపత్రిక కోత
- ఎక్స్ సర్వీస్‌మెన్ కార్పొరేషన్‌కు రూ.10 కోట్లు
- రైతు భరోసా కేంద్రాల పేరు మార్పు
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ
- వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి



7 లో

### పొలిటికల్ పెన్‌కౌంటర్



వైఎస్ జగన్ తన హయాంలో ప్రజారోగ్యంపై ఎక్కువ దృష్టి పెట్టారని మాజీ మంత్రి విడదల రజని సెన్సేషనల్ జోక్ పేల్చారు. వైసీపీ శ్రీకారం చుట్టిన మెడికల్ కాలేజీల పర్యాటుకు కూటమి ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని అంటూ పార్టీ నాయకత్వ చేతగానితనాన్ని బయటపెట్టుకున్నారు.

మహాత్మాగాంధీ సంచరించిన గ్రామానికి...

## తాగునీటి సౌకర్యం కల్పించండి

- వరదలతో పంట నష్టపోయాం, పరిహారం అందించి ఆదుకోండి
- 32వ రోజు మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్"కు విజ్ఞప్తులు
- ప్రజాప్రభుత్వం ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరిస్తుందని మంత్రి భరోసా

5 లో



యువగళం హామీ

## నిలబెట్టుకున్న మంత్రి లోకేష్

- రేపు బంగారుపాళ్యంలో డయాలసిస్ కేంద్రం ప్రారంభించనున్న మంత్రి

7

గుక్కతిప్పుకోకుండా
ఏంసెప్తిరి 'మెడి'లెక్కలు!
ఐదేళ్లలో ఏమాయెను
'మొక్క'వోని ఆ మాటలు!?

ఫ్యానుగాళ్ల స్వార్థానికి
భ్రష్టుపట్టె వైద్య విద్య..!
వైసీపీ ఊపులన్నీ....
రాష్ట్రానికి పెద్ద మిధ్య!!

అస్సాహస.. దుస్సాహస
చిలకపలుకులేలమ్మా!?
మతిమాలిన ఫేకులకు
విలువుండదు విడదలమ్మ!!

పులివెందుల పనికూడ
చేయలేదె..పార్టీ పతి!
ఆటలోన బుడంకాయ...
జలగన్నకు లేదు నీతి!?

-మహాదేవ

## ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో వైసీపీకి ఎదురు దెబ్బ



- టీడీపీలో చేరిన జెడ్పీ ఛైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ
- ఆమెతో పాటు పలువురు వైసీపీ నేతలు కూడా
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి లోకేష్

6 లో

మాజీ సైనికుల సంక్షేమానికి

## కార్పొరేషన్

- రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం
- మరో యువగళం హామీని నెరవేర్చిన మంత్రి నారా లోకేష్

7



### ఇన్‌సర్వీస్ రిజర్వేషన్‌పై 85 జీవో సవరణకు సిద్ధం



ప్రభుత్వ పీహెచ్సీ వైద్యులకు మంత్రి సత్యకుమార్ హామీ

9

## ఉద్యోగం పేరుతో టోకరా..

- రూ.25 లక్షలు కాజేసి లండన్ తీసుకెళ్లి వదిలేశారు
- న్యాయం చేయాలంటూ టీడీపీ నేతలకు బాధితురాలి వినతి
- బిల్లులు రాక, అప్పులు చెల్లించలేక ఆత్మహత్యలు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో గ్రీవెన్స్‌కు వినతుల వెల్లువ
- అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యేలు ఆనంద్ బాబు, నజీర్ అహ్మద్



- వివరాలు 12 లో..

# చౌకగా.. నాణ్యంగా!



- రెండేళ్ల కాలపరిమితితో మద్యం పాలసీ
- అక్టోబరు తొలివారంనుంచీ అమలు
- గీత కులాలకు పదిశాతం దుకాణాలు
- భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి పేరు
- ఎంఎస్ఎంఈల వృద్ధికి రూ.100కోట్ల నిధి
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ
- కీలక నిర్ణయాలను ఆమోదించిన కేబినెట్
- వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

అమరావతి (చైతన్యరథం): నూతన మద్యం పాలసీని రాష్ట్ర కేబినెట్ ఆమోదించింది. అక్టోబరు మొదటి వారంనుండి నూతవ పాలసీ అమలుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మద్యం ధరలు, రిటైల్ వ్యాపారం, పన్నులపై కేబినెట్ సబ్ కమిటీ చేసిన సిఫార్సులను మంత్రి మండలి ఆమోదించింది. నాణ్యమైన మద్యం బ్రాండ్లు అందుబాటులో ఉంచాలని, సగటు మద్యం ధర రూ.99నుంచి అందుబాటులో ఉండాలని నిర్ణయించింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సుదీర్ఘంగా సాగిన భేటీలో ఐఎంఎఫ్ఎల్, ఎఫ్ఎల్ వాణిజ్య నియంత్రణ చట్టం -1993కు తగిన సవరణలు చేయాలని చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాకు కేబినెట్ సమావేశ మందిరంలో బుధవారం ముఖ్యమంత్రి నారా



చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన సుదీర్ఘ రెండో ఈ-కేబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను నిర్ణయాలను రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వెల్లడించారు.

'నూతన మద్యం పాలసీలో నిర్వహణ, ఆదాయ సామర్థ్యాన్ని పెంపొందించే ప్రయత్నంలో భాగంగా మద్యం అమ్మకాల కోసం ప్రైవేట్ రిటైల్ విధానాన్ని అనుసరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పాలసీకి రెండేళ్ల కాలపరిమితి నిర్ణయించడంతో రిటైలర్ల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తారు. సామాజిక న్యాయం, ఆర్థిక సాధికారతకు పెద్దపీటవేస్తూ ప్రస్తుతమున్న దుకాణాల్లో 10 శాతం గీత కులాలకు కేటాయిస్తారు. రాష్ట్రంలోని 3,736 దుకాణాల్లో గీత కులాలకు 10 శాతం అంటే.. 340 దుకాణాలు కేటాయిస్తారు. రిజర్వుడ్ షాపులకు ప్రత్యేక మార్గదర్శకాలు, నోటిఫికేషన్లు జారీ చేస్తారు. అన్‌రిజర్వ్‌డ్ షాపులకు ప్రతిపాదిత శ్లాబుల్లో 50శాతం లైసెన్స్ ఫీజు కట్టాలి. ఇది కల్లుగీత వర్గాలకు సామాజిక న్యాయం, ఆర్థికాభ్యున్నతికి తోడ్పడుతుంది. రిటైల్ మద్యం దుకాణాల కేటాయింపునకు లాటరీ విధానాన్నే అనుసరిస్తారు.తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టాలని ఎక్సైజ్ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు' అని పార్థసారథి వెల్లడించారు.

## సాధారణ పరిపాలనా విభాగంలో..

ముఖ్యమంత్రి సహాయనిధి కేసులు, సీఎం ఫిర్యాదులు తదితర అంశాలను పరిష్కరించేందుకు అవసరమైన యంత్రాంగాన్ని పటిష్ఠంచేసేందుకు 2024 జూన్ 12నుంచి ముఖ్యమంత్రి కార్యాలయంలో వివిధ కేటగిరీల్లో 58పోస్టులను తాత్కాలికంగా సృష్టించేందుకు ఆగస్టు 25న జారీ చేసిన జీవో 78, జీఏ (పోల్.ఏ) ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. అందుబాటులోవున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఉత్తమ అభ్యాసనలను అందిపుచ్చుకుని వ్యవస్థ పటిష్టంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి మండలికి ముఖ్యమంత్రి సూచించారు.

## భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి పేరు

విజయనగరంజిల్లాలో నిర్మాణంలోవున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి 'అల్లూరి సీతారామ రాజు అంతర్జాతీయ విమానాశ్రయం'గా పేరు మార్చాలని, కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కేబినెట్ ఆమోదించింది.







## ఎంఎస్ఎంఈల ప్రోత్సాహకానికి రూ.100కోట్ల నిధి

ఆగస్టు 8, 2024న జరిగిన రాష్ట్రస్థాయి కేటాయింపు కమిటీ(ఎస్ఎల్ఏసి) సమావేశం సిఫార్సుల ఆధారంగా ఏపీఐఐసీ నిబంధనల మేరకు (ప్రతి కేసు పరిధి, 50 ఎకరాలకంటే తక్కువ) సిఫార్సు చేసిన 203 పారి శ్రామిక భూకేటాయింపులను కేబినెట్ ఆమోదించింది. ప్రతి ఇంటినుంచీ ఒక ఎంఎస్ఎంఈ ఔత్సాహిక పారిశ్రామికవేత్తను తయారు చేయాలని, దిశగా పారిశ్రామి క, వాణిజ్యశాఖ పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని క్రెడిట్ గ్యారంటీ ఫండ్ స్కీం కింద అందే లబ్ధిని రాష్ట్రంలోని సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమ(ఎంఎస్ఎంఈ)లకు అందజేసి అభివృద్ధిపథంలో నడపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తరపున 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.100 కోట్లతో ప్రాథమిక కార్పస్‌ఏర్పాటుకు కేబినెట్ నిర్ణయించింది. కొలేటరల్ గ్యారెంటీ లేకుండా ఎంఎస్ఎంఈల కు దాదాపు రూ.5వేల కోట్ల ఋణ సౌకర్యం కల్పించా లన్నది ప్రభుత్వ లక్ష్యం. క్రెడిట్ గ్యారంటీ ఫండ్ స్కీం ద్వారా సుమారు 35,000 కొత్త గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టులకు ప్రయోజనం కలుగనుంది. దీనివల్ల వ్యవస్థాపకత, సృజనాత్మకతను ప్రోత్సహించి నట్టవుతుందని ప్రభుత్వం భావిసోంది. మైక్రో అండ్ స్మాల్ ఎంటర్ ప్రైజెస్ (సీజీ టీఎంఎస్ఈ) భాగస్వామ్యంతో ఇప్పటికే అందిస్తున్న 75-85శాతం గ్యారంటీకి అదనంగా 10 నుంచి 20 శాతం రుణాలకు అదనపు గ్యారంటీ లభిస్తుంది. ఇది ఎంఎస్ఈలకు ఇచ్చిన రుణమొత్తంలో 95శాతం.. అంటే గరిష్టంగా రూ.5కోట్ల వరకు రుణం తీసుకునే ఎంఎస్ఈలకు ఎటువంటి అదనపు ఖర్చులేని సౌలభ్యాన్ని కలిగిస్తారు. కడప జిల్లా కొప్పర్తిలోని మెగా ఇండస్ట్రియల్ హబ్‌లో గతంలో ఆమోదించిన ప్రదేశానికి బదులుగా అమరావతిలో రెండో ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్ (టీసీ) కమ్ టెస్టింగ్ ఫెసిలిటీ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈమేరకు సీఆర్‌డీఏ ద్వారా రాజధాని ప్రాంతంలో 20 ఎకరాల భూమి కేటాయింపునకు కేబినెట్ ఓకే చెప్పింది.

## ఆరోగ్యం, వైద్యం మరియు కుటుంబ సంక్షేమం..

రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఎస్టీ ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్ఫ్రాక్షన్(స్టెమీ) ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదించింది. కమ్యూనిటీ స్థాయిలో సమగ్ర క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహణ కూ కేబినెట్ ఓకే చెప్పింది. ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించారు.

## నవంబర్ 1న స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్

విజన్ డాక్యుమెంట్ వికసిత్ ఆంధ్ర 2047 పేరును స్వర్ణాంధ్ర ఏ 2047గా మార్చాలని కేబినెట్ నిర్ణయించింది. సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 5 వరకు స్టేక్ హోల్డర్స్ సంప్రదింపుల అనంతరం 1నవంబర్, 2024న విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేయాలని నిర్ణయించారు.

చైతన్యరథం

# 100 రోజులు...
# 1000 అడుగులు

అమరావతి (చైతన్య రథం): 'కేంద్రం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు కావొస్తోంది. ఈ వంద రోజుల్లో పాలనాపరంగా వెయ్యి అడుగులు ముందుకేశాం. ఈనెల 20 నుంచి 26 వరకు 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం ద్వారా ఎన్డీయే ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్తులో చేపట్టబోయే వాటిని ప్రజాప్రతినిధులు ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించాలి. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తే పాలన ఎలావుంటుందో 100 రోజుల ప్రగతి ఒక ఉదాహరణ. ప్రజాప్రతినిధులంతా నెలకు పది రోజులపాటు ప్రజల్లో ఉండాలి' అని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరితో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా 'ఇది మంచి ప్రభుత్వం' అనే పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కూటమి ప్రజాప్రతినిధులను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడారు.

### వైసీపీ హయాంలో రాష్ట్రంలో భయానక పరిస్థితులు

'వైసీపీ పాలనలో రాష్ట్రంలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. నన్ను అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టారు. పరామర్శకు పవన్ కళ్యాణ్ రాకుండా బుక్ చేసుకున్న విమానాన్ని రద్దు చేశారు. రోడ్డు మార్గాన వస్తుంటే నందిగామలో అడ్డుకోవడంతో, పవన్ రోడ్డుపై పడుకుని ధర్నాకు దిగారు. సాధారణంగా షూటింగ్‌లో చేయాల్సినవి... నిజ జీవితంలో చేసి పోరాట యోధునిగా పవన్ నిలిచారు. రాజకీయాల్లోకి పవన్ ఒక ఆశయంతో వచ్చారు. 2014లో టీడీపీ, బీజేపీ పొత్తుపెట్టుకున్న సమయంలో ఓట్లు చీల్చకూడదని.. పోటీకి దూరంగావుండి అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు. రాజమండ్రి జైల్లో నన్ను కలిసిన అనంతరం రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తాయని ప్రకటించారు. ప్రజలు గెలవాలి... రాష్ట్రాన్ని పునర్నిర్మించాలని నిర్ణయించుకున్నాం. సీట్ల సర్దుబాటుతో పాటు ఇతర అంశాల్లోనూ ఎక్కడా సమస్య రాకుండా చూసుకున్నాం. కేంద్రంలో బీజేపీ అధికారంలోవుంటే రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని ఆలోచించాం. మోదీ 3వసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తి చేసుకుంది. కేంద్రంలో మనం అనుకున్న ప్రభుత్వం రాకుండా ఉంటే వెంటిలైటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని కాపాడుకోవడం కష్టమయ్యేది' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

### ఆలోచనల్లో భిన్నత్వం.. రాష్ట్రాభివృద్ధికి ఏకత్వం

'వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఎన్నో అవకతవకలకు పాల్పడింది. ఖర్చుపెట్టిన దబ్బుకు లెక్కలు చూపలేదు. కేంద్రమిచ్చిన నిధులను మళ్లించుకున్నారు. ఉద్యోగులకు జీతాలివ్వలేని పరిస్థితి నెలకొంది. ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నాం. మనల్ని ప్రజలు గెలిపించారు... చాలా ఆశలు పెట్టుకున్నారు. 93 శాతం స్ట్రైక్‌రేట్, 57 శాతం ఓట్లు సాధించడం నా రాజకీయ జీవిత చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. 1994లో కూడా ఇంత మెజారిటీ రాలేదు. మూడు పార్టీలు అనుసరించిన విధానమే ఈ ఘన విజయానికి కారణం. ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ వారు మెచ్చు కునేలా మన నడవడిక ఉండాలి. మూడు పార్టీలలో విభిన్న ఆలోచనలు ఉన్నా రాష్ట్రాభివృద్ధే మన ధ్యేయం. ఈ కలయిక శాశ్వతంగా ఉండాలని మన స్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నా. 100రోజుల పాలనలో మన ప్రభుత్వం ఏంచేసింది... ఏంచేయబోతోందో కూడా ప్రజలకు వివరించాలి. కేంద్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల ను ప్రజలకు వివరించాలి.




- పాలనలో దూసుకుపోతోంది ఎన్డీయే సర్కారు
- 'ఇది మంచి ప్రభుత్వం'గా ప్రచారానికి దిగండి
- చేపట్టిన, చేపట్టబోయే పనులు ఇంటింటా చెప్పాలి
- 20నుంచి 26వరకు ప్రజల్లోనే ఉండండి
- దీపావళి కానుకగా మహిళలకు ఉచిత గ్యాస్
- త్వరలోనే మిగతా హామీల అమలుకు శ్రీకారం
- ఐదేళ్ల వైసీపీ పాలన భయానకం, అస్తవ్యస్థం
- చక్కదిద్దుతూ అడుగులు ముందుకేస్తున్న ఎన్డీయే
- టీడీపీ, జనసేన, బీజేపీ కలయిక శాశ్వతం కావాలి
- కూటమి ప్రజాప్రతినిధుల భేటీలో టీడీపీ అధినేత చంద్రబాబు
- 'ఇది మంచి ప్రభుత్వం' పోస్టర్ ఆవిష్కరించిన సీఎం



మన ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం కలిగించాలి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

### ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షిత నీరు

'నరేంద్రమోదీ 3వ సారి ప్రధానిగా ధృడమైన సంకల్పంతో వికసిత్ భారత్-2047తో ముందుకు వెళ్తున్నారు. వరల్డ్ క్లాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఉద్యోగాలు, ఇతర మార్పులు తీసుకొస్తున్నారు. వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ కింద వైద్యం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మన రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి రాబోయే మూడేళ్లలో రూ.58 వేల కోట్లు ఖర్చు చేసేందుకు కేంద్రం ప్రణాళిక సిద్ధం చేసింది. మీ నియోజకవర్గాల పరిధిలో జాతీయ రహదారులను ఫాస్ట్‌ట్రాక్‌లో పెట్టుకునేలా మీరు కృషి చేయాలి. జల్ జీవన్ మిషన్ పథకానికి కేంద్రం 50 శాతం నిధులిస్తోంది. గత వైసీపీ ప్రభుత్వం కేంద్రమిచ్చే డబ్బులు సరిగా ఖర్చు చేయకుండా పథకాన్ని రాష్ట్రంలో నిర్వీర్యం చేసింది. దీనిపై మళ్లీ కేంద్రాన్ని ఒప్పించి జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయి ద్వారా సురక్షిత నీళ్లు అందిస్తాం' అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

### అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు ఒక రికార్డ్

'స్థానిక సంస్థలకు గతంలో రూ.990 కోట్ల నిధులను ఆర్థిక సంఘం ఇవ్వలేదు. వాటిని మన ప్రభుత్వం వచ్చాక మంజూరు చేసింది. మరో రూ.1100 కోట్లు కేంద్రం నుండి మ్యాచింగ్ గ్రాంట్‌గా వచ్చాయి. మరో రూ.2 వేల కోట్లను కేంద్రం అంది స్తుంది. ఉపాధి హామీ పనిదినాలను ఆమోదించేందు కు రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు పెట్టాలని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నిర్ణ యించారు. ఈ ఆలోచన అద్భుతం. రూ.4,500 కోట్ల పనులకు గ్రామ సభల ద్వారా ఆమోదం కూడా తెలపడం ఒక చరిత్ర. ఇటువంటి కార్యక్రమం ప్రపంచంలో ఎక్కడా లేదు. అందుకే వరల్డ్ రికార్డు లభించింది. గ్రామాల్లో రోడ్ల కనెక్టివిటీ కోసం కేంద్రం రూ.49 వేల కోట్లు ఖర్చు చేస్తోంది. రైల్వే లైన్లకు కూడా కేంద్రం నిధులు కేటాయిస్తోంది. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు గత ప్రభుత్వం స్థలం ఇవ్వలేదు. దీంతో జోన్ కార్యాలయం ఏర్పాటు కాలేదు. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే అవసరమైన భూమి ఇచ్చింది. త్వరలోనే రైల్వే జోన్‌కు శంకుస్థాపన చేస్తామని కేంద్రం తెలిపింది. భారత ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీ మీద ఫోకస్ పెట్టింది' అని సీఎం వివరించారు.

### గ్రీన్ ఎనర్జీలో 10 లక్షల కోట్ల పెట్టుబడులు... 7.5 లక్షల ఉద్యోగాలు లక్ష్యం

'పీఎం సూర్య ఘర్ పథకంలో భాగంగా ప్రతి ఇంటిపై సోలార్ ఏర్పాటు చేసుకుని 300 యూనిట్ల విద్యుదుత్పత్తి చేసుకోవడానికి సబ్సిడీ ఇస్తోంది. దీనికి కొంత మొత్తంలో లబ్ధిదారుల వాటాను కలుపుకుని ఏర్పాటు చేసుకుంటే రాబోయే రోజుల్లో శాశ్వతంగా విద్యుత్ బిల్లులుకట్టే పరిస్థితి ఉండదు. దీన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలి. గ్రీన్‌ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌లో పెను మార్పులువస్తాయి. ఒకప్పుడు పొలాలకు సరిగా కరెంట్ లేని పరిస్థితి. కానీ ఇప్పుడు కుసుమ్ పథకం కింద పంపుసెట్లు ఏర్పాటు చేసుకుని విద్యుదుత్పత్తి చేసుకునే పరిస్థితిఉంది.రాష్ట్రంలో రాబోయే ఐదేళ్లలో గ్రీన్‌ఎనర్జీ ద్వారా 72గిగావాట్ల సోలార్ విద్యుదుత్పత్తితో పాటు, రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు, 7.5లక్షల ఉద్యోగాల సాధనే లక్ష్యంగా ముందు కెళ్తాం' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేసుకోవాలి

'విజన్ 2047.. కేంద్రం వికసిత్ భారత్‌కు నాంది పలికింది. మనం స్వర్ణ ఆంధ్రప్రదేశ్‌తో 2047కి విజన్ సిద్ధం చేస్తున్నాం. ఎమ్మెల్యేలు, ఎంపీలు విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేసుకోవాలి. మనకు ఓట్లు వేసిన ప్రజలను అన్ని విధాలా పైకి తీసుకురావడానికి కష్టపడి పనిచేద్దాం. 2047 నాటికి రాష్ట్రంలో పేదరికం, ఆర్థిక అసమానతలు తగ్గుదలకు ప్రణాళిక రూపొందించుకుందాం. గత పాలకులు విచ్చలవిడిగా రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారు. లక్ష కోట్ల బిల్లులు పెండింగులో పెట్టారు. ఇలాంటి కష్టసమయంలో అధికారంలోకి వచ్చాం. అయినా ఎమ్మెల్యేలు, ఎంపీలు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, కేంద్ర సహకారంతో ముందుకు అడుగేస్తున్నాం' అని చంద్రబాబు అన్నారు.

### చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి

'సీఎంగా బాధ్యతలు చేపట్టిననాడు 5 ప్రధాన హామీల అమలుపై సంతకం చేశాను. 16,347 ఉద్యోగాలతో డీఎస్సీ నిర్వహణకు శ్రీకారం చుట్టాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలిచ్చే దిశగా ముందుకు వెళ్తాం. వైసీపీ ప్రభుత్వం 5 ఏళ్లలో పింఛను వెయ్యి మాత్రమే పెంచింది. కానీ మనం ఒకేసారి వెయ్యి పెంచి ఏప్రిల్, మే, జూన్ నెల బకాయిలు కూడా ఇచ్చాం. వాలంటీర్లు లేకుండా పింఛన్లు ఇవ్వలేరని ప్రచారం చేశారు. సచివాలయాల చుట్టూ వృద్ధులను తిప్పి 35మంది ప్రాణాలు తీశారు. కూటమి ప్రభుత్వం రాగానే వాలంటీర్లు లేకుండా ప్రభుత్వ యంత్రాంగంతో ఒకే రోజున పింఛన్లు పంపిణీ చేశాం. ప్రతి నెలా 1న పేదల సేవలో కార్యక్రమం ద్వారా పింఛన్లు పంపిణీ చేస్తున్నాం. ఉద్యోగులు గత ఐదేళ్లలో ఏనాడూ మొదటి తేదీన జీతం తీసుకోలేదు. కానీ మన ప్రభుత్వం వచ్చాక ఉద్యోగులకు, పెన్షన్ దారులకు 1న జీతాలు ఇస్తున్నాం. మనం చేస్తున్న మంచిని ప్రజలకు చెప్పాలి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కూడా రద్దు చేశాం. ఇదొక భయంకరమైన చట్టం. సొంత మనుషుల్ని పెట్టుకుని రికార్డులు రాయడానికి గత పాలకులు చట్టం తెచ్చుకున్నారు. కోర్టుకు కూడా వెళ్లే అవకాశం లేకుండా చట్టం చేశారు. అందుకే అధికారంలోకి రాగానే

- (మిగతా వివరాలు 4లో)



చైతన్యరథం

# 100 రోజులు... 1000 అడుగులు

(3వ పేజీ తరువాయి)

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల అస్తులను కాపాడాం. రికార్డులను గత ప్రభుత్వం తారుమారు చేసి కొన్ని లక్షల ఎకరాలు ఫ్రీహోల్డ్ చేసి దోచుకున్నారు. మదనపల్లె సబ్ కలె క్టర్ కార్యాలయంలో దస్త్రాలు తగలబెట్టారు. తప్పులు చేసిన వారు తప్పించుకోలేరు.రాష్ట్రంలో అన్న క్యాంటీన్లు రద్దుచేసి పేదల పొట్టగొట్టారు. అందుకే నాలుగవ సంతకంలో భాగంగా 100క్యాంటీన్లు ఏర్పాటుచేశాం. వాటిని త్వరలోనే 203కు పెంచుతాం. నైపుణ్య గణన చేస్తే బావుంటుందని పవన్ కళ్యాణ్ ఇచ్చిన సూచనల తో దేశంలోనే మొదటిసారిగా నైపుణ్య గణన చేపట్ట బోతున్నాం' అని చంద్రబాబు ప్రకటించారు.

## విర్రవీగిన వాళ్లను ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు

'ఐదేళ్ల విధ్వంసాన్ని ప్రజల ముందు పెట్టేందుకు ఏడు శ్వేత పత్రాలు విడుదల చేసి ప్రజలకు పరిస్థితులను వివరించాం. వాలంటీర్ల పదవీకాలం యేడాది ముందే అయిపోయింది. వాలంటీర్ల గురించి మాట్లాడే వ్యక్తి వాళ్లను రెన్యువల్ ఎందుకు చేయలేదు.? కొంతమందితో రాజీనామాలు చేయించారు. మిగతా వాళ్లవి కాలపరిమితి అయిపోయింది. 4 లక్షల మందితో నెలకు రూ.200 చొప్పున సాక్షి పత్రిక కొనుగోల చేయించారు. ప్రజాస్వామ్య దేశంలో ఇది ఎక్కడా జరగలేదు. ఆ పేపర్లో వేసే అసత్యాలు, అబద్ధాలను వాలంటీర్ల ద్వారా ఇంటింటికి ప్రచారం చేశారు. తప్పుడు ప్రచారం ఎంతచేసినా, ఏదో ఒక విధంగా మభ్యపెట్టాలని చూసినా ప్రజలకు వాస్తవాలు తెలిస్తాయి. 151 సీట్లు వచ్చాయని విర్రవీగిన వారికి 11 సీట్లు వచ్చేలా చేశారంటే అదే ప్రజాస్వామ్య రహస్యం. ఉచిత ఇసుకను కూడా అమలు చేస్తున్నాం.

వైసీపీ ప్రభుత్వంలో జరిగిన ఇసుక అక్రమాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టి... వాటిపై ఇప్పుడు విచారణ చేస్తున్నాం. గతంలోవారు చేసినతప్పులు మనం చేయ కూడదు. అందరినీ కోరుతున్నాం. మీ నియోజక వర్గాల్లో నాయకులు జోక్యం చేసుకోకుండా ప్రజలకు ఇసుకను చేర్చగలిగితే మన గెలుపునకు అదే దోహదం చేస్తుంది' అని సీఎం వ్యాఖ్యానించారు.

## రెండేళ్లలో పోలవరం ఫేజ్ -1 పూర్తి చేసి జాతికి అంకితం

'ఒక వ్యక్తి స్వలాభం కోసం మద్యం విధానాన్ని మార్చారు. సొంత బ్రాండ్లు, సొంత డిస్టలరీలు ఏర్పాటు చేసుకున్నారు. నాణ్యత లేని మద్యంతో ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీశారు. అక్టోబరులో కొత్త మద్యం పాలసీ అమల్లోకి వస్తుంది. నాసిరకం మద్యాన్ని నిర్మూలిస్తాం. కేంద్రం పోలవరానికి రూ.12,500 కోట్లు కేంద్రం ప్రకటించింది. కొత్త డయాఫ్రం వాల్ కూడా నిర్మించాల్సి ఉంది. 2 ఏళ్లలో పోలవరం ఫేజ్-1 పూర్తి చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. పోలవరాన్ని పూర్తి చేసి రైతులకు, జాతికి అంకితం చేస్తాం. అమరావతికి మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తాం. రాజధాని నిర్మాణానికి వరల్డ్ బ్యాంకు ద్వారా రూ.15 వేల కోట్లు అందించేందుకు కేంద్రం ముందుకొచ్చింది. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్



పార్కుల ఏర్పాటుకు నిధులు కేటాయించింది. ఈ పార్కుల ద్వారా వేల సంఖ్యలో ఉద్యోగాలు వస్తాయి. శ్రీసిటీలో 15సంస్థలు ప్రారంభించి.మరో 6సంస్థలకు శంకుస్థాపన చేశాం.బీపీసీఎల్ రూ.70వేలకోట్ల పెట్టుబడులకు ముందుకొచ్చింది. విశాఖపట్నం ఎన్టీపీసీ రూ.1.5లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఉత్సుకతతో ఉంది' అని చంద్రబాబు వివరించారు.

## పోలీస్ వ్యవస్థలో ప్రక్షాళన... చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు

'గతంలో గ్రామాల్లో 25 వేల కి.మీ సిమెంట్ రోడ్లు వేశాం. మ్యాచింగ్ ఇచ్చుకుంటే గ్రామాల్లో అన్ని పనులు చేసుకోవచ్చు. రాబోయే ఐదేళ్లలో 17 వేల కి.మీ సీసీ రోడ్లు, 10వేల కి.మీ సీసీ డ్రెయిన్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నాం. అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం రైతులకు బకాయిలు పెట్టిన రూ.1,670 కోట్లు చెల్లించాం. రాబోయే రోజుల్లో కూడా 48 గంటల్లోనే ధాన్యం డబ్బులు చెల్లిస్తాం. రైతులకు డ్రిప్ 90 శాతం సబ్సిడీతో అందిస్తాం. రూ.340 కోట్లతో రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులు చేస్తాం. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోతే నాటి సీఎం కనీసం అక్కడికి వెళ్లలేదు. పులిచింతల గేట్ కొట్టుకుపోతే రెండు సీజన్లపాటు గేటు ఏర్పాటు చేయలేదు. గుండ్లకమ్మ గేటు కొట్టుకుపోయింది. తుంగభద్ర గేటు కొట్టుకుపోయింది. సాగుకు నీళ్లివ్వలేమని అధికారులు ప్రకటించారు. కానీ గేట్ల నిపుణుడు కన్నయ్య నాయుడుని పంపి గేటు ఏర్పాటు చేసి నీటి వృథాను అడ్డుకున్నాం. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సమస్యగా చేయడానికి చూస్తున్నారు. గతంలో వాజ్‌పేయ్ హయాంలో నిధులు కేటాయించి నష్టాల నుండి గట్టెక్కించాం.విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ కాకుండా చూస్తున్నాం. నీరు-చెట్టు, నరేగా బిల్లులు కూడా విడుదల చేస్తున్నాం.పోలీసు వ్యవస్థను కూడా ప్రక్షాళన చేసి జవాబుదారీతనం తీసుకొస్తున్నాం.గత ఐదేళ్లు ప్రతిపక్షాలపై తప్పుడు కేసులు పెట్టి వేధించారు. ముంబయిలో ఉన్న హీరోయిన్‌ను అరెస్టు చేసి ఇబ్బందులు పెట్టారు. చట్టవిరుద్ధంగా ప్రవర్తించిన అధికారులపై చర్యలు తీసుకుంటాం.దేవాలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణులకు రూ.25వేలకు గౌరవ వేతనం పెంచాం. బీసీలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు కూడా కేబినెట్‌లో ఆమోదించాం. అసెంబ్లీలో పాస్ చేసి కేంద్రా నికి పంపుతాం. అర్చకుల వేతనం రూ.10వేల నుండి 15 వేలకు పెంచాం' అని సీఎం చంద్రబాబు వివరించారు.

## ప్రతి ఒక్కరికీ ఇల్లు

'ఇళ్లులేని ప్రతి ఒక్కరికీ ఇళ్లు నిర్మించి ఇస్తాం. పెండింగులో ఉన్న ఇళ్లు పూర్తిచేస్తాం. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.4లక్షలు ఇస్తాం. గ్రామాల్లో 3సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల స్థలమిస్తాం. పట్టాదారు పాసుపుస్తకాలను రాజముద్రతో రైతులకు అప్పగిస్తాం. ఏ వ్యక్తి ఫోటోలు ఎక్కడా ఉండవు. 2047విజన్‌తో 15శాతం గ్రోత్ రేట్ లక్ష్యంగా పెట్టుకున్నాం. అసాధ్యం అంటున్నారు... సుసాధ్యం చేసి చూపిస్తాం. నూతన ఎంఎస్ఎంఈ విధానం, నూతన ఇండస్ట్రియల్ పాలసీల త్వరలో తీసుకొస్తాం. రాబోయే రోజుల్లో పోర్టులు, ఎయిర్ పోర్టులు చాలా ముఖ్యమవుతాయి.అన్ని ట్రస్ట్ బోర్డుల్లో బ్రాహ్మణ, నాయీ బ్రాహ్మణులను నియమిస్తున్నాం' అని చంద్రబాబు వివరించారు.

## వైసీపీ హయాంలో తిరుమల ప్రసాదంలో జంతువుల కొవ్వు వాడకం

'తిరుమల లడ్డూను కూడా గత ఐదేళ్లు నాసిరకంగా చేశారు. వెంకటేశ్వరస్వామి పవిత్రతను దెబ్బతీశారు. దేవుడు ప్రసాదంలో నెయ్యికి బదులు జంతువుల కొవ్వును వాడారు. వెంకటేశ్వరస్వామి ప్రతిష్టతను పెంచి పవిత్రతను కాపాడుతాం. రాష్ట్రంలో రోడ్లు దారుణంగా ఉన్నాయి. ముందుగా గుంతలు పూడ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి రూ.500కోట్లు మంజూరు చేశాం. పెద్ద ఎత్తున వరదలు సంభవించాయి. నా జీవితంలో చాలా సార్లు చూశాను కానీ...ఇంత పెద్దఎత్తున సీఎంఆర్ఎఫ్‌కు దాతలు ఏనాడూ విరాళాలు ఇవ్వలేదు. మన కూటమి ఎమ్మెల్యేల తరపున కూడా ఒక నెల జీతం విరాళంగా ఇద్దాం.బుడమేరు ప్రాంతంలో కబ్జాలు పెరగడం వల్లే వరద ముంపునకు కారణం. బుడమేరు మరమ్మతులకు నిధులు కేటాయిస్తే గత ప్రభుత్వం వాటిని రద్దు చేశారు. ప్రకృతి విలయం, గత పాలకుల తప్పిదాలు ప్రజలకు శాపంగా మారి 10 రోజులు నీళ్లలోనే ఉన్నారు. 10 రోజుల పాటు విజయవాడ కలెక్టరేట్‌లో ఉండి పరిస్థితులు సాధారణ స్థితికి తీసుకొచ్చాం. అందుకే ప్రతి ఇంటికి రూ.25 వేలు అందించాలని నిర్ణయించాం. 25 కేజీల బియ్యం, 6 రకాల నిత్యవసర సరుకులు అందించాం. బుడమేరు గండ్లను పూడ్చేందుకు మంత్రులు నిమ్మల రామానాయుడు, లోకేష్ రేయింబవళ్ళు కష్టపడ్డారు. పాడైపోయిన ద్విచక్ర వాహనాల రిపేర్లకు రూ.3 వేలు ప్రకటించాం. టర్నోవర్‌ను బట్టి ఎంఎస్ఎంఈలకు ప్యాకేజీని ప్రకటించాం. ఇంత పెద్ద మొత్తంలో వరద బాధితులకు ప్యాకేజీ ఎవరూ, ఎప్పుడూ ప్రకటించలేదు. పంటలకు కూడా మొదటిసారి హెక్టారకు రూ.25 వేలు పరిహారం ప్రకటించాం. నష్టపోయిన కౌలు రైతులకే నేరుగా పరిహారం అందిస్తాం' అని హామీ ఇద్దారు.

### దీపావళి పండుగ కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ప్రారంభం

'సూపర్ 6 హామీల్లో భాగంగా ఇచ్చిన 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని దీపావళి పండుగ రోజున మొదటి గ్యాస్ అందిస్తాం. మిగిలిన అన్ని సంక్షేమ కార్యక్రమాలు క్రమేణా అమలు చేస్తాం. మనందరిపై పవిత్రమై బాధ్యత ఉంది. ప్రతి అడుగూ ప్రజల కోసం వేయాలి. అనునిత్యం పేదల కోసం పని చేయాలి. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవద్దు. ఈ వంద రోజుల పాటు మీరు చూపించిన సమన్వయం అమోఘం.. దీన్ని మరింత దృఢత్వంతో ముందుకు తీసుకెళ్లాలి. వైసీపీ అనునిత్యం విషంగక్కే పనిలో ఉంది. ఏమాత్రం అశ్రద్ధ వహించకుండా తిప్పికొట్టాలి. వ్యక్తిగత విమర్శలు కాకుండా ప్రజలకు వాస్తవాలను వివరించాలి.సొంతబాబాయిని చంపి గుండె పోటు అని మొదట చెప్పి సాయంత్రానికి నారాసుర రక్తచరిత్ర అని దొంగ పత్రికలో రాసుకున్నారు. క్రూరంగా చంపిన విషయాన్ని దాచి ప్రజలను మభ్యపెట్టారు. ఇలాంటి వారి వల్ల కలిగే నష్టాలేంటో ప్రజలకు వివరించాలి. త్వరలోనే నామినేటెడ్ పోస్టులు కూడా భర్తీచేస్తాం.గుజరాత్‌లో స్థిరప్రభుత్వం కొనసాగడంవల్ల అభివృద్ధి చెందింది.175కు 175 సీట్లు మనమే గెలుస్తాం. 40 ఏళ్లు మనమే అధికారంలో ఉంటామని చెప్పం. స్థిరమైన ప్రభుత్వంవల్ల అభివృద్ధి చేసుకోగలుగుతాం. త్వరలోనే జిల్లాలకు ఇంఛార్జ్ మంత్రులను నియమిస్తాం. జిల్లాలవారీగా మూడు పార్టీల అధ్యక్షులు సమన్వయంతో పనిచేయాలి. తూర్పు గోదావరి-పశ్చిమ గోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా రాబోతున్నాయి. త్వరలోనే అభ్యర్థులను ప్రకటిస్తాం. ప్రతి ఇంటికీ ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాలు చేరవేయాలి' అని సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.









# ఈ వినతులను వీలైనంత త్వరగా పరిష్కరించండి



- వివిధ శాఖల మంత్రులను కోరిన లోకేష్
- ప్రజాదర్బార్ వినతులు అందజేత

అమరావతి(చైతన్యరథం): మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్‌కు రాష్ట్రం నలుమూలల నుంచి వినతులు పోటెత్తుతున్న విషయం తెలిసిందే. తన వద్దకు వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరిస్తూ.. వీలైతే అక్కడికక్కడే పరిష్కరిస్తూ మంత్రి లోకేష్ ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. వాట్సాప్, ట్విట్టర్ ద్వారా అందిన వినతులను కూడా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకుసాగుతున్నారు. తాజాగా ప్రజాదర్బార్‌లో వివిధ వర్గాల ప్రజల నుంచి తన వద్దకు వచ్చిన వినతులను బుధవారం క్యాబినెట్ సమావేశానికి హాజరు కావడానికి ముందు సంబంధిత మంత్రులకు లోకేష్ అందజేశారు. వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. అనంతరం క్యాబినెట్ భేటీకి హాజరయ్యారు.



## వరద బాధితులకు సాయంగా మేము సైతం..

- మంత్రి లోకేష్‌కు విరాళాలు అందజేసిన దాతలు









అమరావతి(చైతన్యరథం): వరదలతో నష్టపోయిన వారిని ఆదుకునేందుకు మేము సైతం అంటూ.. ఉండవల్లిలోని నివాసంలో బుధవారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను కలిసి పలువురు విరాళాలు అందజేశారు. విరాళాలు అందచేసిన వారిలో..

గుంటూరుకు చెందిన దామచర్ల శ్రీనివాసరావు ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.6,01,116.

అమలాపురానికి చెందిన బోనం వెంకట చలమయ్య ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ బోనం కనకయ్య రూ.5 లక్షలు.

నంద్యాలకు చెందిన ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కాలేజీ ఎండీ ఎస్.దినేష్ రెడ్డి, కాలేజీ డీన్ బి.సూర్యప్రకాశ్ రెడ్డి రూ.4 లక్షలు.

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష నేతృత్వంలో ప్రజలు, వివిధ సంస్థల నుంచి సేకరించిన విరాళం రూ.2,95,000.

నవ్యాంధ్రప్రదేశ్ ప్లాస్టిక్ మానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ ప్రతినిధి జయకుమార్ రూ.2,50,000.

మదనపల్లెకు చెందిన గోల్డెన్ వాలీ ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ ఎన్.వి రమణారెడ్డి, కట్టా దొరస్వామి నాయుడు రూ.2 లక్షలు.

అనంతపురానికి చెందిన వి.సురేష్ నాయుడు రూ.లక్ష.

బీజేపీ మజ్దూర్ విభాగం నాయకులు నాగేశ్వరరావు రూ.10వేలు.

కాగా కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేందుకు తమవంతు సాయం అందించిన వారికి మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.







### ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో

## వైసీపీకి ఎదురు దెబ్బ

- టీడీపీలో చేరిన జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ
- ఆమెతో పాటు పలువురు వైసీపీ నేతలు కూడా
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్



అమరావతి(చైతన్యరథం): అభివృద్ధిని కాంక్షించి పలువురు వైసీపీ నేతలు టీడీపీలో చేరుతున్నారు. ఈ క్రమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు నేతృత్వంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జెడ్పీ ఛైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ వైసీపీకి రాజీనామా చేసి విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో బుధవారం టీడీపీలో చేరారు. ఆమెతో పాటు వైసీపీ జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ గంటా ప్రసాదరావు, పామర్తి అచ్యుత్ గౌడ్, ఈ.అశోక్, ఎస్.కిషోర్, ఎస్.మురళీ, రెడ్డి కిషోర్ టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో వీరందరికీ పసుపు కండువాలు కప్పి మంత్రి నారా లోకేష్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.







చైతన్యరథం

# బీసీలకు రిజర్వేషన్లు!

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలోని వెనుకబడినవర్గాల వారికి రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమల్లో భాగంగా రాష్ట్రంలోని బీసీలకు చట్టసభలో సమానమైన ప్రాతినిధ్యాన్ని కల్పించాలనే లక్ష్యంతో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ మేరకు సంబంధిత ప్రతిపాదనలను కేంద్ర ఆమోదం కొరకు పంపాలని కేబినెట్ నిర్ణయించింది. బీసీలు ఆర్థికంగా వెనుకబడి ఉండటానికి కారణం రాజకీయపరంగా వారికి తగిన అవకాశాలు లేకపోవడమేనన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాకు కేబినెట్ సమావేశ మందిరంలో బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన సుదీర్ఘ రెండో ఈ-కేబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను నిర్ణయాలను రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వెల్లడించారు.

- చట్టసభల్లో 33 శాతం కల్పనకు నిర్ణయం
- కేంద్రం ఆమోదానికి కేబినెట్ నిర్ణయం
- రాష్ట్రంలో ఏఐ వర్సిటీ, స్కిల్లింగ్ అకాడమీ
- ప్రస్తుత ఏజెన్సీకే ఈసీఆర్ఎఫ్ గ్యాప్ పనులు
- వార్డు, సచివాలయులకు దినపత్రిక కోత
- ఎక్స్ సర్వీస్‌మెన్ కార్పొరేషన్‌కు రూ.10 కోట్లు
- రైతు భరోసా కేంద్రాల పేరు మార్పు
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ
- వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి




## రాష్ట్రంలో ఏఐ వర్సిటీ, స్కిల్లింగ్ అకాడమీ

కృత్రిమ మేధ, సంబంధిత సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు అమరావతిలో ఏఐ యూనివర్సిటీ, స్కిల్లింగ్ అకాడమీ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ఎస్ఆర్ఎం యూనివర్సిటీని యుజిసి నిబంధనలు-2023 ప్రకారం డిస్టింక్టు కేటగిరీలో 'డీమ్డు టు బి యూనివర్సిటీ'గా కన్వర్టు చేసేందుకు అవసరమైన 'నో అబ్జక్షన్ సర్టిఫికేట్'ను ప్రభుత్వపరంగా జారీచేసేందుకు కేబినెట్ ఆమోదించింది. ప్రజా జీవితంలోని ప్రతి అంశంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలనే లక్ష్యంతో సాంకేతిక విద్యను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. నాలెడ్జ్ జనరేషన్ మరియు అప్లికేషన్ కేంద్రాలతో స్మార్ట్-ఫ్యూచరిస్టిక్ సిటీగా రాజధాని అమరావతి నిర్మించేలా ప్రత్యేక చర్యలు చేపడుతోంది. సవాళ్లు మరియు అవకాశాలకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని సిద్ధం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిభ, అభివృద్ధి, స్టార్టప్ ఇంక్యుబేషన్, అత్యాధునిక పరిశోధనలు, బాధ్యతాయుతమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విధానాలను ప్రోత్సహించడానికి ముందుకొచ్చే పలు విద్యాసంస్థలకు పూర్తిస్థాయిలో సహకారాన్ని అందజేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉంది. దేశంలో పేరెన్నికగన్న పది ఉత్తమ వర్సిటీలను ఆంధ్రప్రదేశ్‌కు తేవడం లక్ష్యమని, బిట్స్ పిలానీ సంస్థ తమ అనుబంధ సంస్థను రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు సంసిద్ధత తెలిపిందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## ప్రస్తుత ఏజెన్సీకే ఈసీఆర్ఎఫ్ గ్యాప్ పనులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవనాడి పోలవరం జాతీయ ప్రాజెక్టులో భాగమైన ఎర్త్ కమ్ రాక్ఫిల్ డ్యామ్ (ఇసిఆర్ఎఫ్) గ్యాప్ 2 పనుల్లో భాగంగా కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులను ప్రస్తుతమున్న ఏజన్సీతోనే కొనసాగించేందుకు పోలవరం చీఫ్ ఇంజనీరు ప్రతిపాదించిన రాటిఫికేషన్ ఆర్డర్స్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం కారణంగా ఉత్పన్నమయ్యే అదనపు పనులను పారదర్శక బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా నిర్వహించాలని నిర్ణయించారు. రాయలసీమలో ఉన్న అన్ని రిజర్వాయర్లు, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను ఈ సీజన్‌లోనే నింపేవిధంగా చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖను సీఎం ఆదేశించారు.

## ఎక్స్ సర్వీస్‌మెన్ కార్పొరేషన్‌కు రూ.10 కోట్లు

మాజీ సైనికులు, యుద్ధ వికలాంగ సైనికులు, యుద్ధ వితంతువులు, మాజీ సైనిక వితంతువులు, వారిపై ఆధారపడినవారి స్వయంసమృద్ధి, సహాయ పునరావాసానికై సొంత పీడీఎఫ్ ఖాతానుండి రూ.3 కోట్ల కార్పస్ నిధితో ఆంధ్రప్రదేశ్ ఎక్స్-సర్వీస్మెన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనపై స్పందించిన ముఖ్యమంత్రి రూ.10 కోట్ల కార్పస్ నిధి ఏర్పాటుకు ఆమోదం తెలిపారు.

## వార్డు, సచివాలయులకు దినపత్రిక కోత

గ్రామ, వార్డు వాలంటీర్లు, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు నెలకు రూ.200 చొప్పున అదనపు ఆర్థిక సాయం అందించేందుకు 2023 ఏప్రిల్ 3న జారీ చేసిన జీవోఆర్టీ నెం.6, జీవో నంబరు 7ల ఉపసంహరణ ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించింది. రాజకీయ లబ్ధికోసం ఎవరికో ఆర్థికలాభం చేకూరేలా చేసిన ఈ ఉత్తర్వులువల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏడాదికి రూ.102 కోట్లు నష్టం వాటిల్లిందని, దీనిపై కమిటీ వేసి పూర్తి వివరాలను సేకరించాలని కేబినెట్‌కు ముఖ్యమంత్రి సూచించారు.

## వ్యవసాయం మరియు మార్కెటింగ్ శాఖలో..

రాష్ట్రంలోని సహకార సంఘాల పనితీరును మెరుగుపర్చాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం 1964లో క్లాజు (ఇ-1)ను తొలగించి, సెక్షన్ 2లో క్లాజు (ఎన్-ఐ)ను చేర్చే చట్ట సవరణ ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే సెక్షన్ 21ఏ లోని సబ్ సెక్షన్ (1ఎ)ను తొలగించడంతో పాటు సహకార సంఘాల పనితీరు మెరుగుకు 115-ఇ సవరణకు సంబంధించి ముసాయిదా బిల్లును మంత్రిమండలి ఆమోదించింది. కౌలుదారు గుర్తింపు కార్డుల జారీ మరియు కొత్త కౌలు చట్టం, 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా "సాయిల్ హెల్త్ కార్డుల జారీ మరియు 2024-25లో "పొలం పిలుస్తోంది" కార్యక్రమంపై స్టేటస్ నోట్స్‌ను ఆమోదించింది.

## రైతు భరోసా కేంద్రాల పేరు మార్పు

గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల పేరును రైతు సేవా కేంద్రంగా మారుస్తూ.. ఇప్పటికే జారీ చేసిన జీవోను ర్యాటిఫైచేస్తూ మంత్రిమండలి ఆమోదం తెలిపింది.





# మాజీ సైనికుల సంక్షేమానికి కార్పొరేషన్

- రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం
- మరో యువగళం హామీని నెరవేర్చిన మంత్రి నారా లోకేష్



అమరావతి(చైతన్యరథం): యువగళం పాదయాత్రలో యువనేత లోకేష్ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా కార్యరూపం దాల్చుతున్నాయి. తమ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మాజీ సైనికులు యువగళం పాదయాత్ర సందర్భంగా యువనేత లోకేష్‌కు వినతి పత్రం సమర్పించారు. దేశం కోసం సేవలందించిన మాజీ సైనికుల సంక్షేమం కోసం అధికారంలోకి వచ్చాక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని లోకేష్ అప్పట్లో హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆ హామీ నెరవేరుస్తూ బుధవారం నాటి క్యాబినెట్ సమావేశంలో తీర్మానం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం యువగళం హామీలన్నిటినీ ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు మంత్రి లోకేష్ ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ మేరకు నెరవేర్చాల్సిన హామీలపై ఇప్పటికే ఆయాశాఖల మంత్రులతో చర్చిస్తున్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం కారణంగా కొంచెం సమయం పట్టినా యువగళంలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చి తీరుతామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఈ విషయంలో ఎవరికీ ఎటువంటి అనుమానాలు అవసరం లేదని లోకేష్ స్పష్టం చేశారు.

# యువగళం హామీ నిలబెట్టుకున్న మంత్రి లోకేష్

## రేపు బంగారుపాళ్యంలో డయాలసిస్ కేంద్రం ప్రారంభించనున్న మంత్రి

అమరావతి(చైతన్యరథం): గతంలో యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన కిడ్నీ డయాలసిస్ యూనిట్‌ను శుక్రవారం ప్రారంభించనున్నారు. ఇందుకోసం ఆయన గురువారం సాయంత్రం విజయవాడ నుండి విమానంలో బయలుదేరి 6.50 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని, అక్కడి నుండి రోడ్డు మార్గంలో రాత్రి 8.20 గంటలకు బంగారుపాళ్యం చేరుకుని రాత్రికి అక్కడే బస చేస్తారు.

20వ తేదీ శుక్రవారం ఉదయం 10-11 గంటల మధ్య బంగారుపాళ్యం ప్రభుత్వాసుపత్రిలో కిడ్నీ డయాలసిస్ యూనిట్ ప్రారంభిస్తారు. 11.30 నుండి మధ్యాహ్నం 1.30 వరకు బంగారుపాళ్యంలో ప్రజావేదిక కార్యక్రమానికి హాజరై ప్రజల నుండి వినతులు స్వీకరిస్తారు. బంగారుపాళ్యం నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకు రేణిగుంట ఎయిర్‌పోర్టుకు చేరుకుని విమానంలో సాయంత్రం 5.30 గంటలకు ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

మంత్రి నారా లోకేష్ గత ఏడాది చిత్తూరు జిల్లా కుప్పం నుంచి యువగళం పాదయాత్ర ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పాదయాత్ర పూర్తయిన ప్రతి 100 కిలోమీటర్ల వద్ద ఒక శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మొదటి 100 కిమీ మైలురాయిని చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో పూర్తి చేసుకున్నారు. దాంతో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో గ్రామంలో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని లోకేష్ హామీ ఇచ్చి ఆ మేరకు శిలాఫలకం లో పొందుపరిచారు. ఆ హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే బంగారుపాళ్యంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని సిద్ధం చేసి మంత్రి లోకేష్ శుక్రవారం ప్రారంభిస్తున్నారు.

చైతన్యరథం

# ముందుంది.. ముసళ్ల పండుగ!

ముందుంది ముసళ్ల పండుగ. కాదంబరి జెత్వానీ కేసులో సీనియర్ ఐపీఎస్‌ల సస్పెన్షన్లపై.. వైసీపీ విషపుత్రిక రాస్తోన్న కథనాలు మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేవిగా కనిపిస్తున్నాయి. జెత్వానీకి జరిగిన అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా దర్యాప్తు సాగిస్తుంటే.. గుట్టు బయటపడుతుందన్న ఆందోళన తాడేపల్లి ప్యాలెస్‌లో ఎక్కువవుతోంది. బాధితురాలు జెత్వానీపై వ్యక్తిత్వ హననానికి పాల్పడి.. విలువలేని వ్యక్తిగా సమాజం ముందు నిలబెట్టేందుకు సాక్షి రాస్తోన్న కథనాలే.. రాష్ట్ర మహిళలు సంఘటితమవ్వడానికి కారణంగా కనిపిస్తోంది. ఇప్పటికే సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ పరివారాన్ని విసిరికొట్టిన మహిళలు.. ఇప్పుడు మరోసారి కనిపించని యుద్ధం సలిపేందుకు సన్నద్ధమవుతున్నారు.

- జెత్వానీ కేసులో హద్దులుమీరిన విషపుత్రిక కథనాలు
- వ్యక్తిత్వ హననంపై నిప్పులు చెరుగుతున్న మహిళలు
- తెరవెనుక సూత్రధారుల నిగ్గుతేల్చే తరుణం..
- కేసు గుట్టు బయటికొస్తుండటంతో.. వైసీపీలో వణుకు



ముసుగు బయట కపట ప్రేమ ప్రదర్శిస్తూనే.. ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని మంటగలపడానికి మాజీ సీఎం జగన్‌రెడ్డి ఏమాత్రం ఆలోచించడు అనడానికి –అతని ఐదేళ్ల పాలనలో ఉదంతాలు కోకొల్లలు. వాటికి మసిపూసి మారేడుకాయ చేసి.. జగన్ స్వార్థ రాజకీయ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత ఆయన భార్య భారతీరెడ్డి నడిపే సాక్షి విష పుత్రికది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ముంబయి నటి, డాక్టర్ కాదంబరి జత్వానీ కేసే అందుకు తాజా ఉదాహరణ. ఈ కేసు వెనుక కర్త, కర్మ, క్రియ జగన్‌రెడ్డేనన్నది రాష్ట్ర ప్రజలకు ఐదేళ్ల విధ్వంస పాలనా అనుభవాల నుంచి గ్రహించిన జ్ఞానం. జగన్ దౌర్భాగ్య పాలనపై విసుగెత్తిన ఏపీ ప్రజలు.. ఓటుతో గట్టిగానే బుద్ధిచెప్పారు. 151 సీట్ల నుండి 11 సీట్లకు పరిమితం చేయడమే కాదు, ప్రతిపక్ష హోదాకూ దూరంచేసి దుర్మార్గ పాలకుడిని పాతాళానికి తొక్కారు. అందులో మహిళలదే కీలక పాత్ర. ఎన్నికల ఓటమి పరాభవం, అక్కసుతో రగిలిపోతున్న జగన్.. ఇప్పుడు మహిళలపై బహిరంగంగానే కక్ష ప్రదర్శిస్తున్నాడనడానికి –సాక్షి కథనాలే సాక్షి! పొరుగు రాష్ట్రానికి చెందిన ఆడబిడ్డ కాదంబరి జత్వానీ జీవితం –జగన్మోహన్‌రెడ్డి ధన దాహానికి, వికృత చేష్టలకు, అధికార దుర్వినియోగానికి బలైంది. జగన్ హయాంలో రహస్యంగా సాగిన వ్యవహారం.. ఎన్డీయే సర్కారు గద్దెనెక్కగానే బయటకు పొక్కింది. ముఖ్యంగా జగన్ పాలనలో డీజీపీస్థాయి అధికారికే తెలియకుండా జత్వానీ అరెస్టు, వేధింపులు, బెదిరింపుల పర్వం సాగిందంటే.. వైసీపీ ప్రభుత్వంలో.. అనుకూల 'వైపీఎస్'లు కిరాయి గూండాల్లా ప్రవర్తించారా? అన్న సందేహాలు తలెత్తకమానవు. అందుకు డీజీ ర్యాంకులోవున్న పి సీతారామాంజనేయులు, ఐజీ ర్యాంకులోవున్న కాంతిరాణా తాతా, డీఐజీ ర్యాంకులోవున్న విశాల్ గున్నిని ఉదహరించాలి. విలన్‌ను నమ్మి విపరీత ప్రవర్తనకు దిగినందుకు ముగ్గురు ఐపీఎస్‌లు ఒకేసారి సస్పెండవ్వడం సంచలనమే. దేశవ్యాప్త ఐపీఎస్‌లకు ఇదొక కేస్ స్టడీ కూడా. దుష్ట రక్షక భటులపై జగన్‌రెడ్డి ప్రేమ చూపించడం.. వాళ్లను వెనకేసుకు రావడం ఆశ్చర్యపర్చే విషయమేం కాదు. తన గుట్టు బయటకు పొక్కకుండా ఉండాలంటే.. విధి నిర్వహణా ఔచిత్యాన్ని విస్మరించి.. విపరీత భక్తి చూపించిన అధికారులను రక్షించుకోక తప్పదు. అందుకు –బాధితురాలిపై వ్యక్తిత్వహననానికీ, పదేపదే మానసిక అత్యాచారం జరిపేందుకూ సిద్ధపడుతోంది జగన్ విషపుత్రిక సాక్షి. రాష్ట్ర మహిళలు గ్రహించాల్సిన విషయం ఇదే.

## దుష్ట ఐపీఎస్‌లకు కొమ్ముగాస్తున్న సాక్షి..

యావత్ మహిళా లోకం ఉలిక్కిపడేలా ఫాల్స్ కేసులో అనుచితంగా ప్రవర్తించిన ఐపీఎస్‌లను కాపాడేందుకు జగన్ విషపుత్రిక సాక్షి.. ఎంతకైనా తెగిస్తుంది అనడానికి నిత్యం పతాక శీర్షికన కనిపిస్తోన్న జెత్వానీ వ్యక్తిత్వహనన కథనాలే! వైసీపీ చీఫ్ ఆదేశాల మేరకు పరివార ముఠా డిజైన్ చేసిన కేసు అడ్డం తిరిగిన దగ్గర్నుంచీ –జగన్‌రెడ్డి, భారతీరెడ్డిలో కంగారు మొదలైంది. పతాక శీర్షికల్లో పదేపదే అబద్ధాలు అచ్చేసి.. ప్రజలను కన్ఫ్యూజ్ చేసి.. ప్రభుత్వంపు బురద చల్లేందుకే.. అనుచిత ప్రవర్తనకు పాల్పడిన అధికారులకు అండగా నిలబడ్డారని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సాక్షి విషపత్రిక తెరిస్తే.. మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే తప్పుడు రాతలే కనిపిస్తున్నాయి. వలపుల వల, మోసగత్తె, క్విడ్ ప్రో కో అంటూ జెత్వానీ వ్యక్తిత్వాన్ని తక్కువచేసే భాషలో గత పది రోజులుగా దుర్మార్గపు రాతలు రాయడం సిగ్గుచేటు. మానవహక్కులకు భంగం కలిగిస్తూ.. జెత్వానీ, ఆమె తల్లిదండ్రులకు 40రోజులపాటు నరకం చూపిన పోలీసు పాపులను వెనకేసుకు రావడంలోని ఆంతర్యమదే.

## సస్పెన్షన్లపైనా బురద రాజకీయమే

అధికారంతో ఐదేళ్లపాటు విర్రవీగిన జగన్‌రెడ్డి.. లెవన్‌రెడ్డిగా మిగిలేసరికి –నిరాశ, నిస్పృహ, అసహనం, కోపం, కక్ష, కుట్రపూరిత ఆలోచనలతో 'మెంటల్ బ్యాలెన్స్' తప్పారన్న చర్చ ఇప్పటికే ప్రజా సమయంలో మొదలైంది. ప్రభుత్వ పాలనా విధానాలపై నిర్మాణాత్మక విమర్శలు సంధించాల్సిన జగన్.. ప్రజా ప్రభుత్వంపైన, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై బురదజల్లడమే పనిగా పెట్టుకోవడమే అందుకు నిదర్శనం. పైగా, తనను ప్రజలు అధికారంనుంచి కసిగా దింపేశారన్న విషయాన్ని విస్మరించి.. 'జగన్ అధికారంలో ఉండుంటే.. వైసీపీ ప్రభుత్వం ఉండుంటే' అంటూ బఫూన్ వ్యాఖ్యలు చేయడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. వరదల సమయంలోనూ వెకిలి రాజకీయాలతో కాలక్షేపం చేశాడు తప్ప, అన్నార్తులకు ఆహార పొట్లం అందించలేని జగన్.. అదేపనిగా బురద రాజకీయాన్ని ప్రదర్శించడాన్నీ ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. సుద్దపూస కబుర్లు చెబుతూనే.. పొరుగు రాష్ట్రం ఆడబిడ్డపట్ల దుర్మార్గంగా వ్యవహరించిన ఐపీఎస్‌లపై చర్యలు తీసుకున్న ప్రభుత్వంపై తప్పుడు రాతలు రాయడం జగన్ పైశాచిక రాజకీయానికి పరాకాష్ట. 'నాకు న్యాయం చేయండి' అంటూ ఓ ఆడబిడ్డ రోడ్డున నిలబడి రోధిస్తుంటే... ఆ రోధన జగన్‌రెడ్డికి, అతని పాపాలకు ముసుగేస్తున్న పరివారపు సాక్షిగా చిన్నదిగా కనిపించడం సిగ్గుచేటు. జెత్వానీని ఈ పరిస్థితికి తెచ్చిన పోలీస్ సీక్రెట్ ఆపరేషన్ వెనుక అసలు కథ బయటకు వస్తుందన్న భయంతో జగన్‌రెడ్డి వణుకుతున్నాడు. అందుకే ఈ ఘటనపై బురద రాజకీయానికి తెరలేపాడు.

## అక్కచెల్లెమ్మలంటే.. జగన్‌కు పరిహాసం

జగన్మోహన్‌రెడ్డికి అక్కచెల్లెమ్మలనే పదమే పరిహాసం. జగన్‌రెడ్డి మహిళా ద్రోహి అనడానికి గత ఐదేళ్ల వైసీపీ విధ్వంస పాలనా చరిత్రలో లెక్కలేనన్ని ఉదంతాలు. ముఖ్యంగా సొంత తల్లీచెల్లినే మెడపట్టి బయటకు గెంటేసిన జగన్‌కు.. ఆడబిడ్డలంటే ఎంత చిన్నచూపో అర్థం పడుతుంది. వివేకా కుమార్తె సునీతారెడ్డిపై వైసీపీ పేటీఎం కుక్కలతో సోషల్ మీడియాలో అడ్డగోలుగా ప్రచారం చేయించిన నీచచరిత్ర జగన్‌ది. ఇలాంటి స్వభావమున్న వ్యక్తి మహిళలను అక్కచెల్లెమ్మలు అని సంబోధించడం ఎన్నికల స్టంట్‌లో భాగమే. ఆర్థిక స్వలాభం కోసం.. జెత్వానీ జీవితాన్ని పణంపెట్టడమే కాదు, అమానవీయంగా స్టేట్ స్పాన్సర్డ్ కిడ్నాప్‌నకు పాల్పడ్డాడన్నది కేసు పూర్వాపరాలు తేటతెల్లం చేస్తోన్న అంశం.

## ఐదేళ్ల పాలనలో ఆడబిడ్డల ఆక్రందనలెన్నో..

జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో.. రాష్ట్ర మహిళలు లెక్కకు మిక్కిలి (2,04,414 నేరాలు) కేసులు ఎదుర్కొన్నారన్నది అధికారిక గణాంకాలు చెప్తోన్న మాట. జెత్వానీ అరెస్టు మాదిరి వ్యవస్థలను మేనేజ్ చేసి కప్పిపెట్టిన దుర్మార్గాలు, అన్యాయాలు ఎన్నో చెప్పతరం కాదు. జగన్‌రెడ్డి ఐదేళ్లపాలనలో మహిళా సంక్షేమం, రక్షణను పూర్తిగా గాలికొదిలేశారనడానికి ఈ గణాంకాలే నిదర్శనం.

| ఘటన | సంఖ్య |
|---|---|
| మహిళలపై వివిధ నేరాలు | 78,090 |
| కేసు నమోదు కాని ఘటనలు | 36,664 |
| మహిళల మిస్సింగ్ కేసులు | 22,278 |
| గృహహింస | 15,065 |
| మహిళలపై దాడులు | 14,438 |
| చిన్నారుల మిస్సింగ్ | 7,918 |
| చిన్నారులపై నేరాలు | 7,841 |
| ఆత్మగౌరవానికి భంగం | 6,604 |
| సైబర్ నేరాలు | 5,660 |
| వాలంటీర్ల వేధింపులు | 4,320 |
| అత్యాచారాలు | 4,034 |
| హత్యలు | 991 |
| స్థానిక సంస్థల ఎన్నికల్లో వేధింపులు | 442 |
| సామూహిక అత్యాచారాలు | 60 |
| యాసిడ్ దాడులు | 09 |
| మొత్తం | 2,04,414 |

గన్నుకంటే ముందొస్తానని ప్రగల్భాలు పలికిన జగన్‌రెడ్డి.. ఐదేళ్ల కాలంలో అధికారికంగా 2,04,414 ఘటనల్లో అన్యాయం జరిగిన మహిళలకు అందుబాటులోకి వెళ్లలేదు. ఇక సాక్షి పత్రికలో కప్పిపెట్టిన ఘటనలను చెప్పనే అక్కర్లేదు. ఇలాంటి పరిస్థితుల్లో మహిళలు జగన్ పాలనలో ఎలాంటి ఆదరణకూ నోచుకోలేదని చెప్పొచ్చు. జగన్‌రెడ్డి మహిళా ద్రోహి అని పలు సందర్భాల్లో రుజువైంది కనుకే.. సార్వత్రిక ఎన్నికల్లో మహిళలు వైసీపీని ఈడ్చికొట్టారు.

తాజాగా జెత్వానీ కేసు విషయంలో జగన్‌రెడ్డి నిజస్వరూపం బట్టబయలైంది. మహిళల ఆత్మగౌరవంపై సాక్షి చేస్తున్న విష ప్రచార దాడిని 'క్విట్ జగన్ –సేవ్ ఆంధ్రప్రదేశ్' నినాదంతో తిప్పికొట్టడానికి మహిళలు సన్నద్ధమవుతున్నారు. ఏపీ రాజకీయాల నుండి జగన్‌ను శాశ్వతంగా తరిమికొట్టకపోతే.. రాష్ట్రానికే ముప్పు తప్పదని భావిస్తున్నారు. తప్పుడు విధానాల జగన్‌కు మరోసారి మాడు పగలడం ఖాయం.

- మునీంద్ర కొడాలి,
పొలిటికల్ అనలిస్ట్

### పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు
## సమన్వయ, పర్యవేక్షణ కమిటీలు

అమరావతి(చైతన్యరథం): త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు టీడీపీ తరఫున సమన్వయ, పర్యవేక్షణ కమిటీలను నియమించారు. తూర్పుగోదావరి జిల్లాకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని, పశ్చిమగోదావరి జిల్లాకు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిని, కృష్ణా, గుంటూరు జిల్లాలకు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌ని బాధ్యులుగా నియమించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ తెలిపారు.

## ఏలేరుకు భూమిలిచ్చిన రైతులకూ నష్టపరిహారం

- జగన్ ప్రభుత్వంలో వారికి డబ్బు ఇవ్వలేదు
- ఫలితంగా వారు సాగుచేసుకుంటూ నష్టపోయారు
- అధికారులు వారికి కూడా న్యాయం చేయాలి
- పిఠాపురం టీడీపీ ఇన్‌చార్జి వర్మ ఆదేశం



పిఠాపురం(చైతన్యరథం): ఏలేరు వరదల్లో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం రాయ కుంటే గ్రామ సచివాలయంలో అగ్రికల్చర్ అసిస్టెంట్‌కు తెలియజేయా లని, లేని పక్షంలో తమ పార్టీ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే, పిఠాపురం టీడీపీ ఇన్‌చార్జి వర్మ రైతులకు సూచించారు. అదేవిధంగా దెబ్బతిన్న ఇళ్లు, పూర్తిగా మునిగిన ఇళ్లు, ఎక్కడైనా గేదెలు చనిపోయి నష్టపోతే అక్కడి సచివాలయం లేదా తహసీల్దారుకు ఫోన్ చేసి చెప్పడం, ఏమైనా రాయకపోయి ఉన్నా సరే ఆ వివరాలు కూడా తెలియజేయాల్సిన అవస రం ఉందని వివరించారు. కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలన్న ఒక్క ఆలోచనతో పనిచేస్తుందన్నారు. ఏలేరు ఆధునీకీకరణ కోసం తీసుకున్న భూమి ఏదైతే ఉందో వాటికి సంబంధించి కూడా నష్టపరిహారం రాయాల్సిన అవసరం ఉందని సూచించారు. వైసీపీ ప్రభుత్వంలో డబ్బులు ఇవ్వకపోవడం వల్ల వారి భూములు సాగు చేసుకుంటున్నారని, కానీ రెవెన్యూ రికార్డులో దాన్ని ప్రభుత్వ భూమిగా నమోదు చేయడం వల్ల నష్టపరిహారం రాయు టం లేదని తమ దృష్టికి వచ్చినట్టు చెప్పారు. దీనిమీద తహసీల్దారు, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నట్టు వివరించారు. ముఖ్యంగా జమునపల్లి, గోకవాడ, రాపర్తి గ్రామాల్లో ఇటువంటి ఘటన లు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. వారికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటా మని చెప్పారు.

## ఇంటికి రూ.25 వేలు సాయం అభినందనీయం

- వరద బాధితులు చంద్రబాబుకు రుణపడి ఉన్నారు
- జగన్‌రెడ్డి రాజకీయం చేయడం దుర్మార్గం
- ఆయన రూ.కోటి ఎవరికి ఇచ్చారో చెప్పాలి
- సీఎంవో కేంద్రంగానే జెత్వానీపై వేధింపులు
- పీఎస్ఆర్‌ను కస్టడీలోకి తీసుకుని విచారించాలి
- టీడీపీ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి బుద్దా వెంకన్న



విజయవాడ(చైతన్యరథం): విపత్తు సమయంలో బాధితులకు సహాయక చర్యలు చేపట్టిన చంద్రబాబు పనితీరు ఆదర్శనీయమని పార్టీ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెం కన్న కొనియాడారు. బుద్దా వెంకన్న కార్యాలయంలో బుధవారం చంద్రబాబు చిత్రపటానికి పూలాభిషేకం చేశారు. మా బాబు బంగారం అంటూ కార్యకర్తలు, వరద బాధితులు నినా దాలు చేశారు. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ విపత్తు సమయంలో బాధి తులకు సహాయక చర్యలు చేపట్టిన చంద్రబాబు పనితీరు ఆదర్శనీయమని కొనియాడారు. వరద బాధితులకు రూ.25 వేలు సాయం ప్రకటించడం ఎక్కడా లేదన్నారు. నిద్రాహారాలు మాని వరద బాధితులు కోలుకునేంత వరకు పనిచేసిన సీఎం చంద్రబాబుకు విజయవాడ నగర, రాష్ట్ర ప్రజలు రుణపడి ఉన్నారని, దీనిని కూడా జగన్ రెడ్డి రాజకీయం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. కోటి రూపాయలు జగన్ ఎవరికి ఇచ్చాడో చెప్పాలని ప్రశ్నిం చారు.

### సీఎంవో కేంద్రంగానే జెత్వానీపై వేధింపులు

సీఎంవో కేంద్రంగానే ముగ్గురు ఐపీఎస్ అధికారులు ముంబై నటిని చిత్రహింసలు పెట్టా రని విశాల్ గున్నీ స్టేట్‌మెంట్‌ను బట్టి తెలుస్తుంది. జగన్ ఆదేశాలను పీఎస్ఆర్ ఆంజనే యులు అమలు చేశారు. అతని ద్వారా రాణా, విశాల్ గున్నీ దుర్మార్గంగా వ్యవహరించారు. గతంలో కూడా పి.ఎస్.ఆర్.ఆంజనేయులు అనేక మందిని ఇబ్బందులు పెట్టాడు. డీసీపీ రమణమూర్తి పాత్ర కూడా ఉన్నట్లు తేలింది. గున్నీ రిపోర్ట్ ఆధారంగా ఆంజనేయులును అరెస్టు చేసి పోలీసు కస్టడీలోకి తీసుకోవాలి. అతన్ని విచారిస్తే అనేక వాస్తవాలు బయటకు వస్తాయి. సీఎంవోలో జగన్ పాత్ర కూడా వెలుగులోకి వస్తుంది. తప్పు చేసిన వారు ఎవరైనా కఠినంగా శిక్షించాలి. పోలీసు అధికారుల సంఘం కూడా స్పందించాలి. ఆనాడు జగన్ చెప్పినట్లు మాట్లాడిన అధికారులు, పోలీసుల నిర్వాకంపై మాట్లాడరా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు, నారా లోకేష్‌లను అనేక సార్లు అడ్డుకున్నారు. కక్షపూ రితంగా చేసిన ఆనాటి అధికారులు పాత్రపై విచారణ చేయించాలని కోరారు.

### టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.50 వేల సాయం

ఇటీవల వరద ముంపు ప్రాంతాల్లో వరద సహాయక చర్యలు చేపడుతూ గుండెపోటుకు గురై టీడీపీ సీనియర్ కార్యకర్త కిల్లాని దుర్గారావు మృతిచెందిన విషయం తెలిసిందే. ఆయన మృతికి చింతిస్తూ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గ టీఎన్‌టీయూసీ గౌరవాధ్యక్షుడు కాండ్రేగుల రవీంద్ర చేతులమీదుగా దుర్గారావు కుటుంబసభ్యులకు రూ.50 వేల ఆర్థిక సహాయం అంద జేశారు. ఈ కార్యక్ర మంలో 44వ డివిజన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాసరావు, కామ దేవరాజ్, పునుగుపాటి చిన్న సుబ్బయ్య, పత్తి నాగేశ్వరరావు, రేగళ్ల లక్ష్మణరావు, పల్లంటి గంగాధర్, గంగాధర్‌రెడ్డి, బడుగు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# జీడబ్ల్యూటీసీఎస్ స్వర్ణోత్సవాలకు సర్వం సిద్ధం

**ఉత్సవాలకు సంబంధించిన సన్నాహక కార్యక్రమాలు చేపట్టిన ఎన్ఆర్ఐలు**

**ఉత్సాహంగా సాగిన ఆటపాటలు, క్రీడలు**

అమెరికా/అమరావతి (చైతన్యరథం): సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్రీడలను కూడా ప్రోత్సహిస్తామని జీడబ్ల్యూటీసీఎస్ అధ్యక్షులు కృష్ణ లాం తెలిపారు. జీడబ్ల్యూటీసీఎస్ స్వర్ణోత్సవాల్లో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, హోంమంత్రి వంగలపూడి అనిత, శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు. వీరితో పాటు సినీహీరో శర్వానంద్, హీరోయిన్ అంజలి, సంగీత దర్శకుడు మణిశర్మ, సందీప్ రెడ్డి వంగ, ఆలీ, సత్యవాణి జొన్నవిత్తుల, గుమ్మడి గోపాలకృష్ణ తదితరులు పాల్గొననున్నారు. బృహత్తర వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం(జీడబ్ల్యూటీసీఎస్) ఆధ్వర్యంలో క్రికెట్, బ్యాడ్మింటన్ పోటీలతో పాటు వందలాది టెస్లా కార్లతో నిర్వహించిన డ్యాన్స్ షో ప్రతిఒక్కరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జీడబ్ల్యూటీసీఎస్ అధ్యక్షులు కృష్ణ లాం మాట్లాడుతూ.. భాష, కళ, సంస్కృతిని ప్రతిబింబించే సమున్నత వేదికగా జీడబ్ల్యూటీసీఎస్ స్వర్ణోత్సవాలు జరుగనున్నాయి. ప్రవాసాంధ్రులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని



పిలుపునిచ్చారు. మరో పది రోజుల్లో జీడబ్ల్యూటీసీఎస్ స్వర్ణోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో వందలాది మంది యువ క్రీడాకారులతో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో 20 జట్లు తలపడ్డాయి.

ఫైనల్లో యానిమల్ పార్క్ జట్టు విజయ సాధించింది. గెలిచిన వారికి ట్రోఫీ బహూకరించారు. రామ్ మైనేని మిత్ర బృందం ఈ క్రికెట్ పోటీలను సమన్వయపరిచారు. మరోవైపు నార్త్ వర్జీనియా బ్యాడ్మింటన్ క్లబ్ లో జరిగిన బ్యాడ్మింటన్ పోటీల్లో 300మందికి పైగా పాల్గొన్నారు. మిక్స్ డ్ డబుల్స్, డబుల్స్ పోటీలను నిర్వహించారు. విజేతలకు 3వేల డాలర్ల ప్రైజ్ మనీ అందజేశారు.

తెలుగుభాష వైభవాన్ని ఈ తరానికి చేరువచేసేందుకు సాంకేతికత, సంప్రదాయాన్ని కలగలిపి వందలాది టెస్లా కార్లతో జీడబ్ల్యూటీసీఎస్ నిర్వహించిన డ్యాన్స్ షో కన్నుల పండుగగా సాగింది. టెస్లా కార్ల ఉన్నత సాంకేతికతను ఉపయోగించి, సాంప్రదాయ పాటలతో డ్యాన్స్ ప్రదర్శన నిర్వహించారు.

ప్రేక్షకులకు ఇంతకు ముందెన్నడూ చూడని అనుభూతిని మిగిల్చింది. కార్యవర్గ సభ్యులు, కృష్ణ గుడిపాటి టీమ్ ఈ కార్యక్రమాన్ని సమన్వయపరిచారు.

ఈ కార్యక్రమంలో రవి అడుసుమిల్లి, సుశాంత్ మన్నె, చంద్ర మాలావతు, శ్రీనివాస్ గంగ, సతీష్ వేమన, సతీష్ చింత తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీలను చక్కగా నిర్వహించిన స్పోర్ట్స్ కమిటీ చైర్ సురేంద్ర ఓంకారం, దినకర చౌప్ప, రాజేష్ కాసరనేని, భాను ఇమ్మడి, శ్రీకాంత్ తుమ్మలను అధ్యక్షులు కృష్ణ లాం అభినందించారు.



# అన్ని నియోజకవర్గాల్లో అన్న క్యాంటీన్లు

## - స్పీకర్ అయ్యన్నపాత్రుడు




నర్సీపట్నం(చైతన్యరథం): గతంలో చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన అన్న క్యాంటీన్లను జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిలిపివేసిందని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను స్పీకర్ అయ్యన్న, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ ఈ అన్న క్యాంటీన్ నిర్వహణ బాధ్యతలు హరేరామ హరికృష్ణ సంస్థ చేపట్టినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో అన్న క్యాంటీన్లు నిలిపివేయడంతో అన్నపూర్ణ అక్షయపాత్ర ఆధ్వర్యంలో చింతకాయల పద్మావతి స్వంత నిధులతోనే రెండు రూపాయలకే భోజనం పెడుతూ అన్న క్యాంటీన్ నిర్వహించారన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో పేదవారి కోసం అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ క్యాంటీన్లు పేదవారి కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారన్నారు. ప్రతి రోజు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందిస్తున్నామని తెలిపారు. అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సతీమణి పద్మావతి, కోడలు దివ్యరాజేష్, జిల్లా కలెక్టర్లతో కలిసి అన్న క్యాంటీన్‌లో భోజనం చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోదపాటి సుబ్బలక్ష్మి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి సూర్యచంద్ర, జెడ్పీటీసీ రమణమ్మ ఆర్డీవో జయరామ్, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉద్యోగం పేరుతో టోకరా..

## రూ.25 లక్షలు కాజేసి లండన్ తీసుకెళ్లి వదిలేశారు

- న్యాయం చేయాలంటూ టీడీపీ నేతలకు బాధితురాలి వినతి
- బిల్లులు రాక, అప్పులు చెల్లించలేక ఆత్మహత్యలు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో గ్రీవెన్స్‌కు వినతుల వెల్లువ
- అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యేలు ఆనంద్ బాబు, నజీర్ అహ్మద్





అమరావతి(చైతన్యరథం): తన అల్లుడికి లండన్‌లో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి తమ వద్ద రూ. 25 లక్షలు తీసుకుని మోసం చేశారని, తన అల్లుడిని లండన్ తీసుకెళ్లి ఉద్యోగం ఇప్పించకుండా అక్కడ వదిలేయడంతో 18 నెలల పాటు నానా ఇబ్బందులు పడి రావాల్సి వచ్చిందని టీడీపీ నేతలకు గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం అమినాబాద్ గ్రామానికి చెందిన బత్తుల గాయత్రీ దేవి మొర పెట్టుకున్నారు. ఈ మోసం తెలిసి తన అల్లుడి తండ్రి గుండెపోటుతో మరణించారని, ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన మాజేటి అశోక్‌పై క్రిమినల్ కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని, తమకు న్యాయం చేసి డబ్బులు ఇప్పించాలని గాయత్రీ దేవి విన్నవించుకున్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన గ్రీవెన్స్‌లో పార్టీ నేతలను కలిసి అర్జీ ఇచ్చారు. బాధితురాలి ఫిర్యాదుపై స్పందించిన మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు వెంటనే డీఎస్పీకి ఫోన్ చేసి సమస్యను తెలిపి పరిష్కరించాలని కోరారు. ఉద్యోగాలపేరుతో మోసాలకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ పాల్గొని అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు.

వినుకొండ నియోజకవర్గంలో 2014-2019 మధ్య జాతీయ ఉపాధి హామీ పథకం గ్రాంటు కింద సిమెంట్ రోడ్ల పనులు చేశామని, ఆ బిల్లులు నేటికి రాలేదని వినుకొండ నుండి వచ్చిన బాధితులు గంగినేని చంద్రశేఖర్, ముంద్రు సుబ్బారావు గ్రీవెన్స్ లో నేతలకు విన్నవించుకున్నారు. బిల్లులు రాక అప్పులు కట్టలేక ఈపురుపాలెం మండలంలో ఒక వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకున్న పరిస్థితి కూడా ఉందని, దయ చేసి తమకు రావాల్సిన బిల్లుల బకాయిలు రూ. 36.50 కోట్లను వెంటనే విడుదల చేయాలని నేతలకు వినతి పత్రం ఇచ్చి అభ్యర్థించారు. బిల్లులు రాకపోవడంతో పిల్లల్ని బడులకు కూడా పంపలేని పరిస్థితి వచ్చిందని వాపోయారు.

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ న్యూ రాజీవ్ నగర్ 63వ డివిజన్ కు చెందిన పొదిలి తిరుపతయ్య విజ్ఞప్తి చేస్తూ.. మొన్నటి వరదల్లో ఇల్లు మొత్తం మునిగిపోయి కట్టుబట్టలతో మిగిలామని.. రూ. 2 లక్షల రూపాయాలు నష్టం జరిగిందని పరిహారం ఇప్పించి ఆదుకోవాలని వేదుకున్నాడు

కృష్ణా జిల్లా కానూరుకు చెందిన కొక్కిలిగడ్డ ఏసోబు విజ్ఞప్తి చేస్తూ.. తనకు పుట్టుకతోనే పోలియో ఉందని.. తనకు చెప్పుల షాపు పెట్టుకోవడానికి సబ్సిడీ లోన్ ఇప్పించాలని అభ్యర్థించాడు.

తాము 1985 లో కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్న భూములను చుక్కల భూములగా మార్చడంతో ఇబ్బంది పడుతున్నామని.. ఈ విషయాన్ని తహశీల్దార్ వద్దకు తీసుకెళ్తే పట్టించుకోవడంలేదని నెల్లూరు జిల్లా కావలి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పాటిబండ్ల శ్రీనివాసులు వాపోయారు. ఊరిలో చాలా మందికి ఇలాంటి భూములను చుక్కల భూమలనుండి తీసి రెగ్యులర్ చేశారని.. వైసీపీ నేతలు తహశీల్దార్‌కు చెప్పడంతోనే తమ భూమిని రెగ్యులర్ చేయడంలేదని తమకు న్యాయం చేసి ఆదుకోవాలని కోరారు.

నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం కొత్తపల్లి గ్రామానికి చెందిన గుర్రం రాజశేఖర్ విజ్ఞప్తి చేస్తూ.. గత ప్రభుత్వం చేపట్టిన రీసర్వేలో తమ భూములను 22 -ఏ లోకి మార్చారని.. దాన్ని తొలగించి తమకు ఫ్రీహోల్డ్ చేయాలని గ్రీవెన్స్ లో నేతలను కలిసి విజ్ఞప్తి చేశారు.

కర్నూలు జిల్లా ఆదోని మండలం గణేకల్లు గ్రామానికి చెందిన బి. పెద్ద విరూపాక్షి విజ్ఞప్తి చేస్తూ.. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు హౌసింగ్ బోర్డు తరపున ఇళ్లు కట్టుకుంటే గత వైసీపీ ప్రభుత్వంలో వారికి బిల్లులు రాకుండా అడ్డుకున్నారని, బిల్లులు రాకపోవడంతో 54 మంది కార్యకర్తలు అప్పుల పాలయ్యారని, వారికి బిల్లులు మంజూరు చేసి ఆదుకోవాలని వేదుకున్నారు.

అధికారుల అండతో తన భూమిని ఆక్రమించుకుని, అక్రమంగా తన భూమిలో మట్టిని తోడి పొలాన్ని చెరువును చేశారంటూ.. గుంటూరు జిల్లా పెద్దకాకాని మండలం నంబూరు గ్రామానికి చెందిన విజయ భాస్కరరావు గ్రీవెన్స్‌లో విన్నవించుకున్నారు. తన భూమిని ఆక్రమించి మట్టిని తోడేసిన భూ కబ్జాదారులు, వారికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని వేదుకున్నారు.



కడపకు చెందిన పి. రమాదేవి విజ్ఞప్తి చేస్తూ.. రాజీవ్ గృహకల్పలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కట్టిన డ్రైన్ లు నిండిపోయి మురుగు ఎటూ పోవడంలేదని, గత ఐదేళ్లుగా ఆ డ్రైన్ల ను ఎవరూ పట్టించకోకపోవడంతో పాములు, తేళ్లు బయటకు వస్తున్నాయని, వాటి కాటుకు గురై పిల్లలు పెద్దలు ఆసుపత్రుల పాలు కావాల్సి వస్తోందని దయచేసి సమస్యను పరిష్కరించాలని వేదుకున్నారు.

గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం నవులూరులో తమ ఇల్లు కబ్జా చేశారని, కబ్జా దారుడి నుండి తమ ఇంటిని విడిపించాలని సరోజిని అనే మహిళ గ్రీవెన్స్ లో వేదుకున్నారు

ఈ అర్జీలతో పాటు పలువురు నిరుద్యోగులు ఉద్యోగాలకోసం అర్జీలు అందించగా.. సీఎంఆర్‌ఎఫ్ అందించి ఆదుకోవాలని మరికొందరు వేదుకున్నారు. నామినేటెడ్ పదవుల కోసం పలువురు నేతలు అర్జీలు ఇచ్చారు.

చైతన్యరథం

# నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి పూర్వవైభవం నా ధ్యేయం

## - స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఉద్ఘాటన





నర్సీపట్నం(చైతన్యరథం): అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి పూర్వవైభవం తీసుకురావటం తన ధ్యేయమని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ఆధ్వర్యంలో నర్సీపట్నంలోని ఏరియా ఆస్పత్రిలో బుధవారం జరిగిన సమీక్షా సమావేశంలో అయ్యన్న పాత్రుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏరియా ఆస్పత్రి తన మానస పుత్రిక అన్నారు. దీన్ని చెడగొట్టేందుకు ప్రయత్నం చేస్తే సహించేది లేదంటూ భావోద్వేగంతో మాట్లాడారు. ఆస్పత్రిలో రోగులకు సేవ చేయడం వైద్యులకు దేవుడిచ్చిన వరమని, దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం గతంలో తన హయాంలో చేపట్టిన ప్రాజెక్టుల గురించి వివరించారు. లిఫ్ట్, మొబైల్ బ్లడ్‌బ్యాంక్, ఆర్థోపెడిక్ ఎక్స్-రే, డయాలసిస్ యూనిట్, తదితర సౌకర్యాలు కల్పించామన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో పాలకులు ఈ ఆస్పత్రిని పట్టించుకోలేదన్నారు. ఇక్కడ సౌకర్యాలు లేకపోవడంతో పెద్ద సంఖ్యలో గర్భిణులను ప్రైవేట్ ఆసుపత్రులకు పంపించే దుస్థితి నెలకొందన్నారు. 2018లో ఈ ఆసుపత్రిలో నెలకు 500 ప్రసవాలు జరిగేవి, ఇప్పుడు ఎన్ని జరుగుతున్నాయని ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ నీలవేణిని స్పీకర్ ప్రశ్నించారు. కొత్త ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేసి మూడు నెలలైనా ఇప్పటికీ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వేయకపోవడంపై కూడా ప్రశ్నించారు. ఇక్కడికి వచ్చిన రోగులను ప్రైవేటు ఆస్పత్రులకు పంపించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. మొబైల్ బ్లడ్‌బ్యాంక్ ద్వారా గత ఐదు సంవత్సరాల కాలంలో ఎన్ని యూనిట్ల రక్తం సేకరించారో తెలియజేయాలన్నారు. ఆస్పత్రి సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. సేవల నిర్వహణలో లోపాలపై శ్రద్ధ వహించాలని, ప్రైవేటు అంబులెన్స్‌లకు ప్రత్యేక ధర నిర్ణయించాలని సూచించారు. ఆయుష్ హాస్పిటల్ పూర్తయి ఐదు సంవత్సరాలు అవుతున్నా ఎందుకు నిరుపయోగంగా ఉంచారని ప్రశ్నించారు. హాస్పటల్‌లో శస్త్రచికిత్సలకు కావలసిన పరికరాలు, మరొక ఆరో వాటర్ ప్లాంట్ సమకూర్చుతానని స్పీకర్ హామీ ఇచ్చారు.

కలెక్టర్ విజయ్ కృష్ణన్ మాట్లాడుతూ, ఆస్పత్రికి కొత్త అంబులెన్స్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పాముకాటు కేసులను ఏ కారణం చేత ప్రైవేటు ఆస్పత్రికి పంపించారో విచారించి తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డీసీహెచ్ ఎస్ శంకర్ ప్రసాద్, ఆర్డీవో జయరాం, జనసేన ఇన్‌చార్జి సూర్యచంద్ర పాల్గొన్నారు.

# భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి పేరు హర్షణీయం

## - మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు

అమరావతి (చైతన్యరథం): భోగాపురం విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు విమానాశ్రయంగా నామకరణం చేయడం అభినందనీయమని టీడీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు అన్నారు. స్వాతంత్ర్యోద్యమ యోధుడు, త్యాగాల ముద్దుబిడ్డ, అడవితల్లి లాలించి పెంచిన అల్లూరి అందరికీ ఆదర్శనీయుడన్నారు. దేశం కోసం ఆయన త్యాగం, ఆయన సాహసం అందరికి స్ఫూర్తిదాయకం. నేటి యువత అల్లూరిని ఆదర్శంగా తీసుకోవాలి. విమానాశ్రయానికి అల్లూరి పేరు పెట్టడం వలన దేశం కోసం అమరులైన త్యాగమూర్తులకు ఎనలేని కీర్తిని అందించినట్లే. అమర వీరులకు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇది. దేశం కోసం, దేశ ప్రజలకోసం బ్రిటీష్‌వారి తూటాలకు గుండెలు ఎక్కుపెట్టి ఎదురొడ్డి నిలబడి అల్లూరి చిందించిన రక్తం, ధైర్య సాహసాలే నేటి మన స్వేచ్ఛావాయువులు. అటువంటి అల్లూరి పేరును అంతర్జాతీయ విమానాశ్రయానికి పెట్టటం ఆయన కీర్తిని ప్రపంచ వ్యాప్తం చేయడమే అవుతుందని ఒక ప్రకటనలో మంతెన పేర్కొన్నారు.

# కార్పొరేషన్ ఏర్పాటుపై హామీ నిలబెట్టుకున్నారు

## - సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు మాజీ సైనికుల కృతజ్ఞతలు




అమరావతి (చైతన్యరథం): మాజీ సైనికుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయంపై మాజీ సైనికుల సంక్షేమ సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. సంఘం ప్రతినిధులు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం మీడియాతో మట్లాడుతూ యువగళంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంపై మంత్రి నారా లోకేష్, సీఎం చంద్రబాబులకు కృతజ్ఞతలు తెలిపారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే హామీని అమలు చేయడం పట్ల లక్షా 10వేల మాజీ సైనిక కుటుంబాల తరపున కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. మాజీ సైనికులకోసం కార్పొ రేషన్ ఏర్పాటు చేయడంతో.. కూటమి నేతలు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తారని రుజువయిందన్నారు. అందులో ఎటువంటి సందేహం లేదన్నారు. జీవోనెంబర్ 57, 191లను కూడా ప్రభుత్వం అమలు చేసి తమకు మేలు చేయాలన్నారు. జీవో నెంబర్ 357 ప్రకారం ప్రభుత్వం చేపట్టే ఉద్యోగ నియామకాల్లో 2 శాతం ఉద్యోగాలను మాజీ సైనికులకు కేటాయించినా దాన్ని అమలు చేయటం లేదని.. దాన్ని కూడా అమలు చేయాలన్నారు. గత ప్రభుత్వంలో మాజీ సైనికుల సమస్యలను అసలు పట్టించుకోలేదన్నారు. మాజీ సైనికులకు హక్కుగా వస్తున్న ఉద్యోగాలను తమకు అందేలా చూడాలన్నారు. గ్రూప్ 1 గ్రూప్ 2 ల్లో 2 శాతం రిజర్వేషన్‌ను 5 శాతానికి, గ్రూప్ 3, గ్రూప్ 4 లలో 10 శాతానికి పెంచాలని వారు అభ్యర్థించారు. మాజీ సైనికులందరినీ ఓసీలుగానే పరిగణిస్తున్నారని, అన్ని కులాల వారు ఉన్నా ఓసీలుగా పరిగణించడంతో మాజీ సైనికులకు దక్కాల్సిన ఉద్యోగాలు దక్కడం లేదన్నారు.

# ఇసుక సమస్యలకు శాశ్వత పరిష్కారం

- నేడు 'ఆంధ్రప్రదేశ్ ఇసుక నిర్వహణ విధానం' నూతన పోర్టల్ ఆవిష్కరించనున్న సీఎం చంద్రబాబు
- గనుల శాఖ ముఖ్య కార్యదర్శి మీనా వెల్లడి
- అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట, అందరికీ అందుబాటులో ఇసుక
- రాష్ట్ర మంతటా ఏకీకృత రవాణా చార్జీలు
- సచివాలయాల్లో ఇసుక బుకింగ్ చేసుకునే అవకాశం

అమరావతి (చైతన్యరథం): ఉచిత ఇసుక విధానం పూర్తి స్థాయిలో గాడిలో పడనుంది. ఇసుక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ ఆంధ్రప్రదేశ్ ఇసుక నిర్వహణ విధానం (ఏపీ శాండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) నూతన పోర్టల్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం ఆవిష్కరించనున్నారు. క్షేత్ర స్థాయిలో అవసరం ఉన్న ప్రతి ఒక్కరికీ ఉచిత ఇసుకను చేర్చాలన్న చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా గనులు, భూగర్భ శాఖ అందరికీ అందుబాటులో, అనుకూలమైన విధానానికి రూపకల్పన చేసింది. ఫలితంగా ఇకపై ఇసుక ఎగుమతి కోసం బారులు తీరే లారీలు, దిగుమతి కోసం వేచిచూసే వినియోగదారులు కనిపించరు.

గనులు, భూగర్భ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా నూతన పోర్టల్ గురించి బుధవారం వివరిస్తూ ప్రభుత్వం ప్రజలకు పూర్తి ఉచితంగానే ఇసుకను అందిస్తుందని, కేవలం నిర్వహణ, జీఎస్‌టీ, సీనరేజ్ వంటి చార్జీలను మాత్రమే వసూలు చేస్తారని, దీనిలో ప్రభుత్వానికి ఎటువంటి ఆదాయం లేదని వివరించారు. పారదర్శకతతో కూడిన విధానం అమలు చేస్తున్నామని, శాండ్ పోర్టల్‌ను నిశితంగా పరిశీలిస్తే అన్ని ప్రశ్నలకు సమాధానం లభిస్తుందని తెలిపారు. వినియోగదారులు ఇసుక బుకింగ్ కోసం ఎక్కడికీ వెళ్లవలసిన అవసరం లేదని, వారి గ్రామ, వార్డు సచివాలయాల్లోనే చేయించుకోవచ్చని వివరించారు. ఉదయం 10.30 నుండి 12 గంటల వరకు కేవలం సచివాలయాల ద్వారా మాత్రమే బుకింగ్ జరుగుతుందని, 12 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎవరైనా, ఎక్కడినుండైనా బుక్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. పోర్టల్ కోరిన విధంగా అవసరమైన డాక్యుమెంట్లు పొందుపరచాలన్నారు. అందుబాటులో ఉన్న ఇసుక నిల్వలు, రవాణా సామర్థ్యాలను అనుసరించి రోజువారీ బుకింగ్‌పై నియంత్రణ ఉంటుందని మీనా తెలిపారు.

నూతన ఇసుక పోర్టల్ వల్ల వివిధ దశలలో అనుక్షణం నిఘా ఉంటుందని, అధికారుల మొదలు, రవాణాదారుల వరకు ఏ ఒక్కరూ తప్పు చేయలేని విధంగా దీనిని రూపొందించామని తెలిపారు. ఆయా జిల్లాలకు సంబంధించి కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా స్థాయి కమిటీలు స్థానిక వ్యవస్థలను నియంత్రిస్తాయని తెలిపారు. జిల్లాల వారీగా సరఫరా కేంద్రాలు, రవాణా చార్జీలు, ఆ రోజుకు అందుబాటులో ఉన్న ఇసుక వంటి వివరాలను పోర్టల్ చూపుతుందన్నారు. లారీల యజమానులు, మధ్యవర్తులు పేరిట వసూలు చేస్తున్న అధిక ధరలను నియంత్రిటానికి ఈ పోర్టల్ ఉపకరిస్తుందన్నారు.

రవాణా కోసం లారీలను ఎంపానల్ చేస్తున్నామని, వాటికి జీపీఎస్ విధానం కూడా అనుసంధానం చేయటం ద్వారా లారీ నిర్దేశిత ప్రాంతానికే చేరుతుందా లేక మరో మార్గంలో వెళుతుందా అన్న సమాచారం కూడా తెలుస్తుందన్నారు. రిజిస్టర్ అయిన, వెరిఫై చేసిన వాహనాలు మాత్రమే రవాణా కోసం ఉపయోగించుకుంటూ, బుకింగ్ సమయంలోనే లారీ ఎప్పుడు లోడింగ్ పాయింట్‌కు చేరాలి, ఎప్పటికి వినియోగదారునికి చేరుతుంది అన్న విషయం కూడా చెప్పటం తెలియజేస్తామన్నారు. రవాణాచార్జీల పరంగా రాష్ట్ర మంతటా ఒకే విధమైన చార్జీలు అందుబాటులో ఉంటాయన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో నైనా కిలోమీటర్ల ప్రాతిపదికన స్థిర చార్జీలు అమలవుతాయన్నారు.

ఉచిత ఇసుక విషయంలో ఇబ్బందులు ఎదురైతే.. టోల్-ఫ్రీ నంబర్ 1800-599-4599, ఇమెయిల్-ఐడి: dmgapsandcomplaints@yahoo.com, ద్వారా కాని ప్రజలు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ప్రతి ఫిర్యాదు పైనా తప్పని సరిగా చర్య తీసుకుని, సంబంధిత వ్యక్తులకు జిల్లా కలెక్టర్ల కార్యాలయాల నుండి తిరిగి సమాచారం అందిస్తారన్నారు. ఉచిత ఇసుక ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఐవీఆర్ఎస్ విధానం ద్వారా ప్రతి రోజు వినియోగదారుల నుండి అభిప్రాయాన్ని సేకరిస్తామన్నారు. నిఘా వ్యవస్థను పటిష్టం చేస్తున్నామని, అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలకు సైతం వెనకాడబోమన్నారు. అన్ని రకాల అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ పోలీసు యంత్రాంగం నిఘా ఉంచాలని ఆదేశాలు జారీ చేసామని, చెక్ పోస్టులను పటిష్టంగా నిర్వహిస్తామని తెలిపారు. ఇసుక కొరత లేకుండా స్టాక్‌యార్డ్‌లలో లోడింగ్ సామర్థ్యాన్ని పెంచడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టామన్నారు. జిల్లా కలెక్టర్లు ఉచిత ఇసుకకు సంబంధించిన రోజువారీ కార్యకలాపాలు, నమోదైన ఫిర్యాదులు, తీసుకున్న చర్యలపై సవివరమైన నివేదికను ప్రభుత్వానికి సమర్పించేలా అదేశాలు జారీ చేశామన్నారు.

### ఇసుక బుకింగ్‌లో రెండు రకాలు

ఇసుక బుకింగ్‌ను రెండు రకాలుగా నిర్దేశించామని గనుల శాఖ సంచాలకులు, ఖనిజాభివృద్ధి సంస్థ ఎండి ప్రవీణ్ కుమార్ తెలిపారు. సాధారణ బుకింగ్ ఒకటి కాగా, బల్క్ బుకింగ్ రెండవదిగా ఉందన్నారు. 2000 చదరపు అడుగుల లోపు నిర్మితమయ్యే భవనాల యజమానులు సాధారణ బుకింగ్ పరిధిలోకి వస్తారని, మిగిలిన వారంతా బల్క్ బుకింగ్ చేసుకోవలసి ఉంటుందన్నారు. బల్క్ బుకింగ్ రెండు రకాలుగా ఉంటుందని అయా ప్రభుత్వ శాఖలు చేసుకునే విధానం ఒకటికాగా, బహుళ అంతస్తుల నిర్మాతలు రెండో విధానం కిందకు వస్తారని ప్రవీణ్ కుమార్ వివరించారు. ఇసుక సరఫరాకు సంబంధించి మూడో పార్టీ తనిఖీకి పెద్ద పీట వేస్తున్నామని, ప్రతి అంశాన్ని మూడో పార్టీ ఎప్పటి కప్పుడు నిశితంగా గమనిస్తూనే ఉంటుందన్నారు.

# వరద బాధితులకు గ్రానైట్ క్వారీల వితరణ

**- మంత్రి గొట్టిపాటికి రూ.50,50,000 చెక్కు అందజేత**



అమరావతి (చైతన్యరథం): వరద బాధితులను ఆదుకునేందుకు బ్లాక్ పెరల్ గ్రానైట్ క్వారీ అసోషియేషన్ ప్రతినిధులు ముందుకు వచ్చారు. పల్నాడు, బాపట్ల జిల్లాలకు చెందిన ఆయా సంస్థల ప్రతినిధులు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌ను బుధవారం రాష్ట్ర సచివాలయంలో కలిసి రూ. 50,50,000 చెక్కును అందజేశారు.

*మను గ్రానైట్స్ - రూ. 5 లక్షలు*
*ఎ. నరసింహారావు క్వారీ - రూ. 5 లక్షలు*
*వీరాంజనేయ క్వారీ - రూ. 5 లక్షలు*
*కామేపల్లి ఎక్స్‌పోర్ట్స్ - రూ. 5 లక్షలు*
*గగన్ మినరల్స్ - రూ. 2.5 లక్షలు*
*సౌదామిని గ్రానైట్స్ - రూ. 5 లక్షలు*
*ఇంపీరియల్ గ్రానైట్స్ - రూ.4 లక్షలు*
*గౌతమ్ గ్రానైట్స్ - రూ. 2 లక్షలు*
*మధుకాన్ గ్రానైట్స్ - రూ. 1 లక్ష*
*శ్రీ విష్ణు గ్రానైట్స్ - రూ. 1 లక్ష*
*వీరభద్ర మినరల్స్ ప్రై.లి- రూ.5 లక్షలు*
*మన్నేపల్లి వెంకట రావు - రూ. లక్ష*
*వీర హనుమాన్ గ్రానైట్స్ - రూ. 2 లక్షలు*
*వీర హనుమాన్ మినరల్స్ - రూ.2 లక్షలు*
*స్వస్తిక్ ఎక్స్ పోర్ట్స్- రూ. 2 లక్షలు*
*కే.బీ రాక్స్ - రూ. 3 లక్షలు*

**వీరితో పాటు మరికొందరు దాతలు కూడా సీఎం రిలీఫ్ ఫండ్ కు చెక్కులను అందించారు.**

*చింతా శ్రీకాంత్ - రూ. లక్ష*
*కుర్రావానిపాలెం గ్రామస్థులు -రూ. లక్ష*
*అనంత లక్ష్మీ - రూ . 87 వేలు*
*పుల్లిపెద్ది హనుమంతరావు - రూ. 10,116*
*కొట్టె రవీంద్ర - రూ. లక్ష*
*జే పంగలూరు వెలుగు సభ్యులు - రూ. 1,01,116*
*అద్దంకి ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోషియేషన్ - రూ. 20,116*
*కరి సత్యనారాయణ (ఇంకొల్లు) - రూ.50 వేలు*
*మాల్లిపాళ్ల రాధ మాధవి (రామకూరు) - రూ. 1,70,000*

## జెత్వానీ కేసులో ప్రాథమిక విచారణ మాత్రమే పూర్తయింది

*ఇంకా లోతైన విచారణ జరగాల్సి ఉంది: డీజీపీ*

ఏలూరు(చైతన్యరథం): ముంబై నటి కాదంబరి జెత్వానీ కేసులో ప్రాథమిక విచారణ పూర్తయిందని, ఈ కేసులో ఇంకా లోతైన విచారణ జరగాల్సి ఉందని డీజీపీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి వద్ద అభియోగాలను ప్రస్తావించి వారి సమక్షంలో విచారణ జరుపుతామన్నారు. దీనికి మరికొంత సమయం పడుతుందన్నారు. చట్ట నిబంధనల ప్రకారమే వ్యవహరి స్తామన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిచడమే తమ లక్ష్యమని అన్నారు. పోలీసులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌర వించాలన్నారు. లైంగిక దాడులను నివారించడం కోసం ప్రజల్లో అవగాహన కలిగిస్తున్నామని చెప్పారు. ఏలూరులో బుధవారం మీడియాతో డీజీపీ మాట్లా డుతూ పోలీసులు ధైర్యంగా పని చేసేలా వారిని సంసిద్ధం చేస్తున్నామని చెప్పా రు. పోలీసుల సంక్షేమం కోసం కొన్ని కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. పోలీస్ క్యాంటీన్ల వర్కింగ్ కేపిటల్ కింద రూ. 4.7 కోట్లు ఇచ్చామని చెప్పారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వర్తించడానికి అవసరమైన వనరులు సరిగా లేవు. ముఖ్యంగా వాహనాలు పాతబడ్డాయి త్వరలో కొత్త వాహనాలు సమకూరుస్తాం. సిబ్బంది కొరతను అధిగమించేందుకు త్వరలో పోలీసులను రిక్రూట్ చేసుకుంటామన్నారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వాడకం విస్తృతమైన నేపథ్యంలో సైబర్ నేరాలు పెరిగిపోయాయన్నారు. సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం విజయవాడ, విశాఖలో మాత్రమే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లు ఉన్నాయని.. అన్ని జిల్లా కేంద్రాల్లో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. గంజాయి నియంత్రణకు ప్రస్తుతం 100 రోజుల ప్రణాళిక రూపొందించాం. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను అరికట్టడానికి యాంటీ నార్కోటిక్స్ విభాగానికి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. అన్ని స్కూళ్లు, కాలేజీలు వద్ద విద్యార్థినీ, విద్యార్థులకు గంజాయి వలన కలిగే అనర్థాలను గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. విధి నిర్వహణలో ఎక్కడైనా పొరపాట్లు జరిగితే ఎప్పటికప్పుడు సమీక్షించుకుని ముందుకు సాగుతామని చెప్పారు. చిన్నపిల్లలు, బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులను అందరూ కలిసి అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. కొత్త నేర చట్టాల గురించి అన్ని పోలీస్ స్టేషన్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు.

# వైసీపీకి భారీ ఎదురుదెబ్బ

**- పార్టీకి బాలినేని రాజీనామా**

**- నేడు డిప్యూటీ సీఎం పవన్‌తో భేటీ**



ఒంగోలు: ప్రకాశం జిల్లాలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. సీనియర్ నేత, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను బుధవారం పార్టీ అధినేత జగన్‌కు పంపించారు. జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను బాలినేని గురువారం కలవనున్నారు. ఆ భేటీ తర్వాత జనసేన పార్టీలో చేరికపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. జగన్‌కు బంధువైన బాలినేని వైసీపీకి రాజీనామా చేయడంతో వైసీపీ శ్రేణులు షాక్ కు గురవుతున్నాయి. జగన్ చిన్నాన్న, వైసీపీ ముఖ్యనేత వైవీ సుబ్బారెడ్డి సోదరిని బాలినేని వివాహం చేసుకున్నారు. కొంత కాలంగా పార్టీ అధిష్ఠానంపై బాలినేని తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. పలు సందర్భాల్లో పార్టీ నాయకత్వంపై ఆయన బహిరంగంగానే విమర్శలు చేశారు. ఇప్పటికే బాలినేని అనుచరులు చాలా మంది వైసీపీని వీడి టీడీపీలో చేరిపోయారు. బాలినేని ఒంగోలు నియోజకవర్గం నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు.

వైసీపీకి బాలినేని గుడ్ బై చెప్పబోతున్నారని కొన్ని రోజులుగా పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. వైవీ సుబ్బారెడ్డితో కూడా బాలినేనికి విభేదాలు ఉన్నాయి. ఇటీవలే జగన్‌ను కూడా బాలినేని కలిశారు. ఇద్దరి మధ్య దాదాపు గంటసేపు చర్చలు జరిగాయి. జగన్ బుజ్జగించినప్పటికీ బాలినేనిలో మార్పు రాలేదు.

మరోవైపు, మీడియాతో బాలినేని మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీలో తనకు అన్యాయం జరిగిందన్నారు. పార్టీలో ఉన్నంత కాలం తాను పడ్డ ఇబ్బందులన్నింటినీ త్వరలో బయటపెడతానని చెప్పారు. పార్టీలో కొందరు తనపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై ప్రేమతో అన్నింటినీ ఓర్చుకుని పార్టీలో కొనసాగానన్నారు. రాజకీయాలు వేరు... బంధుత్వం వేరు అని స్పష్టం చేశారు. రాజకీయాల్లో విలువలను కాపాడాల్సిన బాధ్యత మనదేనని అన్నారు. జగన్ నిర్ణయాలు సరిగా లేనప్పుడు తాను వ్యతిరేకించానని చెప్పారు. విలువలను నమ్ముకుని తాను ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని అన్నారు. రెండుసార్లు మంత్రిగా పని చేశానని చెప్పారు. రాజకీయాల్లో మనం మాట్లాడే భాష గౌరవంగా ఉండాలని బాలినేని అన్నారు. రాజకీయాల్లో హుందాగా ఉండాలన్నారు. కొన్ని కారణాల వల్ల తాను వైసీపీని వీడుతున్నానని చెప్పారు. ప్రజల తీర్పు తనకు శిరోధార్యమన్నారు.

# ఫేక్ జగన్ బతుకంతా తప్పుడు ప్రచారాలే

**- మంత్రి డోలా మండిపాటు**



అమరావతి(చైతన్యరథం): ఫేక్ లీడర్ జగన్ రాజకీయ జీవితమంతా ఫేక్ ప్రచారాలేనని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి ధ్వజమెత్తారు. తన మనుషులంటూ చెప్పుకునే వాలంటీర్లతో వెట్టిచాకిరి చేయించుకున్న జగన్ 2023 ఆగస్టు నుంచి వారి ఉద్యోగాలను రెన్యువల్ చేయలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో వాలంటీర్ల చేత బలవంతపు రాజీనామాలు చేయించారు. వాలంటీర్ల వ్యవస్థపై ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని బుధవారం జరిగిన మంత్రిమండలిలో నిర్ణయించాం. జగన్ చేసిన మోసాన్ని వాలంటీర్లు గమనించాలి. సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ల చేత సాక్షి పత్రిక కొనుగోలు చేయించి, రెండేళ్లలో రూ. 205 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేసి, సొంత పత్రికకు జగన్ రెడ్డి దోచిపెట్టారని మంత్రి డోలా దుయ్యబట్టారు.

# ఆకస్మిక వరదలతో ప్రజల జీవితాలు అస్తవ్యస్తం

- **వరద ప్రభావిత ప్రాంత ఎస్టీల జీవనోపాధికి దెబ్బ**
- **ముంపుతో సంభవించిన కష్టనష్టాలపై ప్రభుత్వానికి సమగ్ర నివేదిక**
- **ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు**
- **రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డా. డీవీజీ శంకరరావు**



విజయవాడ (చైతన్యరథం): ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు విజయవాడతో పాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేశాయని... ఎస్టీల జీవనోపాధిని బాగా దెబ్బతీశాయని, వాస్తవ స్థితిగతులపై రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందజేయనున్నట్లు రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డా. డీవీజీ శంకర రావు తెలిపారు. ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్‌తో కలిసి డీవీజీ శంకరరావు బుధవారం విజయవాడ అర్బన్ పరిధిలోని న్యూ రాజరాజేశ్వరి పేట, వాంబే కాలనీ, జక్కంపూడి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. వరదల కారణంగా ఆదివాసీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వరద ప్రభావం తెచ్చిపెట్టిన కష్టాల నుంచి బాధితులను గట్టెక్కించేందుకు ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు అందిన సహాయ, సహకారాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అభివృద్ధిలో వెనకున్న ఆదివాసీలకు వరద మరిన్ని కష్టాలను తెచ్చిపెట్టిందని.. వరద ప్రభావంవల్ల ఎస్టీలకు జరిగిన కష్టనష్టాలను తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక ఇచ్చేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు వివరించారు. పూసలు అమ్ముకొంటూ, ఆటోలు నడుపుకుంటూ, చాలా చిన్న వ్యాపారాలు చేసుకుంటూ ఎస్టీలు జీవిస్తున్నారని.. వరదల వల్ల వారి జీవనోపాధికి చాలా ఇబ్బంది కలిగిందన్నారు.

ముడిసరుకు నీటిపాలై ఆర్థిక సమస్యలు తలెత్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు బాధితులను ఆదుకునేందుకు కృషిచేస్తున్నాయని.. బాధితులకు జరిగిన నష్టాన్ని ఎన్యూమరేషన్ చేసి, ప్యాకేజీ ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి ఎస్టీ కమిషన్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

**ప్రభుత్వ పథకాలన్నీ అందేలా కృషి**

వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, ఎస్టీలతో మాట్లాడామని, ఆధార్, రేషన్ కార్డులు, పెన్షన్ వంటివి లేవని కొందరు తమ సమస్యలను కమిషన్ దృష్టికి తెచ్చారని శంకరరావు తెలిపారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అందరికీ న్యాయం జరిగేలా, ప్రజా క్షేమానికి, సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ అందేలా ప్రయత్నిస్తామన్నారు. ఎస్టీలు సమాజంలో మిగిలిన వారితో సమానంగా ఎదిగేందుకు కమిషన్ కృషిచేస్తున్నట్లు డా. డీవీజీ శంకరరావు పేర్కొన్నారు.

వాంబే కాలనీలో పర్యటించిన సమయంలో పలువురు ఎస్టీలు.. కమిషన్ చైర్మన్‌తో మాట్లాడుతూ తాము చిన్నచిన్న వ్యాపారాలు చేస్తూ బతుకుతున్నామని.. వరద సమయంలో ప్రభుత్వం సహాయసహకారాలు అందించిందని, హెలికాప్టర్లను సైతం తమ దగ్గరకు పంపించి ఆహారాన్ని అందించారని తెలిపారు. రేషన్ కూడా ఇచ్చారని వివరించారు. పర్యటనలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ కార్యదర్శి కె.రామశేషు, ఏవో ఎం.విజయ్ కుమార్, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ (ఎన్‌టీఎఫ్) ప్రెసిడెంట్ మానుపాటి నవీన్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జె.సునీత, యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రెసిడెంట్ కె.రామచంద్రయ్య, ఎస్టీ సంక్షేమ సంఘం నేత ఉదయ్ కుమార్, విజయవాడ నార్త్ తహశీల్దార్ సీహెచ్ శిరీషా దేవి, రూరల్ తహశీల్దార్ బి.సుగుణ తదితరులు పాల్గొన్నారు.




## పరిసరాల పరిశుభ్రతతోనే ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం

### ◆ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

జగ్గయ్యపేట (చైతన్యరథం): పట్టణంలో మున్సిపల్ ఆఫీస్ నందు నిర్వహించిన స్వచ్ఛత హీ ర్యాలీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ... పరిసరాల పరిశుభ్రతతోనే ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొనుట ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. డెంగ్యూ, మలేరియా వ్యాధుల నుండి పరి రక్షించుకోవచ్చని తెలిపారు. నీటి కాలుష్యాన్ని నియంత్రించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, కౌన్సిలర్లు సంగెపు బుజ్జిబాబు, గొట్టే నాగరాజు, ఇర్రి నరసింహారావు, గింజుపల్లి వెంకట్రావు, మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లాలో మొదటి పంటకు డోకా లేదు : సోమిరెడ్డి

నెల్లూరు (చైతన్యరథం): గత సీఎంకు 70 వేలకు, 14 వేలకు తేడా తెలియదని టీడీపీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. బుడమేరును ప్రక్షాళన చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారని సోమిరెడ్డి తెలిపారు. శ్రీశైలం నుంచి జిల్లాకు 85 టీఎంసీల నీళ్లు వస్తాయన్నారు. నెల్లూరు జిల్లాలో మొదటి పంట డోకా లేకుండా పండించుకోవచ్చని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లాలో 3 లక్షల ఎకరాలు బీడు పెట్టారని విమర్శించారు. గతంలో జిల్లాకు నీళ్లు రాకపోయేసరికి బీడు పెట్టాల్సిన పరిస్థితి ఉండేదన్నారు.



## వరద బాధితుల కోసం విరాళాల వెల్లువ

### ◆ఎమ్మెల్యేకు చెక్కు ఇస్తున్న రంగస్థల కళాకారులు

కొత్తవలస (చైతన్యరథం): విజయవాడ వరద బాధితుల కోసం విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మెల్యే బేబినాయనకు పలు గ్రామాలకు చెందిన వారు నగదు, చెక్కుల రూపేణా అందజేశారు. పట్టణానికి చెందిన ఆర్కేవీ. చౌదరి బ్రదర్స్ రూ.1.50 లక్షలు, వైద్యులు జి.బలరాంనాయుడు, శోభారాణి, వెంకటనాయుడు, లీలాప్రశాంతి రూ.50 వేలు, గ్రీనెబెల్టు సభ్యులు రూ.22 వేలు, మెట్టవలస సర్పంచి పి. మాధవ ఆధ్వర్యంలో రూ.70 వేలు, పెంట గ్రామ నాయకులు రూ.42,100, పిన పెంకి నాయకులు రూ.60 వేలు, ఆనవరం కార్యకర్తలు రూ.32 వేలు. పెద్దపల్లి సర్పంచి ఎ.సత్యనారాయణ రూ.20 వేలు, వాడాడ సర్పంచి పి.సూర్యనారాయణ రూ.15 వేలు, బాడంగి మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు రూ.10 వేలు, పి.గణపతిరావు రూ.10,116, వైద్యులు అశోక్ కుమార్, దీనకుమార్ రూ.10 వేలు, గొంగాడవలస మాజీ సర్పంచి జి.శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు రూ.10 వేలు, కొట్టక్కి కార్యకర్తలు రూ.50 వేలు, సి.గౌరునాయుడు రూ.5 వేలు, సీతారాంపురం మాజీ సర్పంచి కె. తిరుపతి రూ.10 వేలు, అప్పలమ్మపేటకు చెందిన నాయకులు రూ.20,100, ఎ.సత్యం రూ.10 వేలు, అలజంగి, వెలగవలస గ్రామ పెద్దలు రూ.10 వేలు, దిబ్బగుడివలస తాపీ మేస్త్రీలు రూ.10 వేలు, నాయుడువలస పాఠశాలకు చెందిన చిన్నారులు రూ.5,030, పురపాలక కోఆప్షన్ సభ్యుడు రియాజ్ఖాన్ నెల గౌరవ వేతనం అందజేశారు.



## 254 మంది బిడ్డల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన సీఎం

### ◆గురుకుల పాఠశాల నిర్మాణం పూర్తి చేయడం హర్షణీయం : ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): బుధవారం ఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్, అక్కచెరువుపాడులో ముస్లిం మైనారిటీ, దళితుల, గిరిజనుల గురుకుల పాఠశాలను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి సందర్శించారు. 2014 నుంచి 2019 తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆ నాటి మంత్రి పొంగూరు నారాయణ, ఆ నాటి మేయర్ అబ్దుల్ అజీజ్ ఒక మంచి ఆలోచన చేసి ఈ ముస్లిం మైనారిటీ, దళితుల, గిరిజనుల గురుకుల పాఠశాలకోసం రూ.15 కోట్లు నిధులు మంజూరు చేశారు. దాదాపు 80% పనులు కూడా పూర్తయ్యాయి. 2019 నుంచి 2024 దాకా ఈ ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ఒక్క అడుగు ముందుకు పడలేదు. ఆ నాడు నేను శాసనసభ్యుడిగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని అభ్యర్థించా... జగన్మోహన్‌రెడ్డి సంతకం పెట్టినా ఆ సంతకం కాగితాలకే పరిమితమైంది. ఎక్కడా కుడా నిధులు రాలేదన్నారు. నాడు నారా లోకేష్ ప్రజాగళం పాదయాత్రకు వస్తే బహిరంగంగా చెప్పినమాట తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో తాత్కాలిక పనులు పూర్తి చేసి ముస్లిం, మైనారిటీ, దళితుల, గిరిజనుల పిల్లలు ఆటోనగర్ షెడ్లలో ఇబ్బందులు పడకుండా ఇక్కడికి మారుస్తామని మాట ఇచ్చారని, చెప్పిన మాటకు కట్టుబడి నారా లోకేష్ 254 మంది పిల్లలను కొత్త భవనంలోని మార్చారని తెలిపారు. గురుకుల పాఠశాలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పలువురు వారివంతు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. సమాధి సతీష్ కుమార్ యాదవ్ తనవంతుగా లక్ష రూపాయాలు ఇచ్చారని, 19వ డివిజన్ కార్పొరేటర్ నూకరాజు జ్యోతి ప్రియ, నూకరాజు మదన్ కుమార్ రెడ్డి తనవంతుగా 20 ఫ్యాన్లను అందించేందుకు ముందుకు వచ్చారని అన్నారు. బత్తల మంజుల 31వ డివిజన్ టీడీపీ ఇన్ ఛార్జ్ కృష్ణ 30 ఫ్యాన్లను అందించేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 30, 31వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజుల పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందింది

### ◆టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్



విజయవాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రేపటితో వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా అభివృద్ధి, సంక్షేమం పరంగా సాధించిన విజయాలు రాష్ట్ర ప్రజలకు తెలియజేయుటకు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగిందని లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ నెలకు 4 వేల రూపాయలు పెంచి, బకాయి రూ.3,000 కలిపి రూ.7,000 మొత్తాన్ని ఒకేరోజు చెల్లించడం ఒక చరిత్ర అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటవ తారీఖున జీతాలు, పెన్షన్లు అందజేయడం జరిగిందని, అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుండి 15 వేల కోట్లు సాధించడం జరిగిందన్నారు. చంద్రబాబు సంక్షేమాభివృద్ధి సమపాలల్లో నడిపించే నాయకుడు అని అన్నారు. గత జగన్‌రెడ్డి ప్రభుత్వంలో విదేశీ విద్యకి ఎంపికైన విద్యార్థులకి డబ్బులు చెల్లించకుండా సుమారు 630 మంది విద్యార్థులను ఇబ్బంది పాలు చేశాడని, వారికి చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం ఎన్టీఆర్ విదేశీ విద్య పథకం ద్వారా రూ.36 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. ధాన్యం రైతులకు కూడా గత ప్రభుత్వం బకాయిలు పెట్టిందని, ఆ బకాయిలను కూడా రూ.1,674 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఉచిత ఇసుక విధానాన్ని ప్రకటించామని, జే బ్రాండ్స్ కల్తీ మద్యం స్థానంలో, నాణ్యమైన మద్యం తక్కువ ధరకు అందించడానికి అక్టోబర్ ఒకటో తారీకు నుండి అమలు అయ్యే విధంగా క్యాబినెట్ ఆమోదముద్ర వేసిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భూములను కబ్జా చేయడానికి గతంలో జగన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయడం జరిగిందన్నారు. జగన్ రెడ్డి అండ్ కో ప్రకాశం బ్యారేజ్ పడగొట్టి ప్రజలను చంపేయాలనే కుట్రలో భాగంగా నాలుగు బోట్లను బ్యారేజీ కి గుద్దించారని, ముఖ్యమంత్రి చంద్రబాబు యుద్ధ ప్రాతిపదికన కుట్రను గమనించి, బ్యారేజీకి మరమ్మత్తులు చేయించి, బోట్లను బయటికి తీసి, ప్రజల ప్రాణాలను కాపాడారన్నారు. గతంలో జగన్ రెడ్డి అప్పుల మీద ఆధారపడి అభివృద్ధిని గాలికి వదిలేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా బీసీ గౌడ్ సాధికారిక కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు పాల్గొన్నారు.

## చీటెడ్ అకౌంటెంట్ విజయసాయిరెడ్డి నోరు అదుపులో పెట్టుకో

### ◆కనపర్తి శ్రీనివాసరావు మండిపాటు

అమరావతి (చైతన్యరథం): వైసీపీ నేత విజయసాయిరెడ్డిపై టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చీటెడ్ అకౌంటెంట్ అంటూ ఎద్దేవా చేశారు. చీటెడ్ అకౌంటెంట్‌గా పేరుగాంచిన జైలుపక్షి విజయసాయిరెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ రెడ్డి హయాంలో పనిచేసిన ఎక్కువ మంది ఉన్నతాధికారులు, నాయకులు జైలు భయంతో సముద్రమార్గం, విమానయానం ద్వారా ఖండాతరాలు దాటి పారిపోతున్నారన్నారు. చంద్రబాబు హయాంలో పనిచేసిన అధికారులంతా కేంద్ర కేబినెట్ సెక్రెటరీలుగా, సెంట్రల్ ఐటీ చీఫ్ కమీషనర్లుగా సేవ చేస్తూ ప్రజల్లో గౌరవం పొందుతున్నారని తెలిపారు. చంద్రబాబు కుటుంబానికి వైఎస్ కుటుంబానికి.... ఆదిశంకరాచార్యులుకి.. ఆటో శంకర్‌కు ఉన్నంత తేడా ఉందంటూ కనపర్తి శ్రీనివాసరావు వ్యాఖ్యలు చేశారు.



## ఎమ్మెల్యే కొలికపూడి చొరవతో పూర్తయిన వినగడప కట్టలేరు తాత్కాలిక మార్గం

తిరువూరు (చైతన్యరథం): 20 రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు డైవర్షన్ రహదారి పూర్తిగా నడవటానికి కూడా వీలుకాకుండా పోయింది. గంపలగూడెం మండలం నుంచి విజయవాడ వెళ్ళుటకు ప్రధాన రహదారిగా ఉన్న కట్టలేరు బ్రిడ్జి డైవర్షన్ రహదారిని స్థానిక తిరువూరు ఎమ్మెల్యే కొలకపూడి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గంపలగూడెం మండల ఎన్డీయే కూటమి నాయకులు డైవర్షన్ రహదారి పనులు త్వరితగతిన పూర్తి చేసి రహదారిని పూర్తిగా అందుబాటులోకి తీసుకువచ్చారు.. విజయవాడ వెళ్లి ప్రయాణికులు ఈ రహదారిలో ప్రయాణాలు సాగించవచ్చని తెలియజేశారు.



# అధికారం పోయాకైనా ఆడవాళ్లను అవమానించడం మానుకో జగన్ రెడ్డి

## ◆టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సుంకర పావని



కాకినాడ సిటీ (చైతన్యరథం): ముంబై నటి జత్వానీ కేసులో జగన్ రెడ్డి తన పేరు బయటపడుతుందనే భయంతోనే తన సొంత మీడియా సాక్షిలో మహిళలను కించపరుస్తూ తప్పుడు రాతలు రాయిస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తూనందుకు నిరసనగా బుధవారం సాక్షి పేపర్లను దగ్ధం చేసి మాజీ మేయర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుంకర పావని తిరుమలకుమార్ తన నిరసనను తెలిపారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ... మహిళా సంక్షేమం, మహిళా భద్రత అంటూ గడిచిన ఐదేళ్లు ప్రచారార్భాటాలు చేసిన జగన్మోహన్‌రెడ్డి సొంత పత్రికలో మహిళను తీవ్రంగా అవమానిస్తూ తన నైజాన్ని బయటపెట్టుకుంటున్నాడు. జగన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతిరెడ్డి సాక్షి పత్రికకు చైర్‌పర్సన్‌గా ఉండి సాటి మహిళలను అవమానించడం సిగ్గుచేటు. జత్వానీ కేసులో తాడేపల్లి ప్యాలెస్‌లోనే స్క్రిప్ట్ రాసింది వాస్తవం కాదా. అంత పెద్ద సార్ చెప్పారని ఎఫ్ఐఆర్ నమోదైన గంటలోనే జత్వానీని అరెస్ట్ చేయడానికి ముంబై ఫ్లైట్ ఎక్కానని సస్పెండైన విశాల్ గున్నీ లిఖితపూర్వకంగా ఇచ్చిన వివరణపై ఏం చెబుతావ్ జగన్‌రెడ్డి అని నిలదీశారు. జత్వానీని అరెస్ట్ చేయడానికి వెళ్లేందుకు కనీసం డీజీపీ అనుమతి కూడా తీసుకోకుండా ముంబై వెళ్లడం దేనికి సంకేతం. జత్వానీ ఆమె తప్పు చేసినట్టు ఆధారాలు లేవు. అయినప్పటికీ కేసు పెట్టడానికి ముందే ముంబై టికెట్టు బుక్ చేసుకున్నది వాస్తవం కాదా? పారిశ్రామిక వేత్తను కాపాడేందుకు ఆమెపై ఏపీలో కేసు పెట్టి అధికార దుర్వినియోగానికి పాల్పడింది జగన్‌రెడ్డి కదా అని పావని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదు నిత్యం మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు జరుగుతూనే ఉండేవి అధికారం పోయాకైనా సరే ఆడ వాళ్లను అవమానించడం మానుకో జగన్ రెడ్డి అంటూ సుంకర పావని హెచ్చరించారు.



# డాక్టర్ సుబ్బారావు మరిన్ని అవార్డులు సాధించాలి

## ◆కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు ఆకాంక్ష

## ◆జాతీయ కవితా పోటీలలో టాప్ టెన్ విజేతగా సుబ్బారావు

కొత్తపేట (చైతన్యరథం): బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ సుబ్బారావు మరిన్ని అవార్డులు సాధించాలని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు ఆకాంక్షించారు. తెలుగుజాతి కీర్తి శిఖరం ఎన్టీఆర్ అనే శీర్షికపై జాతీయ కవితా పోటీల్లో కొత్తపేటకు చెందిన అధ్యాపకుడు పాత్రికేయుడు కవి డాక్టర్ వి వి వి ఎస్ సుబ్బారావు టాప్ టెన్ విజేతగా నిలిచిన విషయం తెలిసిందే సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళా వేదిక జాతీయస్థాయిలో తెలుగు జాతి కీర్తి శిఖరం ఎన్టీఆర్ అనే శీర్షికతో కవిత పోటీలు నిర్వహించగా డాక్టర్ సుబ్బారావు టాప్ టెన్ విజేతగా నిలిచారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే సత్యానందరావు సుబ్బారావును ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పౌరాణిక సాంఘిక నటుడుగా, గాయకుడిగా, కవిగా, పాత్రికేయుడిగా, అధ్యాపకుడిగా సుబ్బారావు బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కె.వి సత్యనారాయణరెడ్డి, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు కంఠం శెట్టి శ్రీనివాసరావు, ప్రముఖ పౌరోహితులు డాక్టర్ పెద్దింటి రామం తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ వరద బాధితులకు పరిటాల ట్రస్ట్ సాయం

## ◆సీఎం చంద్రబాబుకు రూ.5 లక్షల చెక్ అందజేసిన పరిటాల శ్రీరామ్



అమరావతి, చైతన్యరథం: విజయవాడలో వరద బాధితులకు పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ సాయం ప్రకటించింది. ఈ నేపథ్యంలో పరిటాల శ్రీరామ్ స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి చెక్ అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ విజయవాడ వరద బాధితుల ఆవేదన అంతా ఇంతా కాదని, వారు నష్టపోయింది చూస్తే మనం ఎంత ఇచ్చినా తక్కువే అవుతుందన్నారు. అందుకే మా వంతు ఈ సాయం చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం పరిటాల శ్రీరామ్ మంత్రి నారా లోకేష్‌ను గౌరవపూర్వకంగా కలిశారు. కాగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజయవాడ వరద బాధిత ప్రాంతాల్లో మూడు రోజుల పాటు పర్యటించి బాధితులకు బాసటగా నిలిచారు. నిత్యావసరాలను పంపిణీ చేయడమే కాకుండా కాలనీలు శుభ్రం చేసే కార్యక్రమాల్ని పర్యవేక్షించారు. బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి వారి కష్ట, నష్టాలు తెలుసుకుని వారిలో ధైర్యం నింపారు. 0



# కొడాలి నాని చచ్చిన పాముతో సమానం

## ◆ నమ్ముకున్న నాయకుల్ని సైతం నాని ముంచేశాడు

గుంటూరు (చైతన్యరథం) : కొడాలి నాని అనే వ్యక్తి చచ్చిన పాముతో సమానమనే విషయం మరోసారి రుజువైందని, ప్రజలపై అయనకు ఎటువంటి ప్రేమ లేదని... ఉంటే చరిత్రలో చూడని వరదలు ఇటీవల గుడివాడను ముంచేసినా వరద బాధితులకు కనీసం అండగా నిలబడలేదని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వ్యాఖ్యానించారు. బుధవారం గుంటూరులోని నాట్కో హాస్పిటల్‌ను సందర్శించిన ఆయన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇటీవల వచ్చిన భారీ వరద కారణంగా నియోజకవర్గంలోని అనేక ప్రాంతాలు నీట మునిగాయని, ఎంతో మంది ప్రజలు వారం రోజుల పాటు నీళ్లలో ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. అనుకోని విపత్తులు సంభవించినప్పుడు రాజకీయాలు పక్కనబెట్టి ప్రజలకు సాయం చేయాలని కానీ వైసీపీ నాయకులు మాత్రం వరద బాధితులను ఆదుకునేందుకు కనీసం ముందుకు రాకపోవడం బాధాకరమన్నారు. అయినదానికి... కానిదానికి నోరేసుకుని పడిపోయే బూతుల నాని ఇప్పుడు ఎక్కడున్నాడని వెనిగండ్ల రాము ప్రశ్నించారు. వరదల్లో ప్రజలు అల్లాడుతుంటే కనీసం క్షేత్రస్థాయిలో పర్యటించి కనీసం ఒక్క పులిహార ప్యాకెట్ అయినా ఇవ్వలేదని, ఇదేనా ఆయనకు నియోజకవర్గ ప్రజలపై ఉన్న ప్రేమ? అని వెనిగండ్ల రాము నిలదీశారు. ప్రజల తిరస్కారానికి గురై ఎమ్మెల్యే పదవి పోయేసరికి... కనీసం తనను నమ్ముకున్న వారికి కూడా ముఖం చూపించకుండా కొడాలి నాని మోసం చేశారని వెనిగండ్ల రాము తెలిపారు. ఎవరెన్ని చెప్పినా కూటమి ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని విద్వేషాలు రెచ్చగొడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# జాబ్ మేళాకు అనూహ్య స్పందన

## ◆దర్శిలో జాబ్ మేళాను ప్రారంభించిన గొట్టిపాటి లక్ష్మీ

దర్శి (చైతన్యరథం): నియోజకవర్గ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే మా లక్ష్యం. 41 కంపెనీలతో ప్రతిష్మాత్మకంగా చేపట్టిన మెగా జాబ్ మేళాకు నిరుద్యోగుల నుంచి అనుహ్య స్పందన లభించింది. నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాబ్ మేళాలో యువత ఉత్సహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ... నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన జాబ్ మేళాకు ఇప్పటి వరకు 1648 మంది నమోదు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. జాబ్ మేళా ద్వారా యువతకు ఉపాధి కల్పించే ఒక ప్రయత్నం చేస్తున్నామని, వందరోజుల కూటమి ప్రభుత్వం ద్వారా మన పాలకులు సేవకులుగా ప్రజలకు ఎలా పనిచేస్తున్నారో తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల విజయవాడలో సంభవించిన వరదల నుంచి ప్రజల్ని కాపాడేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేశారని, పదిరోజుల పాటు అక్కడే ఉండి సహాయక కార్యక్రమాలు స్వయంగా పరిశీలించారని అన్నారు. ఆయన స్ఫూర్తి అందరికీ ఆదర్శమని, దర్శి ప్రాంతంలో ముఖ్యంగా దొనకొండ, కురిచేడు ప్రాంతాలలో యువత పనులు లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారు. అలాంటి వలసల్ని అడ్డుకునేలా చదువుతో సంబంధం లేకుండా వృత్తి నైపుణ్యత ఆధారంగా ఉపాధి కల్పించే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఇటువంటి కార్యక్రమాన్ని సైతం అడ్డుకునేందుకు వైసీపీ నేతలు ప్రయత్నం చేయడం దుర్మార్గమని, వైసీపీ అరాచక శక్తులు, వివాదాలు, గొడవలు సృష్టించి శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా చూడటం దారుణమన్నారు. వంద రోజుల పరిపాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల మన్ననలను పొందుతూ ప్రజా ప్రభుత్వాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు. ప్రజలకు మంచి చేయాలని చంద్రబాబు ప్రయత్నం చేస్తుంటే... జగన్ మాత్రం గూండాలు, రౌడీలకు వత్తాసు పలుకుతూ జైల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. దర్శి ప్రాంతంలో వైసీపీ నేతలు కావాలనే కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని ఇకపై ఇలాంటి చర్యలను తాము సహించేది లేదన్నారు. దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాళ్లూరు మండల ఎం.పి.పి తాటికొండ శ్రీనివాసరావు, కురిచేడు మండల టీడీపీ అధ్యక్షులు పిడతల నేమిలయ్య, దొనకొండ మండల టీడీపీ అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు, ముండ్లమూరు మండల టీడీపీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, తాళ్లూరు మండల టీడీపీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

## ◆అగ్గి రామయ్య చారిటబుల్ ట్రస్ట్ వితరణ

పామర్రు (చైతన్యరథం):ఈ ప్రాంత వాసిగా కష్ట కాలంలో మిమ్మలను ఆదుకోవడం నా కర్తవ్యం అని అగ్గి రామయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దేవరపల్లి అగ్గి రామయ్య అన్నారు. తోట్ల వల్లూరు మండలం రావిశెట్టి దిబ్బలంక, కళింగ దిబ్బలంక గ్రామాలలో అగ్గి రామయ్య చారిటబుల్ ట్రస్టు సహకారంతో 1.80 లక్షలు ఖరీదు చేసే 250 కిట్లను పంపిణీ చేయడం జరిగింది. అంతేకాకుండా వరదల సమయంలో తోట్లవల్లూరు జిల్లా పరిషత్ హై స్కూల్, పొట్టిదిబ్బలంక పిల్లివాని లంక లలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో వరద బాధితులకు భోజనం వసతి కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్గి రామయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దేవరపల్లి అగ్గి రామయ్య మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, మాచవరపు రాజేష్ వల్లూరు చంద్రశేఖర్ వల్లూరు రాంబాబు వల్లూరు సుదర్శన్ గంగిశెట్టి సత్య నారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.



# 2047 నాటికి అన్ని రంగాల్లో అగ్రగామిగా ఆంధ్రప్రదేశ్

**◆ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు**



అమరావతి (చైతన్యరథం): రానున్న రోజుల్లో దేశంలోనే అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలిపేలా ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించినట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. ఇందుకోసం స్వర్ణ ఆంధ్రప్రదేశ్ పేరుతో 2047 నాటికి విజన్ డాక్యుమెంట్ రూపొందించనున్నారని, అందులో భాగంగా ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా నియోజకవర్గాల వారీగా విజన్ డాక్యుమెంట్లు సిద్ధం చేసుకోవాలని సీఎం ఆదేశించారని అన్నారు. అప్పటి లోపుగా రాష్ట్రంలో పేదరికం అన్నదే ఉండదని, అందర్నీ కోటీశ్వరులుగానే చూడాలన్నది ముఖ్యమంత్రి ఆకాంక్షగా పేర్కొన్నారు. బుధవారం మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్డీయే 100 రోజుల పాలనపై చేపట్టాల్సిన కార్యక్రమాలు, ఈ నెల 20 నుంచి 26 వరకు ఎమ్మెల్యేలు ఇంటింటికీ వెళ్లేలా కార్యాచరణపై ప్రధానంగా చర్చించినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 20 నుంచి 6 రోజుల పాటు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ ఇంటింటికీ ప్రభుత్వ ప్రగతిని తెలిపేలా కార్యాచరణ చేపడతామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలకు మించి చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడాన్ని ఎమ్మెల్యేలంతా బాధ్యతగా తీసుకుంటామన్నారు. అలానే జల్‌జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా నీళ్లు ఇస్తామని, గ్రామాల్లో రోడ్ల నిర్వహణ కోసం కేంద్రం రూ.49 వేల కోట్లు ఖర్చు పెడుతుందని ముఖ్యమంత్రి ప్రకటించడం చాలా సంతోషం కలిగించిందన్నారు. తద్వారా కరవు పీడిత పల్నాడులో మరీ ముఖ్యంగా వినుకొండ నియోజకవర్గంలో ఇంటింటికీ ఉచిత రక్షిత మంచినీరు ఇవ్వాలన్న తమ సంకల్పం నెరవేరుతున్నందుకు ఆనందంగా ఉందన్నారు. ఇళ్లు లేని పేదలు అందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా ఆ కల నేరుస్తామని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వినుకొండ నియోజకవర్గాన్ని అన్ని విధాల ముందుంచేలా విజన్ డాక్యుమెంట్ రూపొందించుకుంటామన్నారు.

# వరద బాధితుల సహాయార్థం 4.5 లక్షల విరాళం

**◆ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు అందించిన పలువురు దాతలు**



కందుకూరు (చైతన్యరథం): వరద బాధితుల సహాయార్థం 4.5 లక్షల విరాళాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు పలువురు నాయకులు, కాంట్రాక్టర్లు, వివిధ సంస్థల ప్రతినిధులు విరాళాలు అందించారు. ఇంటూరి నాగేశ్వరరావు పిలుపుతో పలువురు స్పందించి విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకొచ్చారు. ఆక్స్ఫర్డ్ పాఠశాల యాజమాన్యం టీచర్లు, విద్యార్థులు కలిపి రూ.2,76,063 చెక్ ను అందజేశారు. కొంతమంది విద్యార్థులు తమ పాకెట్ మనీని విరాళంగా ఇచ్చారని విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర్ వివరించగా... ఆ చిన్నారులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. గుర్రంవారిపాలెంకు చెందిన టీడీపీ నాయకుడు దామా వెంకటేశ్వర్లు లక్ష రూపాయలు విరాళాన్ని అందించారు. కందుకూరు మండలం పందలపాడు గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ రామాల వెంకటకృష్ణారెడ్డి 50వేలు, కందుకూరు పట్టణానికి చెందిన సత్యసాయి జ్యుయెలర్స్ అధినేత కాకుమాని ప్రవీణ్ కుమార్ 25 వేల రూపాయలు విరాళాన్ని ఎమ్మెల్యేకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్ద మనసుతో వరద బాధితులకు సాయమందిస్తున్న దాతలందరికీ అభినందనలు తెలిపారు. బాధితుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు భారీ పరిహారం ప్రకటించి వారిని ఆదుకుంటున్నారని అన్నారు. ప్రజలను కన్నబిడ్డల్లాగా చూసుకునే వ్యక్తి ముఖ్యమంత్రి కావడం, మన రాష్ట్రానికి గొప్పవరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు బాలభాస్కర్, నరేంద్ర, డీన్ మండలపు రామారావు, ప్రిన్సిపల్స్ నజీర్, మల్లికార్జున, ఇంకా ఉపాధ్యాయ సిబ్బంది మరియు ఆర్యవైశ్య ప్రముఖులు మురారి శెట్టి సుధీర్, చక్కా వెంకట కేశవరావు, కోట కిషోర్, గొత్తుల బాలాజీ, పువ్వాడి నరసింగరావు, తాతా లక్ష్మీనారాయణ, కంకణాల వెంకటేశ్వర్లు, చలంచర్ల రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధితులకు ఇది అత్యుత్తమ ప్యాకేజీ

**◆వరద నష్టపరిహారాన్ని భారీగా అందించడం హర్షణీయం**

**◆చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన బొండా ఉమామహేశ్వరరావు, కాలువ శ్రీనివాసులు**

విజయవాడ (చైతన్యరథం): ఇటీవల విజయవాడలో సంభవించిన వరదల కారణంగా సర్వస్వం కోల్పోయిన బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్తమ ప్యాకేజీ ఇవ్వడం హర్షణీయమని టీడీపీ ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, కాలువ శ్రీనివాసులు వ్యాఖ్యానించారు. బుధవారం ఉదయం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని టీడీపీ కార్యాలయంలో చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బోండా ఉమా మాట్లాడుతూ... సెంట్రల్ నియోజకవర్గంలో సంభవించినటువంటి వరదల దృశ్య వరద బాధితుల సహాయార్థం పలు స్వచ్ఛంద సంస్థలు, వాణిజ్య సంస్థలు, రాజకీయ పార్టీలు, వాసవి క్లబ్, నూటరీ క్లబ్, లయన్స్ క్లబ్ ఇలా కష్ట కాలంలో ముందుకొచ్చి వరద బాధితులకు తమకు తోచినంత సహాయం చేస్తున్నారని అన్నారు. వరద బాధితులను ఆదుకోవడానికి తెలుగుదేశంపార్టీ అనేకమంది శాసనసభ్యులు ఇప్పటికే ఆహార కిట్లు, బట్టలు సరుకులు దుప్పట్లు అందజేశారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం కుప్పం నుండి సహాయ సహకారాలు అందించారని నియోజకవర్గ వరద బాధితులను ఆదుకున్నటువంటి ప్రతి ఒక్కరికి నియోజకవర్గ శాసనసభ్యులుగా ధన్యవాదాలు తెలుపుతున్నానని అని అన్నారు. రాయదుర్గం శాసనసభ్యులు మాజీమంత్రి కాల్వ శ్రీనివాసులు దాదాపు 5వేల జీన్స్ ప్యాంట్లు వర్తక సంఘం తరఫున 2000 మందికి అందజేశామని నియోజకవర్గంలోని వరద బాధితులకు ఇప్పటివరకు ప్రభుత్వం తరఫున పాలు, గుడ్లు, నీరు, భోజనం, టిఫిన్, బిస్కెట్ ప్యాకెట్స్, అందజేశామని తెలిపారు. నారా చంద్రబాబునాయుడు విజయవాడ నగరంలో గ్రౌండ్ ఫ్లోర్లో మునిగిపోయిన కుటుంబాలకు 25వేల రూపాయలు, ఫస్ట్ ఫ్లోర్ అదనాపూర్ ఫ్లోర్లో వారికి పదివేల రూపాయలు, ఆర్థిక సహాయాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ కూడా ఇంత భారీఎత్తున ఆర్థిక సహాయం అందజేయలేదని గతంలో రూ.3 నుంచి 4వేలు మాత్రమే అందజేయడం జరిగిందని, ఇంత పెద్ద ఎత్తున గ్రౌండ్ ఫ్లోర్ లోని ఇంటికి 25 వేల రూపాయలు ఇవ్వడం అనేది ఒక చరిత్రని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గరిమెళ్ళ చిన్న, దాసరి ఉదయశ్రీ, పైడి శ్రీను, లబ్బా వైకుంఠం, కోలా శ్రీనివాస్, బంగారు నాయుడు, బెజవాడ తిరుపతి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపన్నులకు శ్రీ భ్రమర ట్రస్ట్ ఆపన్న హస్తం

**◆ఎంబీబీఎస్ విద్యార్థినికి ఐదేళ్లపాటు ఫీజు మొత్తం చెల్లింపునకు హామీ**

**◆శ్రీ భ్రమరా ట్రస్ట్ సేవలను అభినందించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**




గుంటూరు (చైతన్యరథం): శ్రీ భ్రమర టౌన్షిప్ అధినేత గళ్ళా రామచంద్రరావు మరోసారి తన ఉదార సేవా దతృత్వాన్ని చాటుకున్నారు. ఒడిశా రాష్ట్రం నుండి ఎన్నో ఏళ్ల క్రిందట గుంటూరు నగరానికి వచ్చి స్థిరపడిన కృష్ణానంద్ సింగ్ కుమార్తె శృతి సింగ్ అనే పేద విద్యార్థిని ఎంబిబిఎస్ చదువు నిమిత్తం ఆర్థిక కష్టాలతో ఇబ్బంది పడుతున్నదని ఓ పత్రిక కథనం ద్వారా తెలుసుకున్న రామచంద్రరావు వెంటనే స్పందించారు. బుధవారం ఇన్నర్ రింగ్ రోడ్డులోని తమ కార్యాలయంలో రామచంద్రరావు, మాధవి దంపతులు విద్యార్థినితో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థిని భవిష్యత్తుకి భరోసాన్ని కల్పించారు. ఈ సందర్భంగా గళ్ళా రామచంద్రరావు మాట్లాడుతూ... చదువుకోవడం అనేది ప్రతి ఒక్కరికి అవసరం. ఈ క్రమంలో మంచి ప్రతిభ ఉన్నా కూడా సరైన ఆర్థిక స్థోమత లేకపోవడం వలన అనేక మంది విద్యార్థులు మధ్యలోనే చదువు ఆపేస్తున్నారు. ఇదే క్రమంలో గుంటూరు నగరానికి చెందిన శృతి సింగ్ అనే విద్యార్థిని తండ్రి లేకపోవడం వలన, తల్లి కష్టం మీద చదువుకున్నారు. శృతి సింగ్ డాక్టర్ చదవాలని గొప్ప కల అది నెరవేరాలంటే ఖచ్చితంగా ఆర్థిక సహకార అవసరం ఉంది అని తెలుసుకుని బుధవారం భ్రమర ట్రస్టు ద్వారా ఆ విద్యార్థినికి ఆర్థికంగా అండగా నిలబడాలని నిశ్చయించుకున్నాను. మంచి ప్రతిభ ఉండి ఆర్థిక స్థోమత లేని విద్యార్థులకు సాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. కాబట్టి శృతి సింగ్ 5ఏళ్ల ఎంబిబిఎస్ చదువుకు అయ్యే కాలేజీ ఫీజులు మొత్తం కూడా భ్రమర ట్రస్ట్ ద్వారా చెల్లిస్తామని హామీ ఇస్తున్నాము అని గళ్ళా రామచంద్ర రావు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థి మంచి డాక్టర్‌గా ఎదిగి, పేదరికంలో ఉన్న విద్యార్థులకు ఆర్థిక సాయం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని గళ్ళా రామచంద్రరావు తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... శ్రీ భ్రమరా ట్రస్ట్ ద్వారా అనేకమంది ఆపన్నులకు ఆపన్న హస్తం అందిస్తూ నేడు ఎంతో ఉన్నతమైన విద్యను పేదలకి చేరువ చేయడంలో ఎంతో కృషి చేసిన శ్రీ భ్రమరా ట్రస్ట్ సభ్యులను అభినందిస్తున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం

**◆ఎమ్మెల్యే పాలకుర్తి తిక్కారెడ్డి**

పత్తికొండ (చైతన్యరథం): స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం పత్తికొండ అసెంబ్లీ నియోజకవర్గం, పత్తికొండలో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమమానికి శాసనసభ్యులు కె.ఇ.శ్యాంకుమార్ తో పాటు కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ముఖ్యులుగా హాజరు కావడం జరిగింది. ఈ సంధర్భంగా పాలకుర్తి తిక్కా రెడ్డి మాట్లాడుతూ... "చెత్త రహిత భారతదేశం" నేపధ్యంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగనే బుధవారం పత్తికొండ నియోజకవర్గం, పత్తికొండ గ్రామ పంచాయతిలో జరిగిన కార్యక్రమంలో కె.ఇ.శ్యాం కుమార్‌తో కలిసి డ్రైనేజీ కాలువలకి శానిటేషన్, దోమలు పునరుత్పత్తి కాకుండా నీటి నిల్వ ప్రాంతాలలో ఆయిల్ డ్రించింగ్ చేయడం జరిగిందని అన్నారు. వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాల పరిశుభ్రత అంతే ముఖ్యమని, ఆ దిశగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. పరిశుభ్రతతో ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని అన్నారు.

## సిరాజ్‌తో పోటీని ఆస్వాదిస్తా : లబుషేన్



టీమ్ ఇండియా పేసర్ మహ్మద్ సిరాజ్‌తో పోటీని ఆస్వాదిస్తానని ఆస్ట్రేలియా బ్యాటర్ మార్నస్ లబుషేన్ తెలిపాడు. తాజాగా స్టార్ స్పోర్ట్స్ లబుషేన్ మాట్లాడుతూ.. సిరాజ్‌తో అనుబంధం గురించి వెల్లడించాడు. 'సిరాజ్‌తో పోటీని ఆస్వాదించడానికి చాలా కారణాలు ఉన్నాయి. 2015-16లో మేము అకాడమీలో కలిశాం. అతను ఎంఆర్ఎఫ్ అకాడమీకి పనిచేస్తున్నాడు. మేము ఒకరికొకరు వ్యతిరేకంగా ఆడాం. అప్పుడు సిరాజ్‌ను మొదటిసారి కలిశాను. అప్పటి నుంచి మా ఇద్దరి కెరీర్‌లు పురోగమిస్తున్నాయి. అందుకు ఆనందంగా ఉంది. క్రికెట్ పట్ల అతనికి అభిరుచి, ప్రేమ ఉన్నాయి. అతను ఎదగడాన్ని చూడటం సంతోషంగా ఉంది.' అని చెప్పుకొచ్చాడు. కాగా, భారత్, ఆస్ట్రేలియా మధ్య త్వరలో జరగబోయే బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో సిరాజ్, లబుషేన్ కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. ఆసిస్ గడ్డపైన జరుగుతున్న టెస్టు సిరీస్‌లో భాగంగా నవంబర్ 22-26 మధ్య తొలి టెస్టు జరగనుంది.

## తెలంగాణ బాక్సర్‌కు డీఎస్పీ ఉద్యోగం



తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్‌కు రాష్ట్ర ప్రభుత్వం డీఎస్పీ ఉద్యోగం కల్పించింది. దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని డీజీపీ జితేందర్ నిఖత్‌కు బుధవారం అందజేశారు. వరల్డ్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన ఆమెకు గ్రూప్-1 స్థాయి ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.

సెక్షన్ 4లోని తెలంగాణ రెగ్యులేషన్ ఆఫ్ అపాయింట్‌మెంట్స్‌కు సవరణ చేసి నిఖత్‌కు గ్రూప్ 1 స్థాయి ఉద్యోగం ఇవ్వాలని హోంశాఖను ఆదేశించింది. తాజాగా దానికి సంబంధించిన నియామక పత్రాన్ని నిఖత్ జరీన్‌ను అందజేశారు. కాగా, నిజామాబాద్‌కు చెందిన నిఖత్‌కు గత ప్రభుత్వం నజారానతోపాటు, నివాస స్థలాన్ని కేటాయించిన సంగతి తెలిసిందే. అలాగే కేంద్ర ప్రభుత్వం అర్జున అవార్డును ప్రధానం చేయగా, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-1 కేడర్ ఉద్యోగం ఇచ్చింది.

అలాగే కేంద్ర ప్రభుత్వం అర్జున అవార్డును ప్రధానం చేయగా, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-1 కేడర్ ఉద్యోగం ఇచ్చింది. వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో నిఖత్ వరుసగా రెండు సార్లు ఛాంపియన్‌గా నిలిచింది. 2022, 2023 పోటీలో టైటిల్ అందుకుంది. అలాగే కామన్వెల్త్ గేమ్స్‌లో స్వర్ణం, ఏషియన్ గేమ్స్‌లో కాంస్య పతకాలు సాధించింది. కాగా, ఇటీవల జరిగిన పారిస్ ఒలింపిక్స్‌లో నిఖత్ నిరాశపరిచింది. మహిళల 50 కేజీల విభాగంలో ప్రీక్వార్టర్స్‌లోనే ఇంటిముఖం పట్టింది.

# అరుదైన ఘనతకు అడుగు దూరంలో భారత్

## టీమిండియా టెస్ట్ క్రికెట్‌కు 92 ఏళ్లు, 579 మ్యాచ్‌లు.. 36 మంది కెప్టెన్లు

అది 1932, జూన్ 25. కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకున్న టీమ్ ఇండియా మొట్టమొదటిసారి మైదానంలో అడుగుపెట్టిన రోజు. 92 ఏళ్ల తర్వాత భారత క్రికెట్ జట్టులో చారిత్రాత్మక సంఘటన చోటు చేసుకోనుంది. దానికి చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదిక కానుంది. అదేంటంటే..

భారత క్రికెట్ చరిత్రలో ఈ ఏడాది సెప్టెంబర్ 23 మరుపురాని జ్ఞాపకంగా మిగలనుంది. నేటి నుంచి 23 వరకు బంగ్లాదేశ్ భారత్ మధ్య ఐదు రోజుల టెస్ట్ మ్యాచ్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ తొలి టస్టకు చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదిక కానుంది. ఈ నేపథ్యంలో భారత్ ఓ సరికొత్త రికార్డు సృష్టించనుంది. బంగ్లాదేశ్‌తో జరిగే తొలి టెస్ట్‌లో భారత్ విజయం సాధిస్తే.. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఓటముల కంటే విజయాలు ఎక్కువ నమోదు చేసిన జట్టుగా అవతరిస్తుంది. 1932లో భారత జట్టు క్రికెట్ ఆడటం మొదలు పెట్టగా.. 1952లో అంటే దాదాపు 20 ఏళ్ల తర్వాత ఇంగ్లండ్‌పై తొలి విజయం సాధించింది. ఆ చారిత్రాత్మక విజయానికి చెన్నై (ఒకప్పటి మద్రాస్)లోని చిదంబరం స్టేడియం వేదిక అయింది. యాదృచ్ఛికంగా.. 92 ఏళ్ల తర్వాత ఈనెల ప్రారంభం కానున్న భారత్ బంగ్లా తొలి టెస్ట్ సిరీస్ అదే స్టేడియంలో ఆడనున్నారు భారత ఆటగాళ్లు.

**విజయాల దిశగా భారత్..**

1988 వరకు భారత జట్టు ఒక్క ఏడాది కూడా ఎక్కువ విజయాలతో ముగించలేదు. 2009లో టీమ్ ఇండియా వందో టెస్ట్ మ్యాచ్‌లో విజయం సాధించింది. అప్పుడు 432 మ్యాచ్‌లు ఆడినప్పటికీ వారి మ్యాచ్ గెలుపు శాతం మాత్రం 23.14 మాత్రమే. అంటే నాలుగింట్లో ఒక్క మ్యాచ్ కూడా గెలవలేని పరిస్థితి. ఈ తర్వాత 15 ఏళ్లలో భారత్ 147 మ్యాచ్‌లు ఆడి 78 మ్యాచ్‌లో గెలిచి విజయశాతాన్ని 53.06కి పెంచుకుంది.

అయితే టీమ్ ఇండియా ఇప్పటివరకు 579 మ్యాచ్‌లు ఆడింది. అందులో గెలుపోటములు సమానంగా ఉన్నాయి. 178 విజయాలు, 178 ఓటములతో



కొనసాగుతున్న భారత్ 222 మ్యాచ్‌లను డ్రా చేసుకుంది. ఒక మ్యాచ్ టైగా ముగిసింది. బంగ్లాతో ఆడనున్న తొలి టెస్ట్‌లో భారత్ విజయం సాధిస్తే.. క్రికెట్ చరిత్రలోనే సరికొత్త రికార్డు నెలకొంటుంది. అంతేకాదు.. అత్యధిక టెస్ట్ విజయాలు సాధించిన నాలుగో జట్టుగా టీమ్ ఇండియా అవతరిస్తుంది. మరో ఐదు విజయాలు సాధిస్తే టెస్టు చరిత్రలో అత్యంత విజయవంతమైన 3వ క్రికెట్ జట్టుగా భారత్ నిలుస్తుంది.

ఈ ప్రయాణంలో జట్టు సారథ్య బాధ్యతలు 36 మంది చేపట్టారు. మొదటి కెప్టెన్ సీకే నాయుడు నుంచి ప్రస్తుత కెప్టెన్ రోహిత్ శర్మ వరకు ప్రతిఒక్కరూ జట్టుని ముందుండి నడిపించి ఎన్నో విజయాలను.. మరెన్నో జ్ఞాపకాలను అందించారు. ఈ 92 ఏళ్లలో 314 మంది క్రికెటర్లు టెస్ట్ మ్యాచ్‌లు ఆడారు. 1932 జూన్ 25న అమర్సింగ్ లండన్ లో మొదటి టోపీ అందుకోగా... 2024 మార్చి 7న ధర్మశాలలో దేవదత్ చివరిసారిగా టోపీ అందుకున్నాడు.

# బుమ్రానే ప్రపంచ అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్: గంభీర్





ఇండియా-బంగ్లాదేశ్ సమరానికి రంగం సిద్ధమైంది. భారత్ పర్యటనలో భాగంగా బంగ్లాదేశ్ రెండు టెస్టులు, మూడు టీ20ల ఆడనుంది. చెన్నైలోని చెపాక్ వేదికగా నేటి నుంచి తొలి టెస్టు ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో మీడియా సమావేశంలో టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ మాట్లాడాడు. ప్రత్యర్థి స్పిన్‌ను భారత బ్యాటర్లు సమర్థవంతంగా ఎదుర్కొంటారని ధీమా వ్యక్తం చేశాడు.

ఇక భారత బౌలింగ్ దళంపై గంభీర్ ప్రశంసల జల్లు కురిపించాడు. రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా తమ జట్టులో ఉండటం అదృష్టమని పేర్కొన్నాడు. ప్రపంచ అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా అని గంభీర్ కొనియాడాడు. దక్షిణాఫ్రికా పర్యటనలో టెస్టు రెండు రోజుల్లో ముగిసిన సందర్భాన్ని గుర్తిస్తూ.. భారత్‌లో ఇలానే జరిగితే చర్చలు మొదలుపెట్టకుండా స్పిన్ ఆడటం నేర్చుకోవాలని అన్నాడు.

"మా బ్యాటింగ్ యూనిట్ ఎంతో నాణ్యతమైనది. ప్రపంచంలో ఏ స్పిన్ బృందాన్ని అయినా ఎదుర్కోగలదు. టెస్టులు, పన్నేలు పూర్తిగా భిన్నమైనవి. ఒకప్పుడు భారత్ బ్యాటింగ్‌పై ఆధారపడేది. కానీ జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమి, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్.. దాన్ని బౌలర్ల ఆటగా మార్చారు. ప్రపంచ అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్ బుమ్రా. అతను మ్యాచ్‌ను ఏ దశలో అయిన నియంత్రణలోకి తీసుకురాగలడు"

"అశ్విన్, జడేజా జట్టులో ఉండటం భారత్ అదృష్టం. ప్రస్తుత జట్టులోని ఎంతో మంది ఆటగాళ్లతో కలిసి ఆడాను. ఈ బంధాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్నా. ఇక దక్షిణాఫ్రికాకు భారత్ వెళ్లినప్పుడు టెస్టు రెండు రోజుల్లోనే ముగిసింది. ఫాస్ట్ బౌలర్లకు ఎంతగానో పిచ్ సహకరిస్తే ఎవరూ మాట్లాడలేదు. అక్కడతో చర్చ ముగిసింది. అదే భారత్‌లో రెండు రోజుల్లో ఆట ముగిస్తే.. ఇకపై చర్చించకుండా స్పిన్‌ను ఎదుర్కోవడం నేర్చుకోవాలి"

"పాకిస్థాన్‌లో బంగ్లాదేశ్ సాధించిన విజయానికి శుభాకాంక్షలు చెబుతున్నా. అయితే ఇది మరో కొత్త సిరీస్. వాళ్లలో నాణ్యమైన ప్లేయర్లు ఉన్నారు. షకిబ్, ముష్ఫికర్, మెహది వంటి సీనియర్లు ఉన్నారు. మేం తొలి బంతి నుంచి మంచి క్రికెట్ ఆడాలనుకుంటున్నాం" అని గంభీర్ పేర్కొన్నాడు. ఇటీవల పాకిస్థాన్ పర్యటనకు వెళ్లిన బంగ్లాదేశ్ రెండు టెస్టుల సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేసిన విషయం తెలిసిందే.

# ఐపీఎల్ 2025: పంజాబ్‌కు కోచ్‌గా పాంటింగ్

పంజాబ్ కింగ్స్ తమ కొత్త ప్రధాన కోచ్‌ను ప్రకటించింది. ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ రికీ పాంటింగ్ తమ జట్టుకు హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడని తెలిపింది. మరో నాలుగు సీజన్ల పాటు పాంటింగ్ తమ ఫ్రాంచైజీతో కొనసాగుతాడని బుధవారం వెల్లడించింది. ఇటీవల ఢిల్లీ క్యాపిటల్స్ పాంటింగ్‌ను వదులుకున్న సంగతి తెలిసిందే.

ఢిల్లీ క్యాపిటల్స్‌కు పాంటింగ్ ఏడేళ్లు కోచ్ బాధ్యతలు నిర్వర్తించాడు. పాంటింగ్ కోచింగ్‌లో ఢిల్లీ జట్టు 2019, 2020, 2021 సీజన్లలో ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. అంతేగాక ఆ జట్టు తొలిసారి ఫైనల్స్‌కు చేరింది. 2020లో టైటిల్ పోరుకు వెళ్లిన ఢిల్లీ రన్నరప్‌గా నిలిచింది. గత మూడు సీజన్లలో ఢిల్లీ అంచనాలు అందుకోలేకపోయింది. మరికొన్ని నెలల్లో ఐపీఎల్ మెగా వేలం జరగనుడంటంతో పాంటింగ్‌ను ఢిల్లీ వదులుకుంది.

మరోవైపు పంజాబ్ కింగ్స్ రెండేళ్ల పాటు ప్రధాన కోచ్‌గా ఉన్న ట్రెవర్ బేలిస్‌ను తప్పించింది. బేలిస్ కోచింగ్‌లో పంజాబ్ కింగ్స్ పేలవ ప్రదర్శన కొనసాగించింది. 2023 సీజన్‌లో ఎనిమిదో స్థానం, గత సీజన్‌లో తొమ్మిదో స్థానంలో పంజాబ్ నిలిచింది. అయితే భారతీయ కోచ్‌ను పంజాబ్ నియమించుకోవాలని తొలుత భావించింది. కానీ పాంటింగ్‌ను ఎంపిక చేసుకుంది.

ఐపీఎల్ చరిత్రలో అత్యంత పేలవమైన రికార్డు పంజాబ్ కింగ్స్ పేరిట ఉంది. ఇప్పటివరకు పంజాబ్ కేవలం రెండు సార్లు మాత్రమే ప్లేఆఫ్స్‌కు చేరింది. గత పది సీజన్లుగా లీగ్ దశలోనే ఇంటిముఖం పడుతుంది. 2014లో రన్నరప్‌గా నిలవడమే పంజాబ్ అత్యుత్తమ ప్రదర్శన. మూడు సీజన్లలో పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది.



మరి, రికార్డుల్లో ఇంత పేలవంగా ఉన్న పంజాబ్‌ను పాంటింగ్ ఎలా తీర్చిదిద్దుతాడో చూడాలి. అయితే ఇకపై నయా పంజాబ్ కింగ్స్‌ను చూస్తారని కొత్త కోచ్ పాంటింగ్ పేర్కొన్నాడు. 'ప్రధాన కోచ్‌గా అవకాశం ఇచ్చిన పంజాబ్ కింగ్స్‌కు ధన్యవాదాలు. కొత్త సవాళ్లను ఎదుర్కోవడానికి ఉత్సాహంతో సిద్ధంగా ఉన్నాను. జట్టును ముందుకు తీసుకెళ్లడానికి యాజమాన్యం, మేనేజ్‌మెంట్‌తో చర్చలు గొప్పగా సాగాయి. విజన్‌ను చూసి ఎంతో సంతోషించాను. కొన్నేళ్ల పాటు మాతో ఉంటున్న అభిమానులకు తిరిగి చెల్లిస్తాం. ఇకపై కొత్త పంజాబ్ కింగ్స్‌ను చూస్తారని హామీ ఇస్తున్నా" అని పాంటింగ్ అన్నాడు.

# జమ్ముకశ్మీర్ తొలిదశ పోలింగ్ ప్రశాంతం

- 58.85 శాతం ఓటింగ్ నమోదు
- కిష్త్వార్‌లో అత్యధికం, పుల్వామాలో అత్యల్పం

శ్రీనగర్: కేంద్ర పాలిత ప్రాంతం జమ్ముకశ్మీర్‌లో బుధవారం తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. 58.85 శాతం ఓటింగ్ నమోదైంది. కిష్త్వార్‌లో అత్యధికం, పుల్వామాలో అత్యల్పంగా పోలింగ్ జరిగింది. కశ్మీర్‌లోని నాలుగు జిల్లాలైన అనంత్‌నాగ్, పుల్వామా, షోపియాన్, కుల్గామ్‌లోని 16 స్థానాలు, జమ్ములోని మూడు జిల్లాలైన దోడా, రాంబన్, కిష్త్వార్‌లోని 8 స్థానాల్లో తొలి దశ కింద పోలింగ్ జరిగింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. తొలి దశలో 58.85 శాతం ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం తెలిపింది. కిష్త్వార్ జిల్లాలో అత్యధికం, పుల్వామాలో అత్యల్పంగా ఓటింగ్ నమోదైనట్లు తెలిపింది. సాయంత్రం 5 గంటల వరకు జిల్లాలవారీగా ఓటింగ్ శాతాన్ని ఈసీ వెల్లడించింది. కిష్త్వార్‌లో 77.23 శాతం, దోడాలో 69.33 శాతం, రాంబన్‌లో 67.71 శాతం, కుల్గామ్‌లో 59.62 శాతం, అనంతనాగ్‌లో 54.17శాతం, షోపియాన్‌లో 53.64 శాతం, పుల్వామాలో 43.87 శాతం ఓటింగ్ నమోదైనట్లు వివరించింది. కాగా, జమ్ముకశ్మీర్‌కు స్వయంప్రతిపత్తిని కల్పించిన ఆర్టికల్ 370ను 2019 ఆగస్టులో కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. అలాగే ఆ రాష్ట్రాన్ని జమ్ముకశ్మీర్, లఢక్ కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. డీలిమిటేషన్ కసరత్తు తర్వాత కశ్మీర్‌కు 47, జమ్ముకు 43 అసెంబ్లీ స్థానాలు కేటాయించారు. పదేళ్ల తర్వాత మొత్తం 90 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను తొలి దశలో 24 నియోజకవర్గాల్లో పోలింగ్ నిర్వహించారు.



# వన్ నేషన్.. వన్ ఎలక్షన్

- జమిలి ఎన్నికలకు
- కేంద్ర క్యాబినెట్
- గ్రీన్ సిగ్నల్

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వన్ నేషన్ - వన్ ఎలక్షన్‌పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన నివేదికను కేబినెట్ బుధవారం ఆమోదించింది. రానున్న శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టనుంది.

**8 మంది సభ్యులతో కమిటీ**

కేంద్ర ప్రభుత్వం వన్ నేషన్ - వన్ ఎలక్షన్ ప్రతిపాదన కోసం రామ్‌నాథ్ కోవింద్ సహా 8 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై కమిటీ సభ్యులతో రామ్‌నాథ్ కోవింద్ చర్చించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని పార్టీల అభిప్రాయాలను, రాష్ట్రాల సవాళ్లను కమిటీ పరిశీలించింది. సుదీర్ఘ చర్చోపచర్చల అనంతరం రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. జమిలి ఎన్నికల ప్రతిపాదన 1980లో వచ్చింది. జస్టిస్ బీపీ జీవన్ రెడ్డి నేతృత్వంలోని లా కమిషన్ మే 1999లో తన 170వ నివేదికలో లోకసభతోపాటు అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని అభిప్రాయపడింది. అందుకు తగినట్లే కేంద్రంలోని బీజేపీ సర్కార్ అధ్యయనానికి కమిటీ వేసి అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలను తీసుకుంది. త్వరలో జరుగనున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఇందుకు సంబంధించిన బిల్లును కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతున్నది. ఇదిలావుండగా ఎట్టి పరిస్థితుల్లోనైనా జమిలి ఎన్నికలు నిర్వహించి తీరుతామని ఇటీవల కేంద్ర మంత్రి అమిత్ షా పేర్కొన్న విషయం తెలిసిందే.

ఇదిలావుండగా లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని కోవింద్ కమిటీ ప్రతిపాదించింది. కమిటీ ఇచ్చిన ప్రతిపాదనలను చూసేందుకు ఇంప్లిమెంటేషన్ గ్రూపును ఏర్పాటు చేశారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తుంది. ఇక మున్సిపాల్టీలు, పంచాయితీ ఎన్నికలకే రాష్ట్ర ఎన్నికల కమీషన్ నిర్వహిస్తుందని రిపోర్టులో తెలిపారు.



# గిరిజన సంక్షేమానికి రూ.79,156 కోట్లు

- ఎన్‌పీకే ఎరువులకు రూ.24 వేల కోట్ల సబ్సిడీ
- చంద్రయాన్-4కి ఆమోదం
- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ భేటీలో ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకున్నది. ప్రధానమంత్రి జంజాతి ఉన్నత్ గ్రామ్ అభియాన్ కింద గిరిజన సంక్షేమానికి రూ.79,156 కోట్ల పథకం ఆమోదం పేర్కొంది. భేటీ అనంతరం సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వివరించారు. రైతులకు మేలు చేసేందుకు ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పలు పథకాలకు ఆమోదం తెలిపింది. ఎన్‌పీకే ఎరువులకు రూ.24,475 కోట్ల సబ్సిడీని కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. మధ్యప్రాచ్యం, రష్యా-ఉక్రెయిన్‌లో నెలకొన్న ఘర్షణతో రైతులు ఎదుర్కొంటున్న సవాళ్ల బారినపడకుండా ఉండేందుకు సబ్సిడీని కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నది.

పీఎం అన్నదాత ఆయ్ సంరక్షణ్ అభియాన్, పీఎం ఆశా కోసం రూ.35వేల కోట్లను కేబినెట్ ఆమోదించిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. దీంతో పాటు చంద్రమయాన్ మిషన్‌కు సైతం కేంద్ర కేబినెట్ ఆమోదించింది. వీనస్ మిషన్, గగన్‌యాన్, తర్వాతి తరం లాంచ్ వెహికిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులకు సైతం కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. చంద్రయాన్-4 మిషన్ రూ.2,104 కోట్లతో ఆమోదం తెలిపింది.



# డిప్యూటీ సీఎం పదవిపై అవన్నీ వదంతులే

- మంత్రి ఉదయనిధి స్టాలిన్ స్పష్టీకరణ

చెన్నై: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు తనకు ఉప ముఖ్యమంత్రి పదవి కట్టబెడతారని వస్తున్న వార్తలు కేవలం వదంతులేనని డీఎంకే నేత, తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ తోసిపుచ్చారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కుమారుడు ఉదయనిధి స్టాలిన్ ప్రస్తుతం రాష్ట్ర క్రీడలు, యువజన సంక్షేమ శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. స్టాలిన్ అమెరికా పర్యటనకు వెళ్లే ముందు ఉదయనిధి స్టాలిన్‌కు డిప్యూటీ సీఎం పదవి ఆఫర్ చేస్తామనే సంకేతాలు పంపారు. ఆపై తమిళనాడు మంత్రి రాజకన్నప్పన్ సైతం ఉదయనిధి స్టాలిన్‌ను డిప్యూటీ సీఎంగా అభివర్ణించారు. దీంతో 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఉదయనిధికి కీలక పదవి కట్టబెడతారనే వార్తలు ఊపందుకున్నాయి. కాగా, తమిళనాడు డిప్యూటీ సీఎంగా ఉదయనిధి స్టాలిన్ నియామకానికి సంబంధించిన వార్తలపై ఏఐఏడీఎంకే స్పందించింది. ఉదయనిధి స్టాలిన్‌ను డిప్యూటీ సీఎంగా చేస్తే తమిళనాడులో డీఎంకే శకం అంతమవుతుందనే సంకేతాలు పంపినట్టేనని ఏఐఏడీఎంకే ప్రతినిధి కోవై సత్యన్ తెలిపారు.

2026 అసెంబ్లీ ఎన్నికల నాటికి డీఎంకే వివిధ వర్గాలుగా చీలుతుందని, ఉదయనిధికి డిప్యూటీ సీఎం పదవి కట్టబెట్టే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఒకరిద్దరు సీనియర్ నేతలు తిరుగుబాటు బావుటా ఎగరేస్తారని ఆయన జోస్యం చెప్పారు. ఎన్నికలకు ముందు తన కుమారుడు కానీ అల్లుడు కానీ ఇప్పుడు రాజకీయాల్లోకి రావడం లేదని అప్పట్లో ఎంకే స్టాలిన్ చెప్పిన విషయాన్ని సత్యన్ గుర్తుచేశారు. ఆపై తన కుమారుడికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి మంత్రిని చేశారని, ఇప్పుడు డిప్యూటీ సీఎం పదవి కట్టబెట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు. 2026 అసెంబ్లీ ఎన్నికలకు ఉదయనిధి స్టాలిన్‌ను సీఎం అభ్యర్థిగా ముందుకు తెచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారని ఏఐఏడీఎంకే నేత పేర్కొన్నారు.



# సీఎం మమత మళ్లీ చర్చలకు పిలవాలి

- డాక్టర్ల సంఘం డిమాండ్




కోల్‌కతా: కోల్‌కతా జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటనపై ఆందోళనలు కొనసాగుతున్నాయి. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో చర్చలు జరిపిన వైద్యులు తమ నిరసనలు ఇంకా కొనసాగిస్తూనే ఉన్నారు. మరికొన్ని డిమాండ్లను వినిపించేందుకు ముఖ్యమంత్రితో మరోసారి సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. బాధితురాలికి పూర్తిగా న్యాయం జరిగేంత వరకు నిరసనలు కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

ఆరోగ్య కార్యదర్శిని తొలగించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఉదయం నుంచి రాష్ట్ర ఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయం ఎదుట నిరసలు కొనసాగిస్తున్నారు. "మా డిమాండ్లు పూర్తిగా నెరవేరేంతవరకు ఈ నిరసనలు కొనసాగుతూనే ఉంటాయి. కోల్‌కతా ఆరోగ్యశాఖ కార్యదర్శి ఎన్ఎస్ నిగమ్ను విధుల నుంచి తొలగించాలి. అంతేకాక ప్రభుత్వ ఆస్పత్రుల్లో సురక్షిత వాతావరణం కల్పించాలి. ఆరోగ్య వ్యవస్థను పునర్నిర్మించడం అత్యవసరం. మరికొన్ని డిమాండ్లను వినిపించేందుకు సీఎంతో మరోసారి చర్చలు జరపాల్సిన అవసరం ఉంది" అని వైద్యులు తెలిపారు.

సీఎం మమతతో మరో సమావేశాన్ని ఏర్పాటుచేయాలని కోరుతూ చీఫ్ సెక్రటరీ మనోజ్ పంత్‌కు మెయిల్ పంపినట్లు వెల్లడించారు. ఆస్పత్రి ప్రాంగణంలో వైద్యులకు కల్పించే భద్రతతో పాటు ప్రభుత్వం కేటాయించిన రూ.100 కోట్లను ఎలా ఖర్చు చేయాలనుకుంటున్నారనే అంశాలపై సమగ్రంగా చర్చించాలన్నారు. ఇదిలావుండగా జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన బెంగాల్ రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ ఘటనను నిరసిస్తూ ఆందోళన చేస్తున్న వైద్యులతో రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చర్చలు జరపగా డాక్టర్ల కొన్ని డిమాండ్లను ఆమోదించిన సంగతి తెలిసిందే.

# లాలూ ప్రసాద్, తేజస్వినికి కోర్టు సమన్లు

పాట్నా: మనీ లాండరింగ్ కేసులో లాలూ ప్రసాద్ యాదవ్, తేజస్వినీ యాదవ్‌కు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు సమన్లు జారీ చేసింది. ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన 'భూమికి ఉద్యోగం కుంభకోణంతో సంబంధమున్న మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు లాలూకు సమన్లు జారీ చేసింది. ఏకే ఇన్ఫోసిస్ లిమిటెడ్‌కు డైరెక్టర్ ప్రతాప్ యాదవ్‌కు మరికొందరికి సమన్లు పంపింది. అక్టోబరు 7లోపు తమ ముందు హాజరుకావాలని ఆదేశించింది.

2004 నుంచి 2009 మధ్య లాలూ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో భారతీయ రైల్వేలో గ్రూప్- డి ఉద్యోగాల నియామకాల్లో అవకతవకలు జరిగినట్లు సీబీఐ అభియోగాలు నమోదు చేసింది. ఇదే వ్యవహారంపై నగదు అక్రమ చెలామణి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన ఈడీ.. గతేడాది మార్చిలో ఢిల్లీ, బిహార్, ముంబయిలలో మొత్తం 25 చోట్ల సోదాలు చేపట్టింది. అనంతరం లాలూ కుటుంబసభ్యులు ముగ్గురితోపాటు మరో ఇద్దరు వ్యక్తులు, రెండు సంస్థల పేర్లతో ఛార్జిషీటును దాఖలు చేసింది. లాలూ సతీమణి, బిహార్ మాజీ సీఎం రబ్రీ దేవి, కుమార్తెలు ఎంపీ మీసా భారతి, హేమా యాదవ్, లాలూ కుటుంబ సన్నిహితుడు అమిత్ కత్యాల్, రైల్వే ఉద్యోగి, లబ్ధిదారుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న హృదయానందతోపాటు ఏకే ఇన్ఫోసిస్టమ్స్, ఏబీ ఎక్స్పోర్ట్స్‌పై అభియోగాలు మోపింది.

# అధ్యక్ష పదవికి పోటీ చేయడం ప్రమాదకరం

ట్రంప్ కీలక వ్యాఖ్యలు



వాషింగ్టన్: అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై మరోసారి హత్యాయత్నం జరగడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటన తర్వాత.. ఆయన తొలిసారి ప్రచారం నిమిత్తం బయటకు వచ్చారు. ప్రచారంలో పాల్గొన్న ట్రంప్.. అధ్యక్ష పదవికి పోటీ చేయడంపై కీలక వ్యాఖ్యలు చేశారు.

"వేలాది మంది మద్దతుదారులతో కలిసి ఈవెంట్‌ను నిర్వహించడం గొప్ప అనుభవం. కానీ, కార్ రేసింగ్, బుల్రైడ్‌లో పాల్గొనడం ఎంత ప్రమాదకరమే.. అదే మాదిరిగా అధ్యక్ష రేసులోకి దిగడం కూడా అంతే ప్రమాదకరం. అధ్యక్షుడు అవుతారని అనుకున్నవారిపైనే ఇలాంటి దాడులు జరుగుతున్నాయి" అని మించిగాన్‌లో ఏర్పాటు చేసిన ప్రచారంలో పాల్గొన్న ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా.. ఇటీవల ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్ లోని తన గోల్ఫ్ కోర్టులో ట్రంప్ ఆడుతుండగా.. ఆయన సమీపంలో దుండగుడు భారీ రైఫిల్ సంచరించడం సంచలనం సృష్టించింది. ట్రంప్‌పై మరోసారి హత్యాయత్నం జరిగిందంటూ సీక్రెట్ సర్వీస్ అధికారులు ప్రకటించారు. అయితే.. ఈ ఘటనలో ట్రంప్‌కు ప్రమాదం తప్పింది. ఈ ఘటనపై అధికారులు సమగ్ర దర్యాప్తు చేపట్టారు.

ట్రంప్‌పై జరిగిన ఈ హత్యాయత్న ఘటనపై డెమొక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి కమలా హారిస్ స్పందించిన సంగతి తెలిసిందే. ఆయన క్షేమంగా ఉన్నట్లు సమాచారం అందిందని.. అమెరికాలో హింసకు తావులేదని పేర్కొన్నారు. అంతేకాకుండా.. ట్రంప్ ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. అధ్యక్షుడు జో బైడెన్ కూడా స్పందించారు. ట్రంప్‌పై కాల్పులకు యత్నించిన నిందితుడు ర్యాన్ వెస్లీ రౌత్‌ను సీక్రెట్ సర్వీస్ సిబ్బంది అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి.

అయితే.. గత జులైలో రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి అయిన ట్రంప్ పెన్సిల్వేనియాలోని బట్లర్ పట్టణంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తుండగా థామస్ మాథ్యూ క్రూక్స్ అనే యువకుడు కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. నాడు ట్రంప్ కుడి చెవి పైభాగం నుంచి తూటా దూసుకువెళ్లింది. వెంట్రుకవాసిలో ఆయన మృత్యువును తప్పించుకున్నారు. ఇటీవల జరిగిన కాల్పుల నుంచి తప్పించుకున్న ట్రంప్.. తాజాగా ప్రచారంతో దూసుకుపోతున్నారు.

# అరుదైన ప్రయోగానికి సిద్ధమైన మస్క్ న్యూరాలింక్

**- పుట్టుకతో అంధులైన వారికీ చూపు**



టెస్లా అధినేత ఎలాన్ మస్క్ చెందిన బ్రెయిన్-చిప్ స్టార్టప్ కంపెనీ న్యూరాలింక్ మరో అరుదైన ప్రయోగానికి సిద్ధమైంది. పుట్టుకతోనే అంధులైన వారికి చూపు కల్పించే పరికరానికి ఈ బ్రెయిన్ చిప్ స్టార్టప్ కంపెనీ రూపకల్పన చేయనుంది. ఇందుకోసం అవసరమయ్యే ప్రయోగాత్మక పరికరం అమరిక కోసం న్యూరాలింక్ యూఎస్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అనుమతిని పొందినట్లు సంస్థ వెల్లడించింది.

"న్యూరాలింక్ రూపొందించబోయే బ్లైండ్‌సైట్ పరికరం అందులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ ప్రయోగం ద్వారా వారు రెండు కళ్లతో చూసే అవకాశం లేకపోయినా ఆప్టిక్ నరానికి అనుసంధానం చేసిన బ్లైండ్ సైట్ డివైజ్ ద్వారా ప్రపంచాన్ని చూసేందుకు వీలవుతుంది. పుట్టుకతో అంధులైనవారు కూడా దీనిద్వారా ప్రపంచాన్ని చూడగలరు. ఈ పరికరాన్ని వాడిన మొదట్లో దృష్టి సామర్థ్యం కొంత తక్కువగా ఉంటుంది. కొంతకాలానికి సహజమైన కంటి చూపు కంటే మెరుగైన సామర్థ్యం వస్తుంది. ఎంతో ప్రభావవంతమైన అతినీలలోహిత కిరణాలను కూడా దీనిద్వారా ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడగలుగుతా రు" అని మస్క్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

మానవ మెదడులో ఎలక్ట్రానిక్ చిప్పు అమర్చే ప్రయోగాలను ఎలాన్ మస్క్‌కు చెందిన న్యూరాలింక్ వేగవంతం చేస్తోంది. ఇప్పటికే చిప్ అమర్చిన వ్యక్తి నోలాండ్ అర్బాగ్‌ను మార్చిలో ప్రజల ముందుకుతీసుకొచ్చింది. పక్షవాతంతో బాధపడుతున్న ఆయనతో వీడియో గేమ్ సివిలైజేషన్ **VI**, చెస్ ఆడించింది. దాన్ని 'ఎక్స్'లో లైవ్ స్ట్రీమ్ చేసింది. ఎవరి సాయం లేకుండా ఆయన గేమ్ ఆడినట్లు వెల్లడించింది. లైవ్ స్ట్రీమ్ సమయంలో అర్బాగ్ మాట్లాడుతూ సంతోషం వ్యక్తంచేశారు. ఈ ఏడాది చివరికల్లా మరింతమంది మెదళ్లల్లో దీన్ని అమర్చుతామని మస్క్ ప్రకటించిన నెల రోజుల తర్వాత న్యూరాలింక్ మరో కొత్త పరికరం గురించి తెలియజేసింది.



# కలవరపెడుతున్న ఎక్స్ఈసీ వైరస్

***యూరప్‌లో తొలి కేసు నమోదు***

కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని ఎంతగా కలవర పెట్టిందో అందరికీ తెలిసిందే. ఆ కోవిడ్-19కు సంబంధించిన కొత్త వేరియంట్ ఎక్స్ఈసీ రూపంలో ఇప్పటికే యూరప్‌లో విస్తరిస్తున్నదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఏడాది జూన్‌లో ఈ ఎక్స్ఈసీ వేరియంట్‌ను తొలిసారి యూరప్‌లో గుర్తించారని తెలిపారు. అనంతరం ఈ వేరియంట్ యూకే, యూఎస్, డెన్మార్క్‌తో పాటు ఇతర దేశాలకు సైతం విస్తరించిందని పేర్కొన్నారు.

ఇది రెండు ఒమిక్రాన్ సబ్ వేరియంట్స్ నుంచి ఎక్స్ఈసీ హైబ్రిడ్ రకంగా అవిర్భవించిందని తెలిపారు. శీతాకాలంలో ఈ వైరస్ వ్యాప్తి చెందే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఈనేపథ్యంలో దీనిని ఎదుర్కొనేందుకు వ్యాక్సిన్ లేదా బూస్టర్ డోస్ తీసుకోవాలని వైద్య నిపుణులు సూచించారు. తద్వారా ఆసుపత్రిలో చేరడం కానీ, అనారోగ్యం బారిన పడడం కాని ఉండదని చెప్పారు. ఇప్పటికే 27 దేశాల నుంచి 500 శాంపిల్స్ సేకరించగా.. ఆ నమూనాల్లో ఎక్స్ఈసీ వేరియంట్ గుర్తించినట్లు వెల్లడించారు. డెన్మార్క్, జర్మనీ, యూకే, నెదర్లాండ్స్‌లలో ఈ ఎక్స్ఈసీ బలంగా పెరుగుతుందని వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఎక్స్ఈసీ వైరస్ లక్షణాలు

జర్వం, గొంతు మంట, దగ్గు, వాసన తెలియక పోవడం, ఆకలి లేకపోవడం, ఒంటి నొప్పుల ద్వారా కొత్త రకం కోవిడ్ ఎక్స్ఈసీ లక్షణాలను గుర్తించవచ్చన్నారు. పరిశుభ్రతను పాటించడంతోపాటు స్వచ్ఛమైన గాలిని పీల్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలకు యూఎస్ సెంటర్స్ ఫర్ డిసీజస్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన (సీడీసీ) ఈ సందర్భంగా సూచించింది.

# లెబనాన్‌లో పేజర్ల ఘటనపై స్పందించిన గోల్డ్ అపోలో

***వాటిని తాము తయారు చేయలేదని ప్రకటించిన కంపెనీ***



లెబనాన్‌లో పేలుళ్లకు కారణమైన హెజ్ బొల్లా పేజర్లను తాము తయారు చేయలేదని గోల్డ్ అపోలో కంపెనీ వెల్లడించింది. ఈ మేరకు బుధవారం ప్రకటన జారీ చేసింది. ఆ పేజర్లు బుడాపెస్ట్‌లోని ఓ కంపెనీలో తయారయ్యాయని తెలిపింది. వాటిపై తమ కంపెనీ పేర్లు వాడటానికి మాత్రమే అనుమతి ఇచ్చామని ఆ ప్రకటనలో చెప్పింది.

"మా కార్పొరేట్ ఒప్పందం ప్రకారం బీఏసీ కంపెనీ ఉత్పత్తులను కొన్ని ప్రాంతాల్లో విక్రయానికి కేవలం మా ట్రేడ్ మార్క్‌ను వినియోగించుకోవడానికి అనుమతించాం. ఆ పేజర్ల డిజైన్, తయారీకి పూర్తిగా బీఏసీదే బాధ్యత" అని గోల్డ్ అపోలో వెల్లడించింది.

కంపెనీ ఛైర్మన్ చింగ్ కుంగ్ మాట్లాడుతూ.. గత మూడేళ్ల నుంచి బీఏసీతో లైసెన్సింగ్ ఒప్పందం చేసుకొన్నట్లు చెప్పారు. కానీ, సదరు కాంట్రాక్టుకు సంబంధించిన ఎటువంటి ఆధారాలను సమర్పించలేదు.

ఇక ఏఆర్ 924 పేజర్లను చాలా కఠినంగా ఉంటాయంటూ ఆ సంస్థ వెబ్‌సైట్‌లో నిన్నటి వరకు ఓ వాణిజ్య ప్రకటన ఉండేది. కానీ, దానిని తాజాగా తొలగించారు. ఈ పేజర్‌లో 100 అక్షరాల సందేశాలను కూడా అందుకోవచ్చని గతంలో వెల్లడించింది. బ్యాటరీ లైఫ్ 85 రోజుల వరకు ఉంటుందని కంపెనీ చెప్పింది. తాజాగా పేజర్ల పేలుళ్లలో లెబనాన్‌లో మొత్తం మృతుల సంఖ్య 12కు చేరింది.

# పేజర్లు అంటే ఏమిటి? హెజ్‌బొల్లా వీటిని ఎందుకు వాడుతోంది?

లెబనాన్‌లోని హెజ్‌బొల్లా మిలిటెంట్ సంస్థకు చెందిన వందలాది పేజర్లు ఏకకాలంలో పేలడంతో పలువురు మృత్యువాత పడగా, అనేకమంది ప్రజలు తీవ్ర గాయాలపాలయ్యారు. హెజ్ బొల్లా పేజర్ల పేలుళ్ల వెనక ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ హస్తం ఉన్నట్లు బలంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వేలాది పేజర్లలో మిలటరీ గ్రేడ్ పేలుడు పదార్థాలు అమర్చినట్లు సైనిక నిపుణులు చెబుతున్నారు. తైవాన్‌కు చెందిన ఓ సంస్థ పరికరాలను ఇజ్రాయెల్ దీనికోసం వాడినట్లు అమెరికా పత్రిక న్యూయార్క్ టైమ్స్ కథనంలో పేర్కొంది.

**పేజర్లు అంటే ఏమిటి?**

పేజర్ అనేది రేడియో తరంగాల ద్వారా సంక్షిప్త సందేశాలను పంపే చిన్న, పోర్టబుల్ కమ్యూనికేషన్ పరికరం. దీనిని బీపర్ అని కూడా అంటారు. సెల్ ఫోన్లు ప్రాచుర్యంలోకి రాకముందు ప్రపంచవ్యాప్తంగా పేజర్లను విస్తృతంగా వినియోగించేవారు. ముఖ్యంగా సాంకేతిక నిపుణులు, జర్నలిస్టులు, వైద్యులు వంటి వారు దీనిద్వారా సమాచారాన్ని ఇతరులకు చేరవేసేవారు. మారుమూల ప్రాంతాల్లో కూడా ఇది పని చేస్తుంది.

**పేజర్లు ఎలా పని చేస్తాయి?**

రేడియో తరంగాల ద్వారా ఎవరైనా మనకు సందేశం పంపినప్పుడు పేజర్ ప్రత్యేకమైన కదలిక(బీప్)తో మనల్ని హెచ్చరిస్తుంది. దీనిద్వారా సందేశం అందుకున్న అనంతరం మనం సమీపంలోని ల్యాండ్‌లైన్ ఫోన్‌లో ఇతరులను సంప్రదించాల్సి ఉంటోంది. అయితే క్రమంగా సాంకేతికత అభివృద్ధి చెందడంతో పేజర్లలో కొత్త అప్డేట్లు వచ్చాయి. నూతన మోడల్స్‌లో పేజర్లకు చిన్న స్క్రీన్ అమర్చడం వల్ల మనకు వచ్చే సందేశాలను అందులో నేరుగా చూసుకునే వీలు ఉంటుంది.

అయితే 1990 ప్రాంతంలో మొబైల్ ఫోన్లు అందుబాటులోకి రావడంతో వీటి వాడకం తగ్గింది. క్రమంగా పేజర్లు అదృశ్యమయ్యాయి. కాగా ఈ పేజర్లలో శక్తిమంతమైన పెంటా ఎరిత్రటాల్ ట్రైనైట్రేట్ (పీఈటీఎన్) అనే ప్లాస్టిక్ పేలుడు పదార్థాన్ని వాడే అవకాశం ఉందని న్యూయార్క్ పోస్టు కథనంలో పేర్కొంది. దీనిని సైనిక దళాలు, భవనాల కూల్చివేతలో వాడుతుంటారని, బ్యాటరీ ఉష్ణోగ్రతను పెంచి కూడా దీనిని పేల్చవచ్చని పేర్కొంది.

**హెజ్‌బొల్లా ఇప్పటికీ పేజర్లను ఎందుకు ఉపయోగిస్తోంది?**

ఇజ్రాయెల్ నిఘా బృందాలు హెజ్‌బొల్లా ఫోన్లను ట్రాక్ చేస్తుంటాయి. పేజర్లను వాడితే ఇజ్రాయెలు దొరక్కుండా ఉండొచ్చని హెజ్‌బొల్లా వ్యూహకర్తల ప్లాన్. ఎప్పటినుంచో కీలక సందేశాలను పంపడానికి వారు వీటినే వాడుతున్నారు. వీటిద్వారా శత్రువులకు తమ సమాచారం 'అందకుండా జాగ్రత్త పడుతున్నారు. గతంలో హెజ్బొల్లా సంస్థ నంబర్-2 కమాండర్ ఫాద్ షుక్ను మట్టుబెట్టే ముందు ఓ ఫోన్‌కాల్ వచ్చింది. ఆ కాల్ మాట్లాడటం వల్ల అతడు ఉన్న ప్రదేశం గురించిన సమాచారాన్ని ఇజ్రాయెల్ తెలుసుకోగలిగింది. ఇలాంటి ముప్పును తప్పించడానికి హెజ్ బొల్లా చీఫ్ హసన్ నస్రుల్లా.. ఈ ఏడాది మొదట్లో ఫోన్ల వినియోగంపై కఠిన ఆంక్షలు విధించారు. దీంతో పేజర్ల వినియోగం అక్కడ సాధారణంగా మారింది.

# లెబనాన్‌లో మరోసారి అనూహ్య దాడులు!

**మొన్న పేజర్లు.. నిన్న పేలిన వాకీటాకీలు**

లెబనాన్‌లో మరోసారి అనూహ్య దాడులు చోటుచేసుకున్నాయి. వేలాది పేజర్లు పేలిపోయిన ఘటన నుంచి తేరుకోకముందే.. తాజాగా వాకీటాకీలు పేలినట్లు సమాచారం. పేజర్ల పేలుళ్ల ఘటనలో మృతి చెందిన ముగ్గురు హెజ్‌బొల్లా సభ్యులు, ఓ చిన్నారి అంత్యక్రియలు నిర్వహిస్తున్న సమయంలోనే లెబనాన్ రాజధాని బీరుట్లో పేలుళ్లు చోటుచేసుకోవడం గమనార్హం. దీంతో అక్కడ భయానక వాతావరణం నెలకొంది. ఎప్పుడేం జరుగుతుందో తెలియక అక్కడి ప్రజలు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

లెబనాన్‌లోని పలు ప్రాంతాల్లో పేలుళ్లు సంభవించాయని హెజ్‌బొల్లా సైతం ప్రకటించింది. వాకీటాకీలు పేలిపోవడం వల్లే ఈ ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొంది. లెబనాన్, సిరియాల్లో మంగళవారం ఒకేసారి వందలాది సంఖ్యలో పేజర్లు పేలిన ఘటన ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనకు గురిచేసిన విషయం తెలిసిందే. ఆ ఘటనలో 12 మంది మృతి చెందగా.. 2,750 మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో లెబనాన్‌లోని ఇరాన్ రాయబారితోపాటు హెజ్ బొల్లా కీలక నేతలున్నారు. ఈ అనూహ్య దాడి వెనుక ఇజ్రాయెల్ హస్తముందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



